


# క్రైస్తవం : స్త్రీలు

మల్లాది సుబ్బమ్మ



మల్లాది సుబ్బమ్మ

మహిళోద్యమ కార్యకర్త వక్త బహు గ్రంధకర్త అభ్యుదయ వివాహ వేదిక డైరెక్టరు మహిళాభ్యుదయ సంస్థ ప్రెసిడెంటు, వైవాహిక కుటుంబ సలహా కేంద్ర సెక్రటరీ సంఘ సంస్కరణా, మహిళాభ్యుదయాలే జీవగర్రలుగా గల సుబ్బమ్మగారు బాల్య వివాహం వల్ల విద్యా విజ్ఞానాలెరుగని సామాన్య గృహిణిగా, మూఢాచారాల ముసుగులో అజ్ఞాన విషవలయంలో 36 సం॥ జీవితాన్ని నష్టపోయారు ఈమె పుట్టినిల్లు, మెట్టినిల్లు సనాతన, సాంప్రదాయాలకు నిలయాలు తనలో రగులుకొన్న జిజ్ఞాస వల్ల పట్టుదలతో 38వ ఏట మెట్రిక్ పి యు సి చదివి బి ఏ, చేసారు స్త్రీ విమోచనకు ప్రాముఖ్యత నిచ్చారు. ఆడపల్లల అగచాట్లకు వ్యధచెంది తనకున్న హేతువాద దృక్పధంతో కులాంతర, మతాంతర, వరకట్నరహిత వివాహాలకు ఒక వేదిక స్థాపించారు వివిధ అత్యాచారాలకు బలిఅవుతున్న అబలల రక్షణకొక సలహా కేంద్రాన్ని నిర్మించారు హేతువాద, మానవవాద మహిళా చైతన్య స్రవంతుల సాహిత్య ప్రచురణల సంస్థ (ప్రజాస్వామ్య పబ్లికేషన్ శాఖ) కు ఈమె మేనేజింగు డైరెక్టరు "మల్లాది సుబ్బమ్మ ట్రస్టు"కు ఈమె ఫౌండర్ ట్రస్టీ A I R హైదరాబాద్ కుటుంబ సంక్షేమ శాఖకు సలహాదారుగా ఆంధ్రమహిళా సభ ఆంధ్రయువతీ మండలులకు శాశ్వత సభ్యురాలిగా సేవచేస్తున్నారు

ఆం ప్ర హేతువాద సంఘ ఉపాధ్యక్షురాలిగా, అఖిలభారత హ్యూమనిష్టు జాతీయ కౌన్సిలు మెంబరుగా ఇండియన్ రేషనలిష్టు అసోసియేషను ఎగ్జిక్యూటివ్ మెంబరుగా వున్నారు

రచన, ప్రబోధం, సేవాకార్యక్రమం ఈ మూటితో ముడిబడ్డ సుబ్బమ్మగారు వ్రాసిన 200 పైగా వ్యాసాలు 12 సంకలనాలుగా వెలువడ్డాయి 6 నవలలు, ఒక కథలసంపుటి వెలుగు చూచాయి ఇస్లాం, క్రైస్తవం, హిందూఇజం, స్త్రీలు అనే మూడు పరిశీలనాత్మక గ్రంధాలు రచించారు స్త్రీజన ప్రబోధనలపై ఉపన్యాసాలు, చర్చలు సెమినారు, టి వి, రేడియో ప్రసంగాలు చేశారు అఖిలభారత హ్యూమనిష్టు సంఘ అధ్యక్షులు, ఇండియన్ రేషనలిష్టు సంఘ ప్రెసిడెంటు ఎం వి రామమూర్తిగారు ఈమె జీవిత భాగస్వామి, సహకార్యకర్త వీరిద్దరూ 1978 లో యూరప్ పర్యటించి వచ్చారు

# క్రైస్తవం : స్త్రీలు

With regards to
Mr E Muralidhar
Malladi Subbamma

రచన

మల్లాది సుబ్బమ్మ

పబ్లిషర్సు

మల్లాది సుబ్బమ్మ ట్రస్టు

9 ఎం. ఐ జి హెచ్ కాలనీ మెహిదీపట్నం,

హైదరాబాద్ - 500 028

నెం 1

# క్రైస్తవం : స్త్రీలు

రచన - మల్లాది సుబ్బమ్మ

ప్రథమ ముద్రణ 1985

ప్రతులు - 1000

C 8381

సుందరయ్య గ్రంథాలయ సంస్థ
A C No 73734
హైదరాబాద్ 500 044

హక్కులు
మల్లాది సుబ్బమ్మ ట్రస్టువి

పబ్లిషర్సు - మల్లాది సుబ్బమ్మ ట్రస్టు

సోల్ డిస్ట్రిబ్యూటర్సు
'వికాసం'
9, ఎం ఐ జి హెచ్ కాలనీ,
మెహదీపట్నం,
హైదరాబాద్ - 500 028 — ఫోన్ 31423

వెల రు 12-00

LIBERTY PRINTERS
CHIRALA-523 155

# ని వే ది క

స్త్రీ చేసిన తప్పిదం వల్లనే ఈ ప్రపంచంలోని చెడంతా పుట్టిందని బైబిలు నిర్వచించింది కనుకనే క్రైస్తవ మతస్థులు స్త్రీలను వేటాడిన కధలు వర్ణనాతీతం 1854లో ఫిలడల్ఫియాలో స్త్రీల హక్కుల మహాసభతో (ఉమెన్ రైట్సు కన్వెన్షన్) "స్త్రీలకు ఆత్మలున్నాయని రుజువుచెయ్యాలి" అని సవాల్‌చేస్తూ అనేకమంది అరుస్తూ, సభలో కేకలువేస్తూ సభను చెల్లాచెదరు చేశారు ఒకనాడు అమెరికాలో, యింగ్లాండులో స్త్రీలను పశువులలాగా అయిదు డాలర్లనుండి వందల డాలర్ల వరకు అమ్మకం జరిగేది క్రైస్తవ మతంలో స్త్రీలను గురించి వివిధ అభిప్రాయాలు నిర్వచనాలు చాలా వున్నాయి కనుక చిత్తశుద్ధితో పరిశీలించం న్యాయమూ, సమంజసం కూడాను

బైబిలు పాతనిబంధనలో స్త్రీలను పరిచారికలతో, పెంపుడు జంతువులతో సమానంగా నిర్దేశించారు చర్చికి క్రీస్తు ఎలా యజమానియో భర్త భార్యకు అలా యజమాని స్త్రీ ఉపాధ్యాయిని కావటంగాని, దురాక్రమణ ద్వారా భర్తమీద అధికారాన్ని చలాయించడం గాని నేను అంగీకరించను అన్నాడు పౌలు "భర్తకు మీరు విధేయులుగా వుండండి" అని హెచ్చరించాడు పేతురు స్త్రీలతో సంపర్కం తగదని బోధించాడు అరిష్టాటిల్ కారణం గ్రీకు నగరాలు చాలా చిన్నవి జనం పెరిగితే తమ

హోదా తగ్గుతుందని భావించివుండవచ్చు  నగర స్త్రీలందరిని ఉమ్మడిగా వుంచి అందులో తెలివి, అందం కలవారిని ఎన్నుకొని ఉత్తములను కన మని ప్లేటో ఆదేశించాడు  రోమన్ సామ్రాజ్యంలో భర్త భార్యకు గార్డియన్‌గా వుండేవాడు  విడాకుల హక్కు పురుషులకే వుండేది  పోపు నుండి అనుమతి లేనిదే విడాకులకు అవకాశమె లేదు  పెండ్లిచేసేటప్పుడు ఈ దాంపత్యం నిలుస్తుందా, లెదా అని మత గురువు ఆలోచించడు కదా  వధువుకి 20 వరుడికి 70 సం॥రాలు వున్నా పట్టించుకోడు  కాని పెళ్ళి అయ్యాక ఆ బంధం చెడిపోవటానికి అంగికరించప్పుడు ఆ వివాహం స్త్రీకి బానిసత్వం కాదా • అలోచించండి  స్త్రీలలో విధేయత వుంటుందనే అశ నాకు లేదు  నేను పెళ్ళాడదలిస్తే రాతిలోంచి విధేయతగల స్త్రీని సృష్టిస్తా' నన్నాడు ప్రొటెస్టెంటు మత నిర్మాత సెయింటు లూథర్  "స్త్రీత్వం అంటే కొనసాగుతూన్న శైశవమె" (బుద్ధి పెరగదని భావం) అన్నాడు  అగస్టుకామ్  'నీవు మానవాళి వినాశానికి కారణభూతం, ఓ మహిళా ! నీవు దుఃఖిస్తూ పిచ్చిదానిలా తిరగాలి'' అన్నాడు టెర్‌ట్యూలియన్  'స్త్రీని స్పృశించకుండుట పురుషునికి శ్రేయస్సు, కన్యకు పెళ్ళిచేయని వాడు శ్రేష్ఠుడు" అన్నాడు యూదు జాతీయత నుండి క్రీస్తు మతాన్ని వెలికితీసి వ్యాప్తికి తోడ్పడిన పౌల్  "ఆమె అపరిశుద్ధ, ఆమెవల్లనే ప్రపంచంలోకి పాపం ప్రవేశించింది  కనుక దూరంగా వుంచుము'' అని అతడు బోధ చేశాడు  భర్తకు భార్య సాంగత్యాన్ని ఎప్పుడుపడితే అప్పుడు కోరె హక్కు వున్నదన్నాడు స్టొప్స  ఈ భావాలు క్రైస్తవానికే పరిమితి కాదు  యూదు మతంలో గ్రీసు దేశంలో, ఈజిప్టు, బాబిలోనియా, ఇండియాలలో కూడా వుండేవి  కొద్ది మార్పులతో యిప్పటికీ అమల్లో లేక పోలేదని మనకు తెలుసు

మతాలలో ముఖ్యమైనవి క్రైస్తవం, ఇస్లాం, హైందవం  వాటి ప్రామాణిక గ్రంథాలు బైబిలు, ఖుర్‌ఆన్, భగవద్గీతలు, ముస్లిం, క్రైస్తం మతాలు ప్రపంచమంతటా వ్యాప్తిచెంది వున్నాయి  ప్రపంచ జనాభాలో షుమారు ఆరోవంతు క్రైస్తవులున్నట్లు తెలుస్తోంది  దరిదాపు ప్రపంచ

భాషలన్నింట్లోకి బైబిలు తర్జుమా చెయ్యబడింది దాని ప్రచారానికి సాహిత్యం ధనం సాధనసంపత్తి అన్నీ సవకూరి వున్నాయి వాడ వాడలా చర్చిలు విరివిగా వెలిశాయి సెయింట్ పీటర్, నాటర్ డామ్ లాంటి చర్చిలు అద్భుతంగా కన్నులకు మిరిమిట్లు గొలుపుతూ వుంటాయి ధనం కొట్ల సంఖ్యలో వుంటుంది క్రైస్తవ మిషనరీలు మతప్రచారం సేవా కార్యక్రమాలు రెండూ భారీఎత్తున జరుపుతూ వుంటారు ముఖ్యంగా పాఠశాలలు, ఆస్పత్రులు శరణాలయాలు సమర్థవంతంగా నడుపు తున్నారు! ప్రజాసేవ కొరకు బిడ్డల్ని సమర్పిస్తారు వారు నన్స్‌గా ఫాదర్సుగా జీవితాంతం త్యాగాలు చేస్తారు

అసలు మతావిర్భావానికి మూలం మానవత అంటే మొదట్లో మానవ సంక్షేమం కొరకే మతాలు ఆవిర్భావింపాయట వాటి ఆచరణను నియంత్రణ చేయుటానికి కొన్ని సిద్ధాంతాలు నిర్మించుకున్నారు వాటినే భగవత్ సందేశాలుగా, ఆదేశాలుగా సూత్రీకరించడం జరిగింది అవి మానవాళికి మహితోక్తులుగా పేర్కొన్నారు తదుపరి కొన్ని ఆంక్షలు, విధి, నిషేధాలు రూపుదిద్దారు వాటిని పాటించనివారిని పాషండులని, అన్యులని, కాఫిర్లని దూషించేశారు అంతేకాదు అలాంటివారిని మత సంరక్షణార్థమై హతమార్చినా తప్పులేదని, అది పవిత్రమని భావించారు అంటే ఏ వ్యక్తి స్వేచ్ఛకై, విశ్వమానవ సంక్షేమానికై మతావిర్భాం జరిగిందో ఆ వ్యక్తి మతానికి కొరముట్టు చేయుబడ్డాడు క్రమంగా మత సిద్ధాంతాలకు మానవుడు దాసోహం కాక తప్పలేదు అలా మత సంరక్షణ కొరకు వ్యక్తి స్వేచ్ఛ వమ్ముచేయుబడ్డది తన ఆనందం, తన సుఖ సంతోషాలకుకాక మత ధర్మాల సంరక్షణార్థమె మనిషి బ్రతకాలని శాసిం చటం జరిగింది తద్వారా మా మతం గొప్పదంటే మాది అద్వితీయ మంటూ వాదోపవాదాలు చెలరేగాయి, క్రమక్రమంగా మత ద్వేషాలు పెచ్చుపెరిగి మారణహోమానికి దారితీశాయి మనిషికి - మనిషికి మధ్య అడ్డుగోడలు, హెచ్చుతగ్గులు, ఈర్ష్యాసూయలు పెచ్చుపెరిగాయి చివరి

దశలో మత అసహనం వెర్రితలలువేసి రక్తపాతానికి దారితీసింది మానవత్వం నశించి రాక్షసత్వానికి బాటలుసృష్టించి ముందడుగు వేసింది అలా మత అసహనం పరాకాష్టకు చేరుకుంది

అసలు సామాజిక వ్యవస్థలు మానవ నిర్మితాలు అలాగే భావ వ్యవస్థలు మానవ సృజనాత్మకాలు కాగా మానవ పరిణామ దశను బట్టి సామాజిక వ్యవస్థలూ, భావసౌధాలు వుంటాయి అలాగే మత భావన భావ వ్యవస్థలో ఒక భాగమనేది నగ్నసత్యం కనుక మతానుసరణ ప్రాతిపదికగా గల సంఘ నిర్మాణం సామాజిక వ్యవస్థా పరిణామంలో ఒక ప్రక్రియ అలా సామాజిక నీతిని నిర్దేశించిన మతం స్త్రీ పురుష సంబం ధాన్ని, స్త్రీ హోదాను, సమాజంలో ఆమె పాత్రను కూడా విస్మరించలేదు ప్రతి మతం స్త్రీ ధర్మాలను ప్రత్యేకంగా నిర్వచించింది, స్త్రీ ప్రతిపత్తిని నిర్దేశించింది కనుక మతాన్ని, మత భావనను గురించి అధ్యయనం చేసేటప్పుడు గతాన్ని, వర్తమానాన్ని పరిశీలించాలి అంతేకాదు భవి ష్యత్తును గురించిన స్ఫూర్తి కూడా చాలా అవసరం

నా దృష్టిలో హిందూమతం, ఇస్లాంమతం లాంటిదే క్రైస్తవంకూడా క్రైస్తవులు గణనీయమైన సంఖ్యలో వున్నారు వారి మత సూక్తులు రెండువేల సం॥ నాటివి వారి ఆచారాలు సాంప్రదాయాలూ 16వ శతాబ్దం నాటివి వారి శాసనాలు 19వ శతాబ్దంనాటివి వారి వివాహం, విడాకులు వగైరాల గురించిన విధులు బ్రిటిష్‌వారి హయాంలో తయారుచేయబడ్డవి అయితే బ్రిటన్‌లో ఆనాటి శాసనాలు ఈనాడు మార్పుచెంది ఆధునికీకరణ లోకి అడుగుపెట్టాయి కాని భారతదేశంలోని క్రైస్తవ మతంలో యింకా స్తబ్దత చోటుచేసుకునేవుంది

ఇది పరమాణు యుగం శాస్త్రవిజ్ఞానం విశ్వవీధుల్లో శరవేగంతో పరుగిడుతోంది కాని శాస్త్రీయ దృక్పథం లోపిస్తుంది శాస్త్రీయ దృక్పథాన్ని (SCIENTIFIC VIEW) మానవజీవితవిధానంలో, ఆచరణలో

విస్మరిస్తునా రు ప్రపంచం మారుతున్నది కాని మత సంబంధమైన ఆలోచనల్లో వాటిని ఆధారంగా చేసుకొని ఉన్న శాసనాలలో మార్పు రాకపోవటం శోచనీయం

మన దేశంలో ఎన్నో మతాలు పుట్టాయి మరెందరోమతప్రవక్తలు ఉద్భవించారు మత సంస్కరణోద్యమాలు విరివిగా వెల్లివిరిశాయి కాని స్త్రీలపట్ల దోపిడి, వివక్ష లొంగుబాటులాంటి ముఖ్య విషయాలను మార్చడానికి ఏ మతమూ, ఏనాడూ చొరవ తీసుకోలేదు ఏ ప్రవక్తా వాటిని ప్రతిఘటించిన సంఘటనలూ లేవు సంస్కరించిన ఉద్యమాలూ అంతకన్నా లేవు స్త్రీలు సైతం ఖారీయెత్తున పోరాడిన సందర్భాలూ లేవు, ఐక్యతగా ఏక కంఠంతో మహిళలు ఎదురొడ్డి నిలిచినట్లు చరిత్రలో ఆధారాలూ లేవు

మతదృష్టిలో 'సమాజం' అంటే పురుషులేనని, వారి అవసరాల కొరకు మాత్రమె స్త్రీ సృష్టింపబడ్డదనే ఖావం ప్రబలంగా వుంది అందుకే ఆడదానికి ఆజన్మాంతం సంరక్షకత్వం ప్రతిపాదించాడు మనువు భర్త కొట్టినా, తిట్టినా, చంపినా అతడే ప్రత్యక్ష దైవమంటుంది హిందూ ధర్మ శాస్త్రం స్త్రీలు నరకానికి సింహద్వారమన్నాడు శంకరాచార్యుడు ఆడది పాపగర్భం నుండి జన్మించిందంటుంది భగవద్గీత ఇలా లొంగుబాటు చూపడమె పాతివ్రత్యమంటూ ఆమెకు బ్రహ్మాండంగా "బ్రెయిన్ వాష్" చేయబడ్డది స్త్రీని దున్నే పొలంగా పేర్కొని దానిపై సర్వాధికారాలు దున్నేవాడివేనని ఖుర్ఆన్ ప్రతిపాదించింది స్త్రీని పాపాలకు మూల కారణమైన "ఈవ్"గా ప్రచారం చేసింది క్రైస్తవం పురుష పతనానికి కారణం ఆడదేనని ఈనాటికీ బైబిలు ఊసడిస్తూనే వుంది అసలు మత ప్రవక్తలు, ధర్మశాస్త్రజ్ఞులు, శాసనకర్తలు అందరూ పురుషులేననేది గమనించాలి కారణమేదయినాగాని మతాలన్నీ స్త్రీని కించపరుస్తున్నాయనేది చేదునిజం ఇది జరిగిపోయిన విషయం ఇప్పుడు జరగాల్సింది వ్యక్తులుగా స్త్రీలు తమకున్న మానవహక్కులను అనుభవించటం, చట్టాలలోనూ,

సాంఘికాచారాలలోనూ వున్న లోపాలను సరిదిద్దటం, ఇదంతా ముందుగా జరగాలి విద్య ఉద్యోగం, వివాహం, ఆస్తిహక్కు ప్రజా ప్రాతినిధ్యం లాంటివాటికై ఉద్యమాలు నడపడం స్వేచ్ఛ సమానత్వాలకై పోరాటాలు సలపడం జరగాలి ఏ కార్యసాధనైనా కేవలం పురుషద్వేషం, మత ద్వేషాలతో జరగదని గ్రహించడం చాలా ముఖ్యం సంస్కరణల ద్వారా మాత్రమె సాధించగలమని నమ్మటం చాలా అవసరం అందుకు ముందుగా స్త్రీలు అజ్ఞానం నుండి విడివడి విజ్ఞానవంతులు కావాలి తగిన దక్షత, చొరవ, నిజాయితీ (కమిట్‌మెంటు) ముందుచూపు, ధైర్యము, ఆత్మవిశ్వాసం స్త్రీలలో రావాలి.

ఈనాడు సాంఘిక, ఆర్థిక రాజకీయ, సాంస్కృతికా రంగాలలో మార్పు అనివార్యమయింది అలాగే మతవ్యవస్థలో కూడా సంస్కరణ తప్పనిసరి ఎందుకయిందో తెలియాలంటే వాస్తవ విషయాలను గమనిం చాలి వాటి దుష్ఫలితాలను గమనించాలి అందుకు ముందుగా మనం మతపరమైన సిద్ధాంతాలను, ఆచారాలను, సాంప్రదాయాలను మత ధర్మ శాసనాలను అధ్యయనం చేయాలి తదుపరి మాత్రమె వాటిని పరిష్క రించగలం మతమనేది మానవ స్వేచ్ఛకు, విశ్వమానవ కళ్యాణానికి నాందికావాలి కాని సగభాగమైన స్త్రీల స్వేచ్ఛను, సమానత్వాన్ని వమ్ము చేయడం అనుచితం, అసమంజసం అందువల్ల సమాజంలో ఒక వర్గంలో అన్యాయాన్ని ఎత్తిచూపే బాధ్యత ప్రతివ్యక్తికీ వుంది ముఖ్యంగా మహిళాభ్యుదయాన్ని వాంఛించేవారికి అవశ్యకర్తవ్యం కనుక ఈ పుస్తకం వ్రాయటం జరిగింది

నేను అవిశ్వాసినిని ఏ మతంపైనా నాకు నమ్మకంలేదు మతాన్ని నిరశించటమంటే మానవ విలువల్ని నిరశించటం కానేకాదు మతంలో మంచి సూత్రాలులేవా ? అంటే, వున్నాయి, ఉండబట్టే మతాలు మనగల్గు తున్నాయి. అవి మత పరంపర మాత్రమె కానక్కరలేదు మానవ విలువల వారసత్వం కూడా కావచ్చు నేను హేతువాది నయినంత

మాత్రాన న్యాయాన్ని, నీతిని, ధర్మాన్ని కాలరాస్తానను కోవడం భ్రమ సామాజిక స్పృహ, స్త్రీ విముక్తిపై ఎనలేని విలువ వుండబట్టి ఇలాంటి ప్రయత్నానికి సారధ్యం వహించడం జరిగింది ఒకరకంగా ఇది కొందరిని బాధించవచ్చు, కొందరిలో ద్వేషభావాన్ని కలిగించవచ్చు మరి కొందరిని ఆలోచింపచేయవచ్చు లేక చైతన్యాన్ని కలుగజేయవచ్చు, మార్పు కు పురికొల్పవచ్చు అవి వారి వారి అభిరుచులను బట్టి, భావాలను బట్టి వుంటుంది నేను నమ్మినదాన్ని, నా దృష్టికి తోచినదాన్ని, నిష్కల్మషంగా, నిర్మొహమాటంగా చిత్రించాను ఆ మాటకొస్తే నేను హిందూ మతాన్ని హిందూ ధర్మశాస్త్రాలను విమర్శించినంతగా మరే శాస్త్రాలను నిరశించి వుండకపోవచ్చు హైందవ స్త్రీలు అనే పుస్తకంకాక పది వ్యాస సంకలనాలు హిందూయిజాన్ని విమర్శిస్తూ వ్రాశాను 'ఇస్లాం స్త్రీలు', 'క్రైస్తవం స్త్రీలు' కూడా సవిమర్శనాత్మకంగా వ్రాశానేగాని కువిమర్శ చేయలేదు నేను ప్రత్యేకంగా క్రైస్తవంపై ద్వేషభావంతో ఈ రచన చేయలేదు అన్ని మతాలలోని స్త్రీలు నాకు తోబుట్టువులనే భావంతోనే స్త్రీ విమోచనకై కృషి చేస్తున్నాను వారి సంక్షేమమె నా సంతోషం మతం మహిళను ఎంది చేసిందనీ ఆమెకు విముక్తి కావాలనేదే నా ఆరాటం ఏ రచన చేసినా, ఏ ఉద్యమం నడిపినా, మరే సంఘం స్థాపించినా అదే నా లక్ష్యం నా జీవిత ధ్యేయం అందువల్లే మహిళా వికాసం కొసమే నా కాలము, శ్రమ, శక్తి, ధనము వినియోగించడం జరుగుతోంది నా భావాలు నచ్చనివారిని నేను శత్రువులుగా ఎరిగణించను మనకు భావ స్వాతంత్ర్యం వున్నది దానికి ఎదురు పెట్టుకునే స్వేచ్ఛ వుంది భావ విప్లవం మానవ స్వేచ్ఛకు పునాదిరాయి సాహిత్యాన్నిగాని, సిద్ధాంతాలను గాని, సాంఘిక కట్టుబాట్లను కాని విమర్శించే హక్కు ప్రతి వ్యక్తికీ వుంది అది ప్రజాస్వామిక పాలనలో మొదటి మెట్టు వ్యవస్థలో మార్పుకోసం జరిగే కృషిలో విమర్శ ప్రముఖస్థానం ఆక్రమించుకున్నది విమర్శ, ఆత్మవిమర్శ అభ్యుదయ సాధనాలు కనుకనే స్త్రీ స్వేచ్ఛాపరంగా క్రైస్తవ మతాన్ని పరిశీలించడం జరిగింది

క్రైస్తవం స్త్రీలు

ఒక్క విషయం మాత్రం మనవిచేస్తున్నాను దరిదాపు గ్రంథ మంతా బైబిలు ఆధారంతోనూ, కొటేషన్లతోనూ రచించబడ్డదే నా కల్పితం ఏమీలేదు మేధావులయిన కొందరి పరిశోధనలనుండి కొన్ని వాక్యాలు మాత్రం స్వీకరించడం జరిగింది విషయాన్ని బహిర్గతం చేయడంవల్ల కొంత న్యాయం జరుగుతుందని అలాంటి రచన చేశాను నూటికి నూరు పాళ్ళు సప్రమాణమయిన విషయాలే యిందులో వున్నాయి సత్యాన్ని పాఠకులకు అందించాలనే తపనే కాని వారిని మోసపుచ్చాలనిగాని, క్రైస్త వాన్ని నిందించాలనిగాని ఈ రచనకు పూనుకొలెదు నా ఈ మాటలు విశ్వసించమని పాఠకులను కోరుతున్నాను ఇది ఎదురీత తరతరాలుగా మనలో జీర్ణించిన భావాలకు విరుద్ధం ఈ పరిణామ క్రమమువల్ల సమాజంలో కొంత మార్పువచ్చినా లేక ఏ వ్యక్తిలోనైనా జిజ్ఞాస కలిగినా నా శ్రమ ఫలించినట్లే నా కదే పారితోషికం రచనలోని విమర్శలను పాఠకులు అన్యథా తలచవద్దని సవినయంగా మనవిచేస్తున్నాను

ఈ గ్రంథ రచనకు నాకు ఉత్సాహాన్నీ ఆసక్తినీ కలిగించిన నా జీవిత భాగస్వామి, అఖిలభారత హ్యూమనిస్టు సంఘ అధ్యక్షులు ఎం వి రామమూర్తిగారికి నేనాజన్మాంతం రుణపడి వుంటాను

ఈ గ్రంథ రచనలో నాకు తమ అమూల్య సలహాలను, సహకారాన్ని అందించిన నా సోదరతుల్యులు, మిత్రులు సి హెచ్ రాజారెడ్డిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ పుస్తకానికి అట్టమీది బొమ్మను గీసి యిచ్చిన ఆర్టిస్టు జి శివరాంగారికి నా కృతజ్ఞతలు సెలవు

రచయిత

మల్లాది సుబ్బమ్మ

# పూర్వరంగం

మానవ జీవితాన్ని అత్యధికంగా ప్రభావితం చేసినవాటిలో మతం ముఖ్యమైనది అది వ్యక్తి జీవితాన్ని, సామాజిక జీవనాన్ని శాసించింది విధినిషేధాలను ఏర్పరచింది నీతిని తన గర్భంలో ఇముడ్చుకుంది ఆయా పరిస్థితులనుబట్టి విప్లవాత్మకంగాను, ప్రత్యాఘాతక శక్తిగాను వ్యవహరించింది స్త్రీ పురుషుల సంబంధాల స్వరూపాన్ని నిర్ణయించింది సమాజంలో మహిళల స్థానాన్ని, హోదాను తేల్చి చెప్పింది కనుకనే స్త్రీ జనాభ్యుదయ వాదులు మతాన్ని అందులో స్త్రీ స్థానాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఏర్పడింది

ఆదిమానవుడు ప్రకృతి శక్తుల విజృంభణను చూచి అబ్బురపడ్డాడు వాన, పిడుగు, మెరుపు, పెనుగాలి వీటిని చూచి ఆశ్చర్యపడ్డాడు తనకన్నా బలవంతులయిన మానవులు ఈ శక్తుల వెనుక వున్నారని తలపోశాడు అలా వరుణుడు, ఇంద్రుడు, అగ్ని, వాయువు లాంటి దేవతలు అతని మనస్సుకు గోచరమయ్యారు ప్రకృతి శక్తుల బాధనుండి తను తప్పుకోవాలంటే వారిని తృప్తిపరచాలనే భావం అతనికి కలిగింది ఆనాటి తన సంపదను వారికి బలిగా సమర్పించాడు ఆనాడు అతని ముఖ్యమైన సంపద తన సంతానము, తను మచ్చిక చేసిన జంతువులు అలా నరబలి, జంతుబలి మొదలయ్యాయి

దేవతలను సమాశ్వాసించటానికి చేసే బలులకు అనాటి సంఘపెద్దలు ఒక క్రమం ఏర్పరచారు, ప్రార్థనలతో ఆ దేవతలను ఆకట్టుకో జూచారు తమ ఊహాశక్తిని వినియోగించి రసవంతమైన ప్రార్థనాగీతాలను పాడారు అవే ఉత్తరోత్తరా మంత్రాలుగా తయారయినాయి మంత్రాలు వల్లించే జాతి ఏర్పడింది తెగలో బలవంతుడూ, వివేక వంతుడూ అయిన పురుషుడు మాంత్రికుడయ్యాడు కాలం గడచిన కొద్దీ మంత్రానికి ప్రాముఖ్యత వచ్చింది దేవతలు మంత్రాధీనులయ్యారు ఇంద్రుణ్ణి గూర్చి మారత్రం చదివితే అతగాడు జరజరా కదిలి రావాల్సిందే "సహేంద్ర తక్షకాయ స్వాహా" అని సర్పయాగంలో ఋత్విక్కు ఉచ్చరిస్తే, తన సింహాసనాన్ని చుట్టుకున్న తక్షకుడి కోసహా ఇంద్రుడు వచ్చి అగ్నిలో పడిపోవాల్సిందే ఇది మంత్ర శాస్త్ర మహిమకు నిదర్శనం

మంత్ర తంత్రాలలో నమ్మకం మతం కన్నా ముందు పుట్టింది మతంలో వున్న దేవుడు మంత్ర శాస్త్ర దశలో ఉనికి లేనివాడు సర్వ స్వతంత్రుడై భక్తులకు వరాలిస్తూ ఇతరులను ఇబ్బంది పెడుతూ సంచరించే దేవుడు అనాడు లేడు మంత్రశాస్త్ర పద్ధతి క్రతువులకూ, యాగాలకు ప్రాధాన్యత ఇస్తుంది భారతదేశంలోని పూర్వ మీమాంస ఈ కోవకు చెందినది మనిషిలో రెండు రకాల మనస్తత్వాలు ఉంటాయి ఒకటి అహంభావ ప్రేరితం, రెండవది ఆత్మార్పణ భావ సమన్వితం నేను మొనగాణ్ణి' అని భావించడం ఒక చెంపా, 'నేను ఎందుకూ కొరగానివాణ్ణి' అని తలపోయడం రెండో చెంపా అతని నడవడిలో బహిర్గత మవుతాయి మొదటిది మంత్రశాస్త్రానికి (Magic) దారితీస్తే రెండవది సర్వశక్తి వంతుడయిన దేవుని సృజించి అతనికి దాసోహం అంటుంది అలా రెండవ పద్ధతి ఆస్తికతకు దారి తీసింది

ఒకసారి దేవుని ఉనికిని ఊహించిన తర్వాత అతని స్వభావాన్ని, లక్షణాలను వివరించడం మొదలు పెట్టాడు మానవుడు దేవుని వర్ణించ డానికి అతని భాష చాలలేదు అతని పాండిత్యం పరిమితమైపోయింది మొదట్లో అతనిని సర్వలక్షణ సమన్వితుడనీ, సర్వశక్తిమంతుడనీ పొగిడాడు

మానవుడు ఈ దశలో దేవుడికి ఆగ్రహానుగ్రహాలను ఆపాదించాడు ఆ తర్వాత దేవుడు అనిర్వాచ్యుడు, అగమ్యగోచరుడు అయినాడు దేవుడంటే ఇలా వుంటాడని చెప్పలేని స్థితి సంభవించింది నిరాకారుడు, నిర్గుణుడు, నిరంజనుడు అని చెప్పడం జరిగింది అందువల్ల సగుణంలో నుండి నిర్గుణంలోకి మారాడు దేవుడు ఇది ఆస్తికతలో పరమోత్కృష్టమైన దశ

సర్వలక్షణోపేతుడయిన దేవునికి మానవుడి లాగానే ప్రేమాభిమానాలు ఈర్ష్యా ద్వేషాలు వున్నాయని తెలుసుకున్నాం ఈ వివరణ వివేకవంతులయిన మానవులకు సచ్ఛక నిర్గుణ పరబ్రహ్మను ఊహించారు కాని ఆ భావన కూడా జిజ్ఞాసువులను తృప్తిపరచలేదు అందువల్ల కర్మ సిద్ధాంతం మళ్ళీ పుంజుకుంది

చనిపోయిన తన పూర్వులు మరి ఉనికి కలిగిలేరు' - అనే భావాన్ని మానవుడు భరించలేక పోయినాడు నిన్నటిదాకా తనను కని పెంచిన తల్లిదండ్రులు తనకు విద్యాబుద్ధులు గరిపిన తాత ముత్తాతలు చనిపోగానే లేకుండా పోయినారని అనుకోవడం మనిషికి కష్టమయింది వారు మరో లోకంలో వున్నట్లు భావించుకున్నాడు వారి పోషణ భారాన్ని కూడా తను స్వీకరించాడు మాసికాలు, తద్దినాలు పెట్టి ఆహారాన్ని వారికి బట్వాడా చేద్దామనుకున్నాడు కాని ఎంత కాలం ఆ పితరులు ఆ లోకంలో వుండగలుగుతారు? కనుక యమధర్మరాజును, చిత్రగుప్తుణ్ణి వూహించి స్వర్గనరకాదులు సృష్టించాడు పుణ్యం చేసినవారు స్వర్గానికి పోతారు పాపం చేసినవారు నరకానికి పోతారు తన జీవితంలో మనిషి చేసే పుణ్యానికి పాపానికి పరిమితులుంటాయిగదా! పుణ్య పాపాల ఫలాన్ని అనుభవించిన తర్వాత ఆ జీవి ఎక్కడుండాలి? ఏం చెయ్యాలి? మళ్ళీ పునర్జన్మ ఎత్తుతాడనే సిద్ధాంతం బయలు దేరింది నూతన జన్మ ఉత్కృష్టమైనది కావచ్చు లేక పాత జన్మ కన్నా నికృష్టమైనది కావచ్చు ఆ జీవి యొక్క ప్రారబ్ధాన్ని బట్టి నిర్ణయమవుతుంది అంటే పూర్వజన్మలో మంచి పనులు చేస్తే మంచిజన్మ, చెడ్డపనిచేస్తే నీచ జన్మ వస్తాయి ఇదంతా ఒక నియమం ప్రకారం సాగిపోతుంది

కర్మచక్రం కాలగమనంలో దొర్లిపోతుంటుంది దీనిని ఆపగలవారు, మార్చగలవారు ఎవరూ లేరు 'నిర్గుణ పరబ్రహ్మ అయిన భగవంతుడు కూడా ఈ విషయంలో శక్తిహీనుడే' అనే భావన మానవ మేధస్సులో మెరిసింది భగవంతుడు సాక్షీమాత్రుడయినాడు ఎందుకూ పనికిరాని సాక్షి ఉంటే ఏం, ఊడితే ఏమని భగవంతుణ్ణి తోసి రాజన్నారు అలా నాస్తికత్వం మళ్ళీ పుంజుకుంది ఇది స్థూలంగా మానవ భావ వికాస పరిణామ చరిత్ర

ఆయా దేశకాల పరిస్థితులను బట్టి ఆయా సామాజిక జీవన విధానాన్ననుసరించి దేవుని స్వభావ లక్షణాలు నిర్ణయింప బడ్డాయి ఒకదేశంలో మంత్ర శాస్త్రానికి అత్యధిక ప్రాముఖ్యత ఏర్పడితే, మరో దేశంలో అగ్రహానుగ్రహ సమర్థుడైన దేవునికి నిరాజనం పట్టడం జరిగింది మరో చోట నిర్గుణ పరబ్రహ్మను భావించడం పరిపాటి అయింది ఇలా నిర్దుష్టంగా, తేడాలు కలిగి మనకు చరిత్రలో కన్పించవు ఈ దశలు ఒక్కొక్కప్పుడు ఇవన్నీ అనేక పాళ్ళల్లో కలిసి మానవ జీవితాన్ని నియంత్రణ చేస్తాయి దేనిపాలు ఎక్కువో, తక్కువో అనేదాన్ని బట్టి స్థూలంగా ఆ సమాజంలోని ఆస్తిక భావానికి, మతానికి విలువకడతాం ఉ॥ హిందూమతంగా చలామణీ అవుతున్న బ్రాహ్మణ మతంలో మంత్ర శాస్త్రం, భక్తి, జ్ఞానం ఒకే కాలంలో, ఒకే దశలో చోటుచేసుకున్నాయి ఇదంతా మానవ సంస్కృతి వారసత్వం

పూజా పునస్కారాలకు తృప్తిపడి వరాలిచ్చే దేవుణ్ణి ఊహించే మతాలలో క్రైస్తవం, హిందూమతానికి తీసిపోదు పుణ్యపాపాలను స్వర్గనరకాలను ఊహించిన మానవుడు పుణ్యం చేయాలని తాపత్రయ పడతాడు అలా తన నడవడిని నియంత్రణ చేసుకుంటాడు ఆ కృషి, ఫలితమే నీతి అప్పుడు సమాజపరంగా కొన్ని ధర్మాలు అవసరమవుతాయి అవి సామాజిక నీతిగా రూపొందుతాయి దీనిని నిర్దేశించే ఋషులు, అమలు పర్చే రాజులు తయారవుతారు ఈ రెండు తెగలవారు సమాజాన్ని రక్షించటానికి కంకణం కట్టుకున్నామంటారు కాని వారు పెత్తందార్లుగా

మారిపోతారు (ఒక్కొక్క దశలో ఇరుతెగలు చేసే పనిని ఒకరే చెయ్యటం జరుగుతుంది అంటే రాజర్షులు రంగంలోకి వస్తారన్న మాట) ఇలా రుషిపుంగవులూ, రాజులు, అన్నిరకాల దౌర్జన్యాలతో సమాజాన్ని తమ చెప్పు చేతల్లో వుంచుకున్నారు వర్ణవ్యవస్థను ఏర్పరచి నిచ్చెనమెట్ల సమాజాన్ని తయారుచేశారు తమ సమాజం చుట్టూ ఎల్లలు గీశారు తదితరులను ద్వేషించారు వారిని 'అన్యులు' గా పరిగణించారు తమ సంఘానికి ఒక దేవుణ్ణి సృష్టించుకున్నారు పరాయి సంఘాల దేవుళ్ళను తిట్టిపోశారు తమ దేవుని ఉత్కృష్టతను నెలకొల్పటానికి యుద్ధాలు చేశారు అన్యులను తెగనరికారు, బానిసలుగా తెచ్చారు, స్త్రీలను చెరపట్టారు ఇలాంటి సమాజం ఇంచుమించుగా అన్ని దేశాల్లోను ఎప్పుడో ఒకప్పుడు ఉన్నట్లు చరిత్రలో దాఖలాలున్నాయి

క్రీస్తు ప్రచారం చేశాడనే భావసముదాయాన్ని క్రైస్తవం అంటున్నాం అతడు యూదు వంశీయుడు యూదుదేశంలో అంతకు ముందు వచ్చిన ప్రవక్తల బోధల ప్రభావం అతనిమీద పడింది అతడు చనిపోయిన సుమారు వంద సంవత్సరాలకు క్రొత్త నిబంధన పుట్టింది క్రీస్తుకు పూర్వపు యూదుదేశీయుల చరిత్ర పాతనిబంధనగా చలామణి అయింది ఈ రెండూ కలిసి పవిత్రగ్రంథంగా పేర్కొని బైబిలుగా ప్రసిద్ధికెక్కింది తర్వాత మతప్రచారకులు, మఠాలు, పీఠాలు వెలిశాయి 'పోపు' పుట్టాడు ఏకైక మత సామ్రాట్టుగా పేదలను, ధనవంతులను, పండితులనూ, పామరులను స్త్రీలను, పురుషులను అందరినీ శాసించాడు ఆ నిరంకుశత్వానికి విసిగిపోయిన రాజులు కొందరు ఎదురు తిరిగారు 'ప్రొటెస్టెంటు' ఉద్యమానికి చేయూతనిచ్చారు దాంతో ముఖ్యంగా రెండు శాఖలు అంటె సంప్రదాయ శాఖ, సంస్కరణ శాఖ ఉద్భవించాయి కాలక్రమేణ విభిన్న శాఖలు, మఠాలు, చర్చిలు వెలిసినయి ఈ విభిన్న శాఖల సంఖ్య హిందూమతంలోని కులాల సంఖ్యను మంచిపోయింది

సామాజిక నీతిని నిర్దేశించే మతం స్త్రీ పురుషుల సంబంధాన్ని, స్త్రీ హోదాను, సమాజంలో ఆమె పాత్రను విస్మరించలేదు, ఎంతో వివరంగా

నిర్ణయించింది ఏ నాగరికతవయినా, ఏ సంస్కృతినయినా విలువ కట్టాలంటే ఆది స్త్రీలయెడ ఎలాంటి వైఖరి ప్రదర్శించింది' అనేది గీటు రాయి దానిపై ఒరచి చూచి ఆయా మతాల ప్రాశస్త్యాన్ని నిర్ణయిస్తాం.

ఒక మతాన్ని, దాన్ని మతధర్మాలను, దాని సామాజిక నీతిని విమర్శించడం విభిన్న దృక్పథాలతో చేయవచ్చు మతం దుష్ట వ్యవస్థ అని నిరూపించడానికి, లేక ఆనాటి మతం అలా ఫలామణి అయిందని చెప్పడానికి, లేక ఆనాటి మత ప్రబోధితమయిన సామాజిక నీతి ఈనాటికి ఉపకరించదని తెలియజెప్పటానికి మత సమీక్షకు ఉపక్రమించవచ్చు ఒక్కొక్కప్పుడు పైజెప్పిన మూడు దృక్కోణాలనుండి ఏక కాలమందే పరిశీలించవచ్చు

ప్రపంచంలో అనేకానేక సమాజాలలో మతం విలయతాండవం చేస్తున్నది కనుక దానిని గురించి పట్టించుకోవలసి వస్తుంది వ్యాప్తిని తీసుకుంటే క్రైస్తవం అన్నిమతాలకు తలమానికంగా వుంది బైబిలు భాషాంతరీకరణ జరిగినంతగా మరి ఏ ఇతర 'పవిత్ర' గ్రంథమూ తర్జుమా చేయబడలేదు. 1180 భాషలలోనికి తర్జుమా చేయబడి ఉంది కొండ జాతులు, సంచార జాతులు, ఆటవిక జాతులు, సాగర ప్రాంతీయులు, వీరి అందరి భాషల్లో బైబిలు ప్రత్యక్షమవుతున్నది ఆర్థికాభివృద్ధి చెందిన దేశాలలో ప్రాబల్యం సంపాదించుకుంది క్రైస్తవ మత మఠాలకు లక్షల, కోట్ల డాలర్ల ఆస్తులు వున్నాయి అవి బృహత్తర ఆర్థిక సంస్థలుగా నెలకొన్నాయి కోట్లమంది ప్రజల జీవితాలను సరిదిద్దుతున్నాయి కనుక వీటికి మూలమైన క్రైస్తవ మత సారాన్ని గ్రహించడం అవసరం

"ఏ జాతి చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం"? అనే ప్రశ్నకు సమాజంలో 'స్త్రీ జాతిపై జరిగే అత్యాచారం తప్ప' అనేది స్ఫురిస్తుంది గత ఆరువేల సంవత్సరాలుగా స్త్రీలను హింసించడం, అణచివేయడం, చిన్నచూపు చూడటం జరుగుతున్నది పురుషుని సొంత ఆస్తిగా, అతని ఆటబొమ్మగా, అతని బానిసగా, అతని సేవకురాలిగా ఇలా పురుషుడు

స్త్రీని అవమానించాడు ఇవి కొన్ని సమాజాలలో వేరు వేరు దశలుగా మనకు దర్శనమిస్తే మరికొన్ని సమాజాలలో ఇవి అన్నీ గాని కొన్నిగాని మనకు గోచరమవుతాయి

క్రైస్తవం ఒకనాటిది కాదు దానికి మూడువేల సంవత్సరాల చరిత్ర ఉంది పాత నిబంధనలో వ్యవస్థ కొత్త నిబంధన కాలంలో లేదు ఆ మాటకువస్తే పాతనిబంధన అంతా ఒకనాటి చరిత్రకాదు అది యూదు జాతీయుల పూర్వచరిత్ర కనుక 'పవిత్ర' గ్రంథమైన బైబిలులో స్త్రీ యెడ వైఖరి మారుతూ వచ్చింది ఈ అంశాన్ని మనసులో ఉంచుకొంటేనే సరిఅయిన అవగాహన వీలవుతుంది ఇది సిసలయిన చారిత్రక దృక్పథం ఈ దృష్టితో బైబిలును, క్రైస్తవ మత చరిత్రను విశ్లేషించ వలసి ఉంటుంది దానికి ప్రయత్నమే ఈ చిన్న పొత్తం

## రిఫరెన్సు


1 అవతార మూర్తి బిషప్ పుష్పనాథం (విజయవాడ)

# 1 పరిశుద్ధ గ్రంథం

ఒక మతాన్ని పరిశీలించేటపుడు, దాని చరిత్రను అధ్యయనం చేసే సందర్భంగా అనేక పద్ధతులను అవలంబించవచ్చు ఆ మతంపుట్టిన దేశకాల పరిస్థితులను గమనించటం మొదటిపద్ధతి అలాకాక ఆ మత 'ప్రవక్తల' సూక్తులను, వారి కథలను క్షుణ్ణంగా తరచి చూడటం రెండవది ఆ మతాచార్యుల ఆజ్ఞలను, ఆంక్షలను సమగ్రంగా పేర్కొని విశ్లేషించటం మూడవది ఆ యా మతస్థుల సంప్రదాయాలను, ఆ చా రా ల ను వివరించటం నాలుగవది

ఒక 'ప్రవక్త' ఉద్భవించిన తరువాత అతని సూక్తులు శిరోధార్యా అవుతాయి దానికి అనేక భాష్యాలు వస్తాయి భాష్య భేదాలనుబట్టి మత శాఖలు ఏర్పడతాయి ఒక్కొక్క శాఖకు ఒకడు ఆద్యుడు అవుతాడు ఆ శాఖను అనుసరించేవారికి ఒక మఠము, ఒక చర్చి, ఒక మతనాయకుడు క్రమంగా అస్తిత్వం పొందుతాయి ఇలా శాఖోపశాఖలవుతుంది మతస్థుల లోకం ఒక శాఖకూ మరొక శాఖకూ మధ్య విభేదాలుంటాయి ఉదాహరణకు రోమన్ కాథలికు మత శాఖలో విడాకులకు అవకాశం లేదు ప్రొటెస్టెంటు శాఖలో విడాకులు పుచ్చుకోవచ్చును కనుక శాఖల వారీగా, ఆయా మతశాఖల పెద్దల ఆజ్ఞల పరంగా క్రైస్తవాన్ని పరిశీలించ

పూనడం ప్రస్తుతం కానివని కాగా క్రైస్తవమతం అన్ని వర్ణాలవారిలో, అన్ని ఖండాలవారిలో వ్యాప్తి చెందింది ప్రతిదేశానికీ, ప్రాంతానికీ కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు రూఢ్యమవుతాయి ఒక్కొక్కప్పుడు అవి మతగ్రంథ ఆదేశాలకన్న మిన్నగా ప్రభావం కలిగి ఉంటాయి కనుక వాటి పరంగా క్రైస్తవంపై దృష్టి సారించటం అంత మంచిదికాదు మిగిలినది ఒకే ఒక విధానం అది ఆ మతం యొక్క 'పవిత్ర' గ్రంథ పరిశీలనయే

బైబిలు మొత్తం 'పవిత్ర గ్రంథమైనపుడు పాతనిబంధన, క్రొత్త నిబంధన రెండూ మాననీయమవుతాయి కాగా ఏసుక్రీస్తు పాత నిబంధనలో లేడు పాత నిబంధనలోని దేవుడు యెహోవాకు క్రొత్త నిబంధనలోని దేవునికి స్వరూప స్వభావాలలో భేదమున్నది అది సహజమైన పరిణామం. పాతనిబంధన కాలం వేరు క్రొత్తనిబంధన కాలంవేరు ఆనాటి సమాజం క్రీస్తునాటికి మారిపోయింది కనుక దేవుడూ మారాడు, దేవుణ్ణి మార్చారు పాతనిబంధన సూత్రాలను, క్రొత్తనిబంధన సూక్తులను సమన్వయం చేయపూనడం హాస్యాస్పదం అంధ విశ్వాసంలో మునిగి తేలేవారికి ఆ సమస్య అసలే తారసిల్లదు అయినా 'క్రైస్తవం స్త్రీల పరంగా ఏమి చెప్పింది?' అనే అంశాన్ని వితర్కించేటపుడు 'పవిత్ర' గ్రంథం యొక్క రెండు భాగాలను ఉటంకించక తప్పదు కాకపోతే చారిత్రక దృష్టితో అర్థం చేసుకోటానికి ప్రయత్నించటం అవసరం

అసలు ఏసుక్రీస్తుకు చరిత్రలో ఉనికియే లేదనేవారున్నారు అతని గాథ కేవలం కల్పితమని వాదించేవారున్నారు అంతేగాక అది ప్రాచ్య దేశాల పురాణ పురుషుల అనుకరణగా పుట్టిన కట్టుకథ అని నొక్కి వక్కాణించే వారున్నారు! ఏసుక్రీస్తు కథకూ భాగవత కృష్ణుని కథకూ ఉన్న సాదృశ్యాలను వెలికితీసే వారున్నారు [1] ఏది ఏమైనా ఈనాటి బైబిలు క్రొత్తనిబంధన అనేక కోట్ల ప్రజానీకపు జీవితాలను ప్రభావితం చేస్తున్నదనేది పచ్చినిజం కనుక క్రొత్తనిబంధనను త్రోసిరాజనలేం అందుచేత ప్రధానంగా క్రొత్తనిబంధన ఆధారంగా ఈ పరిశోధన సాగుతుంది

సామాన్యంగా పాత నిబంధనను-చరిత్రగానో కనీసం ఇతిహాసంగానో పరిగణించవచ్చు అప్పుడు దేశకాల పరిస్థితులు మారాయి కనుక పాత నిబంధనను పట్టించుకోనక్కరలేదు -పాతనిబంధన కూడా పరిశుద్ధ గ్రంథంలో భాగంగా పేర్కొనడం వల్లనే చిక్కువస్తున్నది అదీగాక పాతనిబంధన సూత్రాలను బలపరుస్తూ క్రొత్త నిబంధనలో వాక్యాలున్నాయి

"మోషేయు, ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు విననియెడల మృతులలోనుండి ఒకడు లేచినను వారు నమ్మరని అతనితో చెప్పెననెను" (లూకా 16 : 31) యేసు ఇట్లు చెప్పెను, "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయువచ్చితినని తలచవద్దు నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు ఆకాశమును భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి ఒక పొల్లయినను ఒక సున్నయయినను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. కాబట్టి ఈ యాజ్ఞలలో మిగుల అల్పమయిన యొకదానినైనను మీరి, మనుష్యులకు ఆలాగున చేయబోధించు వాడెవడో వాడుపరలోకరాజ్యములో మిగుల అల్పుడనబడును, అయితే వాటిని గైకొని బోధించు వాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును" (మత్తయి 5 17 - 19)

"ధర్మశాస్త్రములో ఒక పొల్లయినను తప్పిపోవుటకంటె ఆకాశమును భూమియు గతించి పోవుట సులభము" (లూకా 16 17)

"క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కల్గించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి ఎవరివల్ల నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటియందు నిలకడగా ఉండుము దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువల్ల కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుట యందును ప్రయోజన కరమై యున్నది" (2 తిమోతి 3 15 - 17)

"లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి అతడు నన్నుగూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్లయిన నన్నును నమ్ముదురు మీరతని లేఖనములను నమ్మనియెడల నా మాటలు ఏలాగు నమ్ముదురనెను" (యోహాను 5 39, 46, 47)

"అందుకాయన- అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటల నన్నిటిని నమ్మని మందమతులారా, మోషేయు, సమస్త ప్రవక్తలునూ మొదలు కొని లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపెను' (లూకా 24 25, 27)

"అబ్రహాము శోధించబడి విశ్వాసమును బట్టి ఇస్సాకును బలిగా అర్పించెను విశ్వాసమును బట్టి ఏడు దినముల వరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత ఎరికో గోడలు కూలెను విశ్వాసమునుబట్టి రాహాబను వేశ్య వేగులవారిని సమాధానముగా చేర్చుకొని నందున అవిధేయులతో పాటు నశింపక పోయెను" (హెబ్రీయులకు 11 : 17, 30, 31)

"మన పితరుడైన అబ్రహాము తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠము మీద అర్పించినప్పుడు అతడు క్రియల వలన నీతిమంతుడని తీర్పు పొందలేదా? విశ్వాసము అతని క్రియలతో కూడి కార్యసిద్ధి కలుగ జేసెననియు క్రియల మూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమయిన దనియు గ్రహించు చున్నావు కదా" (యాకోబు 2 21, 22)

ఈ వాక్యాలనుబట్టి పాతనిబంధనలోని ధర్మశాస్త్రాన్ని, లేఖనము లను, కథలను ఏసుక్రీస్తు, అతని అనుచరులు నమ్మి వాటిని పవిత్ర మయినవిగా భావించినట్లు తేలుతున్నది అందుచేత సందర్భోచితంగా పాత నిబంధన వాక్యములను కూడా ఈ గ్రంథంలో ఉటంకించుట పొరపాటు కాదు

బైబిలులో వ్యాఘాతాలు, అసంబద్ధాలు, అన్యాయాలు, అవినీతి అసభ్యత, అశ్లీలము మెండుగా ఉన్నవని ఆరోపణ చేస్తూ గ్రంధాలు వెలువడినాయి [2] 'ఈనాడు పాతనిబంధనను అనుసరిస్తే అతడు నేరస్తుడవుతాడు క్రొత్తనిబంధన బోధలను తు చ తప్పకుండా పాటించినవాడు మతిస్థిమితం కోల్పోతాడు" [3] అని ఇంగర్ సాల్ వ్యాఖ్యానించాడు క్రైస్తవమతం స్త్రీ హోదాను దిగజార్చిందని అతడే ఆరోపించాడు [4] ఈ ఆరోపణలు ఎంతవరకు నిజమో ఈ గ్రంథంలో పరిశీలించవలసి యున్నది

## 1 వ అధ్యాయం రిఫరెన్సులు


1 క్రీస్తు, క్రిష్ణ ఎడమరుకు (ఆంగ్లంలో) ఇండియన్ ఎథియిస్టు పబ్లిషర్సు 1740 ఎ - 5ఎ, నయావాలా, కరోల్‌బాగ్, న్యూఢిల్లి 110 005

2 బైబిలు హేండ్ బుక్ సం॥ జి డబ్ల్యు ఫూట్ & డబ్ల్యు పి బాల్ (ఆంగ్లంలో)

3 ఇంగర్‌సాల్ ఇమ్మార్టల్ ఇన్‌ఫిడల్ (ఆంగ్లంలో) సం॥ రోజర్ ఇ గ్రీలీ ప్రొమిథియస బుక్స్, బఫెలో, న్యూయార్క్ 14215 (యు ఎస్ ఎ)

4 "రోమ్ ఆర్ రీజన్" (ఆంగ్లంలో) ఇంగర్‌సాల్ - పుట 46 పయనీర్ ప్రెస్, జి డబ్ల్యు ఫూట్ అండ్ కంపెనీ, లండను.

స్త్రీ విమోచన కార్యకర్తల వాదన ప్రకారం సమాజంలో స్త్రీల కష్టాలు పుట్టుకతోనే మొదలవుతున్నాయి అది క్రైస్తవమత పరంగా ఎంతవరకు సత్యమో పరిశీలించటం అవశ్య కర్తవ్యం

## స్త్రీ పురుషుల జననం

సృష్టి క్రమము పాత నిబంధనలో ఆదికాండములో వివరింపబడింది మున్ముందుగా దేవుడు పురుషుని సృజించెను "దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను దేవుడైన యెహోవా తూర్పున ఏదేనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను వృక్షములను మొలిపించెను మొదటి నరుని పేరు ఆదాము అప్పుడు ఆదాము సమస్త పశువులకు ఆకాశ పక్షులకు, భూ జంతువులకు పేర్లు పెట్టెను" - (ఆదికాండము 2 7 - 20) ఆదాము సాయంకొరకు పశు పక్ష్యాదులను దేవుడు సృజించెను (ఆది 2 : 18, 19) కాని ఆదామునకు సాటియైన సహాయం లేకపోయెను (ఆది 2 20) ఇక్కడే సృష్టి క్రమము వక్రించినది. మానవ పునరుత్పత్తి క్రమంలో స్త్రీదే పెద్దపాత్ర అందువలననే పురాతన మతాలలో 'అమ్మతల్లి' కి పూజలు జరిగేవి కాని యూదామతం క్రమాన్ని తలక్రిందులు చేసింది

శ్రీ హోబా

సుందరయ్య గ్రంథాలయ హైదరాబాద్
A C No 72732
హైదరాబాద్ 500 044

ఈ సందర్భంగా మరో అంశం గమనించదగినది నరునికి సావాసంగా- ఒంటరితనం పోగొట్టటానికి - జంతువులనూ పక్షులనూ సృష్టిచేశాడు దేవుడు స్త్రీని సృష్టిచేయాలనే ఆలోచన ఆయనకు కలుగలేదు యెహోవా క్రమ బద్ధంగా ఆలోచించలేని వాడయినా కావాలి, లేక స్త్రీ కన్నా జంతువులు ముఖ్యమని ఆయన భావించి ఉండాలి లేక యెహోవా పురుషుడై నందువల్ల ముమ్ముందుగా పురుషుని సృష్టిచేసి ఉండాలి అదీ కాకపోతే ఆయనకు మతిమరపు అయినా కలిగి ఉండవచ్చును ఏదైనా స్త్రీని జంతువుల తర్వాత సృష్టి చేయడంలో యెహోవా స్త్రీకి తక్కువస్థానం సంకల్పించాడని విదితమవుతుంది

కథ అంతటితో ఆగిపోలేదు "అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినపుడు అతని ప్రక్కటెముకలలో ఒకదానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చివేసెను తరువాత దేవుడైన యెహోవా తాను ఆదామునుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అనబడెను (ఆది 2 21 - 23) ఈ కథకు అర్థం ఇలా చెప్పుకోవాలి నరునకు ప్రత్యేక అస్తిత్వం ఉన్నది నారి నరునినుండి పుట్టినది నరునిలో భాగం కనుక నారికి ప్రత్యేక ఉనికి ఉండదు, వ్యక్తిత్వం ఉండటానికి అవకాశం లేదు నరుడు అధికుడు, నారి అల్పురాలు దీనికి సమాధానంగా క్రైస్తవమత ప్రచారకులు ఇలా జవాబు చెప్తున్నారు నరుని తలనుండి కాని పాదములనుండి కాని దేవుడు వారిని సృష్టి చేయలేదు, నరుని ప్రక్కటెముకనుండి ఆమెను నిర్మించాడు అందువలన దేవుడు స్త్రీ పురుషులను సమానస్థులుగా భావించాడు [1] ఇది అసంబద్ధమైన వాదన స్త్రీ పురుషులను వేరువేరుగా దేవుడైన యెహోవా ఎందుకు సృజించలేదో అర్థం కాకుండా ఉంది ఏదో అర్థాలు చెప్పుకుని ఆత్మతృప్తి చెందడం, ఆత్మవంచన చేసుకోవడం ఆరోగ్య కరమైన లక్షణం కాదు

యూదా విజ్ఞాన సర్వస్వంలో "భార్య ఆస్తిగా (పురుషుని) పరిగణింప బడెను" అని వ్రాసి ఉంది. హెబ్రూ పురుషుడు ప్రతిదినమూ భగవంతుని ఇలా ప్రార్థిస్తాడు "నన్ను స్త్రీగా సృష్టిచేయని నీకు నా వందనములు" హెబ్రూ స్త్రీ ఇలా ప్రతిరోజూ ప్రార్థించాలి, "నీ ఇష్టము వచ్చిన విధంగా నన్ను నిర్మించిన ఓ దేవా!" అవమానకరమైన పరిస్థితుల్లో జన్మించిన స్త్రీ సదా దేవునికి కృతజ్ఞత తెలుపుకోవాలి.

## స్త్రీ పురుషుని కొరకే

స్త్రీని సృజించుటలో దేవుడైన యెహోవా ఒక ప్రయోజనాన్ని ఆశించెను. పురుషునికి ఆమె సావాసకత్తె అగుటయే ఆ ప్రయోజనము. "పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునై యున్నాడు గనుక తలమీద ముసుగు వేసికొనకూడదు గాని స్త్రీ పురుషుని మహిమయై యున్నది। ఏల యనగా స్త్రీ పురుషునినుండి కలిగెనే గాని పురుషుడు స్త్రీ నుండి కలుగలేదు। మరియు స్త్రీ పురుషుని కొరకేగాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు. మీలో మీరే యోచించుకొనుడి, స్త్రీ ముసుగు లేనిదై దేవుని ప్రార్థించుట తగునా?" (1 కొరింథీయులకు 11: 7-9, 13- వక్కాణింపు రచయితది)

ఇదే భావన క్రొత్త నిబంధనలో మరొకచోట కన్పడుతున్నది. స్త్రీ ప్రసవించినపుడు ఆమె గడియవచ్చెను గనుక ఆమె వేదన పడును, అయితే శిశువు పుట్టగానే లోకమందు నరుడొకడు పుట్టెనను సంతోషము చేత ఆమె ఆ వేదన మరల జ్ఞాపకము చేసికొనదు. (యోహాను 16: 21 - వక్కాణింపు రచయితది)

## స్త్రీ చేసిన మహా పాపం!

వీధులలో విశాలమైన గోడలమీద ప్రచారకులు వ్రాయించిన సూక్తులు కన్పిస్తాయి "నీ పాపమును పోగొట్టుటకు ఏసు రక్తదానం చేసెను"

నీ పాపమునుండి రక్షింపబడుటకు యేసును ఆశ్రయింపుము ఇలా ఎప్పటి కప్పుడు మానవుని 'నీవు జన్మతః పాపివి' అనే శాపంతో హెచ్చరికలు అడుగడుగునా తారసల్లుతవి ఈ పాపం మనిషికి ఎలా అంటుకుంది? ఇది అతని ప్రారబ్ధమా లేక సంచితమా? ఇది ఏ మనిషీ చేసిన పాపంకాదు ఆదాము హవ్వల పాపం అది దంపతుల పాపం అది తరతరాలుగా యుగయుగాలుగా వారసత్వంగా వస్తున్న పాపం దీనిని తొలగించు కోవాలంటే దేవుడైన యెహోవా కృపాకరం కావాలి అది యేసును ఆశ్రయించటం ద్వారా మాత్రమే లభ్యం కాగలదు

ఆదాము హవ్వలు చేసిన పాపమేమిటి? అందులో, వారిద్దరిలో ప్రధాన నేరస్తులెవరు? "తోట మధ్యనున్న చెట్టు ఫలములను గూర్చి దేవుడు - మీరు చావకుండునట్లు వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో ఆమె (హవ్వ) అనెను" (ఆది 3 3) ఆ ఫలములను తినినను చావు రాదని సర్పము చెప్పగా "స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్య మైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసుకొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడ తినెను అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను" (ఆది 3 6, 7) తిన్నది జ్ఞానఫలం కలిగింది వివేకం అయినా తప్పే దేవుడు ఆదామును ప్రశ్నించగా అందుకు ఆదాము—"నాతో నుండుటకు నీవు నాకిచ్చిన స్త్రీయే ఆ వృక్షఫలములు కొన్ని నాకియ్యగా తింటినవెను' (ఆది 3 12) అది వాస్తవం కావచ్చును కాని దేవుని మహిమన జన్మించిన ఆదాము వివేకం ఏమయినది? నింద హవ్వమీద మోపటం న్యాయమా? ఏదైనా దేవుని దృష్టిలో హవ్వ మూడు తప్పిదాలు చేసింది దేవుని ఆజ్ఞను అతిక్రమించుట, సర్పముయొక్క మోసమునకు తలయొగ్గుట, పురుషుని ప్రలోభ పెట్టుటగా వాటిని పేర్కొనటం జరిగింది దేవుడైన యెహోవా ఆగ్రహోదగ్రుడయినాడు ఆమెకు శాపాలు పెట్టాడు అవి ఇలా ఉన్నాయి - "ఆయన స్త్రీతో నీ ప్రయాసమును, నీ గర్భవేదనను మిగుల హెచ్చించెదను,

వేదనతో పిల్లలను కందువు, ని భర్త యెడల నీకు వాంఛ కలుగును అతడు నిన్ను ఏలునని చెప్పెను" (వక్కాణింపు రచయితది ఆది 3 16)

అంతటితో ఆగలేదు దేవునికోపం ఈ శాపఫలాన్ని ఇంకా తరతరాల వారు అనుభవించాలట! "నన్ను ద్వేషించు వారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించును" (నిర్గమ కాండం 20 5) - హవ్వకు శాపం పెట్టినప్పుడు దేవుడు ఆదామును కూడ శపించెను ఇదే భావం నిర్గమ 34 7, సంఖ్యా కాండము 27 2 - 8 వాక్యాలలోను ద్యోతకమవుతుంది పురుషుని పాపం అతనిని పదితరాలవరకే వెన్నాడుతుంది కాని స్త్రీకి ఇవ్వబడిన శాపం స్త్రీ జాతికి మొత్తానికి వర్తిస్తుంది

## స్త్రీ పురుషుని ఆస్తి

మోషే దేవుని యాజ్ఞలను వివరించి చెప్పెను అవి "నరహత్య చేయకూడదు నీ పొరుగువాని ఇల్లు ఆశింపకూడదు నీ పొరుగువాని భార్యనైనను, అతని దాసునైనను, అతని దాసినైనను, అతని యెద్దునైనను, అతని గాడిదనైనను, నీ పొరుగు వానిదగు దేనినైనను ఆశింపకూడదు అని చెప్పెను" (నిర్గమ 20 , 13 - 17) జాగ్రత్తగా పరిశీలించండి ఇల్లు, పరిచారకులు, పరిచారికలు, ఎద్దులు, గాడిదలతోపాటు భార్యలను పేర్కొనడం జరిగింది అంటే భార్యలు ప్రాణంలేని ఇళ్ళతోను, జీవం ఉన్న పశువులతోను, దాసదాసీజనంతోను సమానమన్నమాట అంటే భార్య భర్తయొక్క వస్తువు లేక ఆస్తి

సమాజంయొక్క తొలిరోజుల్లో కొన్ని శతాబ్దాలు స్త్రీ పురుషుని ఆస్తిగా పేర్కొనబడింది తరువాత కొంతకాలానికి ఆమె అతని బానిస అయింది తరువాత మరికొంతకాలానికి ద్వితీయశ్రేణి పౌరురాలయింది ఇంకా పరిపూర్ణంగా స్త్రీ పురుషుల సమానత్వం సాధింపబడలేదు మోషే కాలానికి ఆమె పురుషుని వస్తువని గ్రహించటం అవసరం

## స్త్రీలకు ఆత్మలున్నవా?

క్రీ శ 585 లో 59 మంది బిషప్పులు - అందరూ పురుషులే - స్త్రీలకు ఆత్మలున్నవా అనే అంశాన్ని తర్కించి వితర్కించి చివరకు ఒక్క వోటు మెజారిటీతో స్త్రీలకు ఆత్మలున్నాయని తేల్చారు 4 రష్యాలో పీటర్ (1682 - 1725) అయ్యేవరకు స్త్రీలను జనాభా లెక్కలలో నమోదు చేసేవారు కాదు అంటే వారు మానవులు కారనే భావం స్పష్టమవుతుంది

## స్త్రీలు అపరిశుద్ధులు

ఒహిష్టు అయిన స్త్రీ ఏడుదినములు కడగా ఉండవలెను ఆమెను ముట్టువారందరు సాయంకాలం వరకు అపవిత్రులగుదురు (లేవీయ కాండము 15 19) "ఒక స్త్రీ కడగా ఉండుకాలమునకు ముందుగా ఆమె రక్తస్రావము ఇంకా అనేక దినములు స్రవించినను ఆమె కడగానుండు కాలమైన తరువాత స్రవించినను, ఆమె అపవిత్రత ఆమె కడగానుండు దినములలో వలెనే ఆ స్రావదినములన్నియు యుండును, ఆమె అపవిత్రురాలు" (లేవీ 15 25) "స్త్రీ గర్భవతియై మగపిల్లను కనిన యెడల ఆమె ఏడుదినములు పురిటాలై యుండవలెను" (లేవీ 12 2) "ఆమె ఆడుబిడ్డను కనినయెడల ఆమె తాను కడగా నుండునప్పటివలె రెండువారములు పురిటాలై యుండవలెను (లేవీ 12 : 5 - వక్కాణింపు రచయితది) ఆమె తన రక్తశుద్ధికొరకు మగపిల్లవానిని కంటే ముప్పది మూడు దినములు ఆడపిల్లను కంటే అరువది ఆరుదినములు కడగా ఉండవలెను (లేవీ 12 : 4, 5) అంటే మగపిల్లవానిని కంటే (7 + 33) నలుబది దినములు, ఆడపిల్లను కంటే (66 + 14 = 80) ఎనుబది దినములు కడగా ఉండవలెను

దీనినే గోరుచుట్టుపై రోకటిపోటుగా అభివర్ణించవచ్చును ఈ అపరిశుద్ధ భావనయే పొరపాటు అంతటితో ఆగక స్త్రీ పురుష విభేదము ఇందులో ప్రవేశపెట్టిరి యాజకులు స్త్రీని ఎంత చిన్నచూపు చూచిందో పరిశుద్ధ గ్రంథం తేటతెల్లమగుతున్నది ఈ ఒక్క అంశం విషయంగానే

# స్త్రీలను గురించిన అభిప్రాయాలు

స్త్రీలను విహ్యాభావంతో చూచేవారు వారిని గురించి పురుషులకు హెచ్చరికలు చేసేవారు స్త్రీలను దొంగలుగా ప్రవర్తించమని దేవుడు ఆజ్ఞాపించెను

"ప్రతి స్త్రీయు తన పొరుగుదానిని తన యింటనుండుదానిని వెండి నగలను, బంగారు నగలను వస్త్రములను ఇమ్మని అడిగి తీసుకొని మీరు వాటిని మీ కుమారులకును మీ కుమార్తెలకును ధరింపచేసి ఐగుప్తీయులను దోచుకొందురనెను" (నిర్గమ 3 22)

"స్త్రీకి పుట్టినవాడు ఆయన దృష్టికి ఎట్లు శుద్ధుడు కాగలడు?" (యోబు 25 4) గుణవతియైన భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యము కంటే అమూల్యమయినది" (సామెత 31 10)

"చాలునని పలుకనివి నాలుగు కలవు అవేవనగా పాతాళం, కననిగర్భం, నీరుచాలును అనని భూమి, చాలును అనని అగ్ని" (సామెత 30 16)

"(భూమి) మోయలేనివి నాలుగు కలవు అవేవనగా రాజరికమునకు వచ్చిన దాసుడు, కడుపునిండ అన్నము కలిగిన మూర్ఖుడు, కంటకురాలై యుండి పెండ్లియైన స్త్రీ, యజమానురాలికి హక్కుదారురాలైన దాసి (సామెత 30 21 - 23)

మరణముకంటెను ఎక్కువ దుఃఖము కలిగించునది ఒకటి నాకు కనబడెను, అది వలల వంటిదై, ఉరులవంటి మనస్సును బంధకములవంటి చేతులును కలిగిన స్త్రీ, దేవుని దృష్టికి మంచివారైనవారు దానిని తప్పించుకుందురు గాని పాపాత్ములు దానివలన పట్టుబడుదురు " (ప్రసంగి 7 26)

"అయితే నేను తరచి చూచినను నాకు కనవడనిది ఒకటి యున్నది అదేదనగా వెయ్యిమంది పురుషులలో నేనొకనిని చూచితిని గాని అంత

మంది స్త్రీలలో ఒకతెను చూడలేదు" (ప్రసంగి 7 28) భర్తపై తన ప్రభావం చూపబోయిన యెజెబెలును దేవుడు శిక్షించెను. (I రాజులు 21 23) కుక్కలు యెజెబెలు మాంసమును తినును (II రాజులు 9 - 36) ఇది స్త్రీ జాతికి బెదిరింపు డెలీలాకథ సారాంశం స్త్రీలను నమ్మవద్దని (న్యాయాధిపతులు 16 1 - 31)

## ఏసుక్రీస్తు దృష్టిలో మహిళ

పాత నిబంధనలో ఇలా ఉంటే క్రొత్తనిబంధన ఇంతకన్న మెరుగేమీ కాదు అందులో ముఖ్యంగా స్త్రీలయెడ ఏసు ప్రవర్తన గమనార్హం ఏసు బ్రహ్మచారి, స్త్రీలకు దూరంగా ఉండదలచేవాడు అతడు ఇలా అన్నాడు "ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసిన వాడగును" (మత్తయి 5 28)

"నీ కుడికన్ను నిన్ను అభ్యంతర పరచిన యెడల దానిపెరికి నీ యొద్దనుండి పారవేయుము" (మత్తయి 5 29)

కానా అను ఊరిలో ఒక వివాహం జరిగెను ఏసు తల్లి అక్కడ ఉండెను ఏసు అతని శిష్యులు అచటికి ఆహ్వానింపబడిరి ద్రాక్షారసమయిపోయినదని ఏసు తల్లి చెప్పగా అతడు "అమ్మా, నాతో నీకేమి (పని) నా సమయమింకను రాలేదనెను" (యోహాను 2 4) ఇంగ్లీషు పాఠాన్ని (బైబిలు సొసైటీవారు ప్రచురించిన బైబిలులోనిదే) తెనిగిస్తే "ఓ మహిళా నాతో నీకేమిపని?" అని అర్థం వస్తుంది

దీనినిబట్టి ఏసుకు స్త్రీలంటే విముఖత ఉన్నట్లు విశదమవుతుంది

స్త్రీలయెడ ఏసుయొక్క పరుష సంభాషణకు మరి కొన్ని ఉదాహరణలు —

"ఆయన తల్లియు సహోదరులును ఆయన యొద్దకు వచ్చి, జనులు గుంపులుగా ఉండుటచేత ఆయన దగ్గరకు రాలేకపోయిరి" ఈ విషయం

ఏసుకు తెలియజేయుబడెను అంత "దేవుని వాక్యం విని, దాని ప్రకారం జరిగించువారే నా తల్లియు నా సహోదరులునని వారితో చెప్పెను" (లూకా 8 19 - 21)

ఈ సంఘటననే మత్తయి మరియొకరీతిలో చెప్పెను "నా తల్లి ఎవరు? నా సహోదరులెవరు? అనిచెప్ప తన శిష్యులవైపు చెయ్యిచాపి - ఇదిగో నా తల్లియు, నా సహోదరులును, పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియుననెను" (మత్తయి 12 46 - 50)

సర్వసంగపరిత్యాగంచేసిన ఏసు సహోదరులను విస్మరించవచ్చును కాని జన్మనిచ్చిన తల్లిని నిర్లక్ష్యంగా మాట్లాడి, నిరసించి పరలోకమందున్న తండ్రిని పొగడుట అనుచితం కాదా?

కనాను స్త్రీ యొకతె ఏసువద్దకు వచ్చి తనకుమార్తెకు పట్టిన దయ్యమును వదిలింపుమనెను తరువాత ఆమె ఏసును ప్రార్థించెను "పిల్లల రొట్టెతీసి కుక్కపిల్లలకు వేయుట యుక్తముకాదని ఏసు చెప్పెను" (మత్తయి 15 22 - 28) ఇశ్రాయేలు ఇంటివారు చిన్నపిల్లలని తదితరులు కుక్కలని ఏసు అన్నాడని తలిస్తే అది ఏసు వ్యక్తిత్వానికి భంగకరం అలా కాక కనాను స్త్రీని కుక్కతో పోల్చినాడని భావిస్తే స్త్రీలపై అతనికి ఉన్న సద్భావం తేటతెల్లమవుతుంది ఏదైనా స్త్రీ పట్ల అలాంటి దుష్ట అవమానాలను పరుషవచనాలను పలకడం అనుచితం

## పౌలు భావాలు

క్రైస్తవ మతస్థాపకునిగా పౌలును అభివర్ణించారు చరిత్రకారులు అతడు ఏసుకన్న రెండాకులు ఎక్కువ చదివెను గురువును మించిపోయెను స్త్రీలయెడ ద్వేషాన్ని వెడలగ్రక్కెను ఆధునికుల దృష్టిలో ఇతడు స్త్రీ జాతికి శత్రువు స్త్రీలు అనుసరించవలసిన ప్రవర్తన సూత్రాలను అతడు యిలా పేర్కొన్నాడు -

"ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తుఅనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను" (1 కొరింథీయులకు 11 4) ఎందుకు చర్చిలో ఆమె ముసుగు వేసుకొనవలెనో ఆయన వివరించినాడు" పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునై యున్నాడు గనుక తలమీద ముసుగు వేసికొనగూడదు గాని స్త్రీ పురుషుని మహిమయై యున్నది ఏలయనగా స్త్రీ పురుషునినుండి కలిగెనే గాని పురుషుడు స్త్రీ నుండి కలుగలేదు మరియు స్త్రీ పురుషునికొరకేగాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు" (1 కొరింథీ 11 , 7 - 11)

చర్చిలలోని సమావేశములను గురించి చెప్తూ "స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను వారు లోబడి యుండవలసినదేగాని మాటలాడుటకు వారికి సెలవు లేదు ఈలాగు ధర్మశాస్త్రము చెప్పుచున్నది ఇంట తమ భర్తల నడుగవలెను, సంఘంలో స్త్రీ మాట్లాడుట అవమానం (వక్కాణింపు రచయితది. (1 కొరింథీ 14 34, 35) ఇంతచెప్పినా పౌలు తృప్తిపడలేదు "మరియు స్త్రీలును అణుకువయు స్వస్థబుద్ధియు గలవారై యుండి, తగుమాత్రపు వస్త్రములచేతనేగాని జడలతోనైనను, బంగారముతోనైనను, ముత్యములతో నైనను, మిగుల వెలగల వస్త్రములతోనైనను అలంకరించుకొనక, దైవభక్తిగలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్టుగా సత్క్రియలచేత తమ్మును అలంకరించుకొనవలెను స్త్రీలు మౌనముగా ఉండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను స్త్రీ మౌనముగా ఉండవలసినదేగాని, ఉపదేశించుటకైనను పురుషునిమీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరి కారా? మరియు ఆదాము మోసపరచబడలేదు కాని స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను అయినను వారు స్వస్థబుద్ధికలిగి విశ్వాస ప్రేమ పరిశుద్ధతలయందు నిలుకడగా ఉండినయెడల శిశు ప్రసూతి ద్వారా

ఆమె రక్షింపబడును " (1 తిమోతి 2 9 - 15) ఇంతగా చెప్పినా స్త్రీ అర్థం చేసుకోదేమోనని భయపడ్డాడేమో పౌలు ఇలా బండగా, మొద్దుగా చెప్పాడు -

"స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి। । క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు। సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలు కూడ ప్రతివిషయములోను తమ పురుషులకు లోబడవలెను । (ఎఫెసీయులకు 5 22-24 వక్కాణింపు రచయితది )

## మతగురువుల సూక్తులు :-

టెర్ట్యూలియన్ (కార్తేజిలోని మతశాస్త్రజ్ఞుడు 160 - 230) ఇలా అన్నాడు

"ఓ మహిళా! నీవుమానవాళిని నాశనంచేశావు దానినిమరచిపోవాలంటే నీవు పశ్చాత్తాపం పొందాలి అందుకు చిహ్నంగా అశ్రుధారలు కారుస్తూ విషాదం గుండెనిండా నింపుకొని చినిగిన దుస్తులతో నడయాడుము నీవు నరకద్వారానివి [5] "

"ఓ నారీ! సైతాను సరాసరి ఎదుర్కొనలేని మనిషిని (ఆదామును) నీవు పక్కదారి పట్టించావు నీ తప్పిదాన్ని సరిదిద్దటానికే మనుష్య కుమారుడు చనిపోవలసి వచ్చింది ప్రభువుయొక్క తీర్పు నీ లైంగిక జాతిమీద (స్త్రీలందరిమీద) ఈనాటికీ నిలిచియున్నది న్యాయస్థానం ముందు నీవు అనివార్యంగా ముద్దాయిగా నిలుచొని యున్నావు " ఆర్య ఆమ్బ్రోజు వాక్యాలు ఇంకా స్పష్టంగా ఉన్నాయి -

"పాపమునకు ఆదామును చేరువచేసింది హవ్వమాత్రమే హవ్వను ఆదాము పాపము చేయమనలేదు అందుకే ఎవరిచేత స్త్రీ పాపము చేయించిందో అతనిని (పురుషుని) ఆమె ప్రభువుగా యజమానిగా స్వీకరించటం న్యాయమూ, యుక్తియుక్తమూ కూడాను."[6]

యోహాను క్రిసోస్టమ్ (కాన్‌స్టాంటినోపులు 347 - 407) వాక్యం మరీ ఘోరం

"అన్ని క్రూరమృగాలలోను స్త్రీని మించిన ప్రమాదకారి మరి ఇక లేదు "[7]

ఆర్యక్రిసోస్టిమ్ అభిప్రాయం ప్రకారం "స్త్రీ అవసరమైన దుష్టత్వం, వాంఛనీయమైన విషాదకారణం, ప్రాణాంతకమైన ఆకర్షణ, అలంకరింప బడిన దుర్మార్గ ప్రవృత్తి "[8]

ఆర్యగ్రెగరి థౌమాటుర్‌గస్ దృష్టిలో "ఒక పవిత్రుడైన పురుషుడు దొరకవచ్చును కాని పవిత్రురాలైన స్త్రీ దొరకనే దొరకదు "[9]

ప్రథమ క్రైస్తవ సన్యాసి ఆన్‌థొనీ ఇలా సెలవిచ్చాడు తోటి సన్యాసులకు, "స్త్రీని చూచినపుడు మానవిని చూస్తున్నట్లు గాక సైతానును చూస్తున్నట్లు భావించుడి ఆమె పలుకు సర్పపు బుసలాంటిది "[10]

ఆర్యథామస్ అక్వినాస్ నాటికి కొంత ఔదార్యం చూపారు స్త్రీ యెడ ఆమెను అపరిపూర్ణ వ్యక్తిగా, లోపాలున్న పురుషప్రతిరూపంగా చిత్రించారు క్రీశ 578 నాటికి దైవ నైవేద్యాన్ని ఆమె వట్టిచేతులతో స్వీకరించరాదని ఆమెపై ఆంక్షలు పెట్టారు రక్తస్రావమువలన ఆమె బహిష్టు సమయంలో ఉన్నపుడు ఆమె దైవప్రసాదానికి నోచుకోదట ఆమెయొక్క సహజమైన క్రూరత్వాన్ని పారద్రోలటానికి ఆమెను చర్చిలో కీర్తనలను పాడనీయలేదు కీచుగొంతుతో పాడటానికి పురుషనపుంసకులను తయారు చేసారు స్త్రీలను యాజకత్వంలోనికి రానీయలేదు 10 వ శతాబ్దం వరకు స్త్రీలు పురుషులతోపాటు కలసి, ఇంగ్లండులో, భోజనం చేయ వీలు పడలేదు ఎనిమిదవ హెబ్రీ శాసనం ప్రకారం వారు తక్కువస్థాయి జీవులు కనుక బైబిలును చదవరాదట[11] ప్రొటెస్టెంటులు సనాతన శాఖవారికి తీసిపోలేదు ప్రొటెస్టెంటు మతాన్ని స్థాపించిన మార్టిన్ లూథర్ పోప్‌కు ఎదురు తిరిగా డేగాని బైబిలును కాదనలేదు బైబిలులోని ప్రతి అక్షరాన్ని

విలువగా భావించాడు అందువలన స్త్రీలకు బాధలు ఎక్కువయినాయి ప్రొటెస్టెంటు శాఖలోని తీవ్రవాదులయిన పవిత్ర జీవులశాఖ (Puritans) మరీ విడ్డూరంగా ప్రవర్తించింది లూథర్ సహచరుడైన ఫిలిప్ మెలన్క్తాన్ ఎంత ఉదారంగా సెలవిచ్చాడో గమనించండి "స్త్రీ పిల్లలను కంటూ బలహీన పడినా పరవాలేదు పిల్లలను కంటూ (ఆమెను) చనిపోనివ్వండి"[12] స్త్రీలు పిల్లలను కనటానికే ఉన్నారని జాన్ కాల్విన్ అంటాడు స్త్రీలకు రాజకీయ సమానత్వం అక్కరలేదన్నాడు స్త్రీలకు వ్యతిరేకంగా జాన్ నాక్స్ పుస్తకం రాశాడు ఇంగ్లండులో 1661 లో చర్చికి వచ్చే ప్రతి స్త్రీ తలపై ముసుగు వేసుకొని రావాలని శాసనం వచ్చింది అది ఆనాటికి ప్రొటెస్టెంటు దేశమని మరచిపోరాదు 1867 లో న్యూయార్కులో ఆరోగ్యకేంద్రంలో తలలపై ముసుగులు లేవనే నెపంతో వైద్యాన్ని స్త్రీలకు అందివ్వ నిరాకరించారు[13]

ఇక సారస్వతాన్ని పరిశీలిద్దాం

భర్త అవమానాలను అన్యాయాలను స్త్రీ మౌనంగా సహించాలని రూసో హెచ్చరించాడు స్త్రీ పురుషుని ప్రతిరూపమని భావప్రకటన చేశాడు జాన్‌వెబ్‌స్టరు స్త్రీ జంతువని, అందులోనూ ఉన్నతశ్రేణి జంతువు కాదని బర్క్ 'అమూల్య' అభిప్రాయాన్ని వెలువరించాడు స్త్రీ పురుషునికి లొంగి ఉండుట దైవశాసనమన్నాడు మిల్టన్ కవి లార్డ్‌టెన్నిసన్ కవి వరేణ్యుని దృష్టిలో స్త్రీ పురుషునికొరకు సృజింపబడినదట ఒక జర్మను సామెత ఇలాంటి భావాలను కుదించి చెప్పింది "స్త్రీ రూపం దేవదూతది, హృదయం సర్పానిది, మనస్సు గార్ధభానిది"[14] ఇలా రాసుకుంటే పోతే దస్త్రాలు దస్త్రాల కాగితాలు చాలవు మచ్చుకివి చాలును క్రైస్తవ మతగురువుల, మతాచార్యుల, ప్రచారకుల, కవి పుంగవుల భావాలు తెలుసుకోవటానికి

## స్త్రీలు దుర్మార్గులు; పాపాన్ని ప్రోత్సహించువారు

ఇతర దేవతలను పూజించువారిని వ్యభిచారం చేయు స్త్రీలతో పోల్చారు -

"వేరొక దేవునికి నమస్కారం చేయవద్దు ఆ దేశపు నివాసులతో నిబంధన చేసుకొనకుండ జాగ్రత్త పడుము వారు ఇతరుల దేవతలతో వ్యభిచరించి " (నిర్గమ 34 14 - 16)

యెరూషలేము నగరవాసులు ఇతర దేవతలను కొలిచినారట ఆ నగరాన్ని వ్యభిచరించే స్త్రీతో పోల్చి, వర్ణించి దేవుడైన యెహోవా ఆ నగర వాసులను తిట్టెను (యెహెజ్కేలు 16 3, 16 7 - 43)

దావీదు కీర్తనలో ఇలా ఉంది -

"నేను పాపములో పుట్టినవాడను పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను " (కీర్తన 51 5 వక్కాణింపు రచయితది) తను పాపమైనచో తల్లిని నిందించుట ఏమి ధర్మం? అంటే ఎలాగో అలాగు స్త్రీని నిందించటమే వారి కర్తవ్యం

## బానిసత్వం

స్త్రీలకు వ్యక్తిత్వం లేదు వారి ఇష్టాఇష్టాలతో పనిలేదు స్త్రీలు నాలుగు విధాలుగా బానిసలగుదురు యుద్ధములో శత్రుపురుషులకు దొరికినవారు "పురుష సంయోగం ఎరుగని ప్రతి ఆడపిల్లను మీ నిమిత్తము బ్రతుకనియుడి (సంఖ్యాకాండము 31 18) యుద్ధములో దొరికిన "స్త్రీలను చిన్నవారిని, పశువులను, ఆ పురములో నున్నది యావత్తును, దానికొల్ల సొమ్మంతటిని నీవు తీసికొనవచ్చును "(ద్వితీయోపదేశకాండము 20 14-17) "నీవు నీ శత్రువులతో యుద్ధము చేయుటకు పోవునప్పుడు నీ దేవుడైన యెహోవా నీ చేతికి వారిని అప్పగించిన తరువాత వారిని చెరపట్టి ఆ చెరపట్టబడిన వారిలో రూపవతియైన దానిని చూచి ఆమెను మోహించి ఆమెను పెండ్లి చేసుకొన మనస్సయి నీ యింట ఆమెను చేర్చుకొనిన తరువాత తరువాత నీవు ఆమెయొద్దకు పోయి ఆమెను పెండ్లి చేసికొనవచ్చును ఆమె నీకు భార్యయగును. । నీవు ఆమెవలన సంతుష్టి నొందనియెడల

ఆమె మనస్సు వచ్చినచోటికి ఆమెను సాగనంపవలెను " (ద్వితీయో 21 10 - 14) బంది అయిన ఆమెకు ఇష్టమో అయిష్టమో కనుగొన వలసిన పనిలేదు ఆమెఅతనిని మోహింపనవసరంలేదు ఆమె సంతుష్టి ప్రసక్తిలేదు అంతా ఏకపక్షంగా పురుషపరంగానే నడుస్తుంది కథ

తండ్రి తన కుమార్తెను దాసిగా అమ్మవచ్చును "ఒకడు తన కుమార్తెను దాసిగా అమ్మినయెడల దాసులైన పురుషులు వెళ్ళిపోవునట్లు అది వెళ్ళిపోగూడదు ' (నిర్గమ 21 7)

ఆమెభర్త ఆమెను దాసిగా తన రుణదాతలకు అమ్మవచ్చును " నా అప్పుల వారిలో ఎవరికి మిమ్ములను అమ్మివేసితిని?" (యెషయా 50 1)

దానిని ప్రధానము చేసికొనిన దృష్టికి అది యిష్టురాలు కానియెడల అది విడిపింప బడునట్లు అవకాశము నియ్యవలెను, దానిని వంచించినందున అన్యజనులకు దానిని అమ్ముటకు వానికి అధికారము లేదు " (నిర్గమ 21 8)

బానిసత్వమును గురించిన న్యాయవిధులు ఇలా ఉన్నాయి

"నీవు హెబ్రీయుడైన దాసుని కొనిన యెడల వాడు ఆరుసంవత్సరముల దాసుడై యుండి యేడవ సంవత్సరమున ఏమియు ఇయ్యకయే నిన్ను విడిచి స్వతంత్రుడగును " (నిర్గమ 21 2)

"వాని యజమానుడు వానికి భార్యనిచ్చిన తరువాత ఆమె వాని వలన కుమారులనైనను కుమార్తెలనైనను కనినయెడల ఆ భార్యయు ఆమె పిల్లలును ఆమె యజమాని సొత్తగుదురు కాని వాడు ఒంటిగానే పోవలెను " (నిర్గమ 21 4)

పురుషునికి ఆరుసంవత్సరములకు విముక్తి స్త్రీకి దాస్యంనుండి విముక్తి లేనేలేదు ఇది క్రైస్తవం స్త్రీకి (తొలినాటి క్రైస్తవం) ప్రసాదించిన వరం!

# స్త్రీయొక్క ప్రతిపత్తి

ఒక స్త్రీ బాల్యమున తనతండ్రి ఇంటనుండి ఒట్టువేసికొనినను లేక మొ్రొక్కుబడి చేసినను ఆమెతండ్రి ఆక్షేపించినచో ఆ ఒట్టు చెల్లనక్కర లేదు మొ్రొక్కుబడి చెల్లింపనవసరంలేదు (సంఖ్యా కాండము 30 3 4) అంటే దేవునికి మొ్రొక్కుబడి చెల్లించుటకు కూడ ఆమెకు హక్కులేదు అట్లే వివాహమైన తదుపరి తండ్రి స్థానంలో భర్త నిలుచును భర్త ఆక్షేపించిన మొ్రొక్కుబడి చెల్లదు ఆతడు తెలిసికొని అతడు ఊరకుండిన పక్షములో మాత్రమే చెల్లుబాటగును (సంఖ్యా 30 7 - 16)

కుమార్తెను బలియిచ్చుటకు తండ్రికి హక్కుకలదు దేవుడైన యెహోవాకు తను ఇచ్చిన వాగ్దానమును నెరవేర్చుకొనుటకై యెఫ్తా తన కుమార్తెను దహనబలి ఇచ్చెను (న్యాయాధిపతులు 11 30 - 32, 11 34 - 39)

ఒకడు తన ఉపపత్నితో వచ్చి గిబియా అను ప్రదేశములో ఒకని యింట బసచేసెను అంత ఆ పట్టణవాసులు ఆ ఆగంతకునితో కాముక క్రీడ జరపదలచి ఆ గృహస్థు ఇంటికి రాగా ఆతడు అలాంటి పనిచేయ వద్దని బ్రతిమాలి అతిథి ఉపపత్నిని, తన కుమార్తెను నీచపర్చుకోమని అభ్యర్ధించెను (న్యాయాధిపతులు 19 1 - 24) తండ్రికి ఎంత హక్కున్నదో గమనించుడు తన కుమార్తెను చెరచుటకు ఇతరులకు ఆమెను ఇచ్చుటకు హక్కుకలదు

ఈ కథలోని అతిథి తన ఉపపత్నిని ఇంటిమీదకు వచ్చిన జనం యొక్క కామానికి ఆమెను బలిచేసెను "వారు ఆమెను కూడి ఉదయం వరకు ఆ రాత్రి అంతయు ఆమెను చెరుపుచుండిరి ' (న్యాయాధిపతులు 19 25) తరువాత అతడు తన ఉపపత్నిని కత్తితోనరికెను (న్యాయాధి పతులు 19 26 - 30)

ఉపపత్నులపై పురుషునికి కల అధికారం ఈ గాధవలన తెలియు చున్నది బోయజురూత్‌ను కొనుగోలు చేసెను (రూతు 4 · 10) తండ్రి తన కుమార్తెను తన దాసునకు ఇవ్వవచ్చెను "అట్లు పేషాను తన కుమార్తెను దాసుడైన యర్హాకు ఇచ్చెను అది అతనికి అత్తయిని కనెను।" (1 దినవృంత్తాంతములు 2 34, 35) చూడండి తండ్రికి తన కుమార్తెపై ఎంతటి సర్వం సహాధికారములున్నవో।

ఇదంతా చదివితే ఏమితోస్తుంది స్త్రీని ప్రాణముకల వస్తువుగా చూస్తున్నారని తేలుతుంది పాత క్రొత్త నిబంధనలను నలుబదిమంది క్రీ పూ 1500 సం॥ నుండి క్రీ శ 96 వరకు సుమారు పదునారువందల సంవత్సరాలు రాసిరి రచయితలు వివిధ ఉద్యోగులు వీరిలో కొందరు రాజులు, యాజకులు, న్యాయాధిపతులు, గొఱ్ఱెల కాపరులు, జాలరులు, గాయకులు, ప్రవక్తలు, బోధకులు, వైద్యులు, ధనవంతులు, బీదలు, డేరాలు కుట్టువారునైయుండిరి [15] ఆచారములు మారి యుంటవి కాని ఒక ఆచారము మారలేదు అది స్త్రీల అణచివేత స్త్రీలను చిన్నచూపు చూడటం స్త్రీలను నరకద్వారాలుగా వర్ణించి భయపడటం ఈ నాటికీ వారిని అవమానించటం

భారత రాజ్యాంగం 1950 లో అమలులోకి వచ్చింది స్త్రీ పురుషవివక్ష నిషేధింపబడినది కాని స్త్రీలను అన్యాయంచేసే, వివక్షగా చూసేశాసనాలుఇంకా అమలులో ఉన్నాయి క్రైస్తవస్త్రీలు ఎందరో విద్యావంతులయినారు పెద్ద పెద్దచదువులు చదివారు,ఉన్నతోన్నత ఉద్యోగాలను చేస్తున్నారనేవిషయం గమనార్హం అధిక వేతనాలను సంపాదించుకొంటున్నారు కాని పురుషుని పెత్తనాన్ని అధికారాన్ని కాదనటంలేదు దేశంలోని తదితర వాతావరణమూ అలాగే వుంది హిందూమత, మహమ్మదీయమత ధర్మశాస్త్రాలూ, వాటి ప్రాతిపదికపై ఏర్పడిన శాసనాలు క్రైస్తవ బోధనలకు ఆచారాలకు భిన్నంగా లేవు ప్రతి మతమూ స్త్రీని అణచివేసింది ఆమె హక్కులను

కాలరాచింది కనుక భారతదేశ వాతావరణం క్రైస్తవ స్త్రీలకు చేయూతను ఇవ్వలేదు 'ఎప్పటికయినా మంచి మార్పు రాకపోతుందా' అని ఆశించటం పొరపాటు కాదు, ఆశ్చర్యం అంతకన్నా కాదు

## 2 వ అధ్యాయం : రిఫరెన్సులు


1 అవతారమూర్తి ' బిషప్ పుష్పనాథం పుట 3 ఇండియన్ క్రిస్టియన్ కుసేడ్ ఇండియా (విజయవాడ)

2 'ఉమెన్ అండ్ విధియిజం' మాడలిన్ ముర్రే ఓహెయిరీ (పుట 4) (ఆంగ్లంలో) అమెరికన్ ఎథియిస్టుప్రెస్ పోస్టు బాక్స్ 2117 ఆస్టిన్ టి ఎక్స్ 78768 (యు ఎస్ ఎ)

3 ,, పుటలు 4, 5

4 'ఉమెన్ ఇన్ పాస్ట్, ప్రెజంట్ అండ్ ఫ్యూచర్' ఆగస్ట్ బెబెల్

5 ,,

6 'ఉమెన్ అండ్ ఎథియిజం'

7 ,,

8 'ఉమెన్ అండ్ క్రిస్టియానిటీ' ఛాప్‌మన్ కోహెన్

9 ,,

10. 'ఉమెన్ అండ్ ఎథియిజం'

11 ,,

12 ,, పుట 16

13 ,, పుట 16

14 ,, పుట 17

15 'అవతారమూర్తి' పుట 352

# 3 సెక్స్

మానవ జీవితంలో సెక్స్ ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తున్నది మానవునికి జంతువారసత్వం ఉంది కాగా అతడు బుద్ధిజీవి కనుక జంతు వారసత్వంగా వచ్చిన సహజాతాలు, వాసనలూ అతనికి ఉంటాయి తన ప్రత్యేకతయైన మేధోసంబంధమైన ఆనందంకోసం అన్వేషణా ఉంటుంది అయితే శరీర ధర్మమైన సెక్సును నిరాదరించ వీలులేదు ఆకలి, నిద్ర, సెక్సుపరమైన సంభోగం మానవజీవికి శరీర ధర్మాలు. వాటిని త్రోసిరాజని మానవజీవి సుసంపన్నమైన జీవితాన్ని గడపలేడు ఈ పచ్చి నిజాన్ని అంగీకరించని వారు తమ జీవితాలను దుఃఖ భూయిష్టం చేసుకుంటారు

స్త్రీ పురుషులు కలిసి మానవజాతిగా పరిగణింపబడుతున్నారు స్త్రీ, పురుషుడు ఇద్దరు కలసి ఒక జంట అవుతారు ఆ జంట జీవితంలోనే సుఖమూ, సంతోషమూ ఇమిడి ఉన్నాయి అయితే కలసి జీవించటంలో ఇష్టాయిష్టాలు చోటుచేసుకుంటాయి ఇద్దరికీ యిష్టమైతేనే ఆ జంట జీవితం సుఖప్రదం అవుతుంది వారి దాంపత్య జీవితం ఇరువురి సమ్మతిపైన ఆధారపడి ఇరువురికీ సంతుష్టిని ఇవ్వాలి అలాకాక అది ఏకపక్షమయి బలవంతంపైన, హింసాదౌర్జన్యాలపైన నిర్మింపబడితే అది వారిరువురిలో ఏ ఒకరికో మాత్రం సంతృప్తిని ఇవ్వగలుగుతుంది ఆమాటకువస్తే

ఆ ఒక్కరి తృప్తి కూడా దోషభూయిష్ఠమూ, అసంపూర్ణమూ అవుతుంది క్రైస్తవమత ఆవిర్భావానికి ముందున్న సమాజాలను పరికిస్తే ఆనాడు ప్రజలకు సెక్సును గురించి - ఏవో కొన్ని పొరపాట్లు తప్ప - దురభిప్రాయం లేనట్లు తెలుతుంది

భారతదేశంలో రుగ్వేదకాలపు రుషులు సెక్సును పరిహసించలేదు, పరిహరించలేదు ఆనందముగా జీవితం గడిపారు ఆనాటి ప్రజలు ఉన్న అవకాశాలతో అలాగే గ్రీకు, రోమను నాగరికతలలో సెక్సుపై వివ్యాభావం లేదు చివరకు యూదా మతంలో కూడా సెక్సును ఎబ్బెట్టుగా చూడలేదు

లైంగిక సాన్నిహిత్యం కోసం, లైంగిక తృప్తి కోసం ఆరాటపడటం స్త్రీ పురుషులిద్దరికీ సామాన్యంగా ఉండే లక్షణం స్త్రీకిమాత్రమే కామతృష్ణ ఉంటుందనుకోవటం పొరపాటు అలాగే పురుషునికి ఒక్కనికే కామ సంకల్పం ఉంటుందనుకోవటం భ్రమ ఇద్దరూ మానవజాతికి చెందిన వారే ఇరువురికీ కామభావనలు ఉంటాయి కనుక సెక్సు అనుభవాన్ని ఇద్దరూ ఆశిస్తారు ఈ అంశాలను విస్మరిస్తే మానవ స్వభావాన్ని అందులో ముఖ్యంగా స్త్రీ స్వభావాన్ని అవకళింపు చేసుకోలేదన్న మాట ఇదంతా ఆధునిక విజ్ఞానం మనకు అందించిన సమాచార ఫలితమైన జ్ఞానం

నాగరికత పెరిగినకొలదీ సెక్సు అనుభవాన్ని పొందే రీతులపై కొంత అదుపు ఏర్పడింది స్వైరవిహారం మానవులకు తృప్తిని ఇవ్వదనే అంశాన్ని గ్రహించటం జరిగింది నియమాలూ, నిబంధనలూ సమాజంలో ఏర్పడ్డాయి శాశ్వత బంధము కొరకు తాపత్రయం హెచ్చింది శాశ్వతమంటే తాత్కాలికం కానిది అని అర్థం చెప్పుకోవాలి

బంధంలో ఉన్న స్త్రీ పురుషుల స్వేచ్ఛపై అదుపు, నియంత్రణ, పరిమితులుంటాయని గ్రహించటం కష్టంకాదు మరింత సుఖ కోసం ఇతోధికమైన ఆనందాన్ని ఆశించి కొద్దిపాటి స్థాయిలో స్వేచ్ఛను కోల్పోవ

టానికి మానవవ్యక్తులు ఉద్యుక్తులవుతారు అలాంటి పరిస్థితిలో వివాహ వ్యవస్థ ఉద్భవించింది దాంపత్య సంబంధంలో ఎవరిది పై చేయి అయితే వారు తమకు అనుకూలంగా నియమాలను ఏర్పరుస్తారు విధినిషేధాలను నెలకొల్పుతారు వివాహ వ్యవస్థ రూపొందేనాటికి పురుషుడు పెత్తందారీ తనాన్ని స్వీకరించాడు స్త్రీకి ఎలాంటి సెక్సు జీవితం అవసరమో, ఎలాంటి సెక్సు అనుభవాన్ని ఆమె కోరవచ్చునో, ఎవరితో ఆమె సెక్సు పరంగా సంభోగం చేయవచ్చునో, ఈ సందర్భంగా ఆమె ఎవరి అదుపాజ్ఞలలో ఉండాలో వీటినన్నింటినీ పురుషుడు నిర్ణయించాడు ఆమెను సంప్రతించ లేదు ఆమె ఇష్టాఇష్టాల ప్రసక్తి అతనికి అనవసరం అతడు పెత్తందారు అతని మాటకు తిరుగులేదు శాసించదలచాడు, శాసించాడు విధేయురాలుగా అణగి మణగి ఉండి స్త్రీ అతని ఆజ్ఞలను శిరసావహించవలసినదే అలా అతని ఆధిపత్యాన్ని అంగీకరించి దాసోహమన్న స్త్రీని పొగిడాడు 'పతివ్రత' అనే బిరుదు ఇచ్చాడు 'గుణవంతురాలు' అని నామకరణం చేశాడు ఈ భావాలను ఆమె తన నరనరాన జీర్ణింపచేసుకునేటట్లు ఆమెకు బోధచేశాడు అందుకై ధర్మశాస్త్రాలను రూపొందించాడు వాటిని ఆమె తలపై రుద్దాడు అవి ఉత్కృష్టమయినవని ఆమెచేత నమ్మించాడు ఆమె మెదడులో తనకు అనుకూలమైన 'ధర్మబద్ధమైన' భావాలను ప్రవేశపెట్టాడు దాంతో అతనికంటె ఎక్కువగా ఆమె వాటిని అంటిపెట్టుకొని ఉండటం సంభవించింది ఆమె పూర్వాచార పరాయణురాలయింది ఆమె వలననే 'ధర్మం రక్షింప బడుతుందని పురుషుడు మరల పొగిడాడు నిజమేనని నమ్మిన స్త్రీ మరింత కట్టుదిట్టంగా తనచుట్టూ బంధాలను బిగించుకుంది ఈ స్థితిని చూచి ఎంతో సంతోషించాడు పురుషుడు తనుమాత్రం విశృంఖల ప్రవర్తన సాగిస్తున్నాడు ఇదే 'పతివ్రతా ధర్మం' అనుకొన్న స్త్రీ సహించి ఊరుకున్నది, ఇష్టపూర్వకంగా బలపరుస్తోంది కూడా అంతటితో ఆగితే గొప్పేమిటి? తనే పురుషుని తృప్తికోసం స్త్రీలను సమకూర్చింది వ్యభిచారిణుల ఇండ్లకు అతనిని సగౌరవంగా తీసుకొనివెళ్ళింది బహు భార్యాత్వాన్ని ఆమోదించింది. సపత్నులను సహించింది భర్త ఉప

పత్నులను ఉంచుకుంటే ఉపేక్షించింది ఈనాడు స్త్రీ తన వ్యక్తిత్వాన్ని స్థిరపరచుకోదలిస్తే, తన కోరికలను వెల్లడిస్తే, తన ఆసక్తులను బహిర్గతం చేస్తే ముక్కుమీద వేలేసుకుంటున్నారు మతస్తులు. 'ధర్మ' క్షయం అవుతున్నదని గగ్గోలు పెడ్తున్నారు అసలు విషయం తమ ఆధిపత్య భవనపు గోడలు కూలిపోతున్నాయనే బాధ మాత్రమే

ఇదే విషయాన్ని మరో దృక్కోణం నుండి గమనించవచ్చు ప్రాచీన కాలంలో యంత్రాలు పెద్దగా లేవు ఉన్న కొద్ది సంఖ్య కలవీ బండగా మొద్దుగా ఉండేవి ఎక్కువగా మానవశ్రమ వినియోగాన్ని కోరేవి అలాంటి పరిస్థితిలో కండబలానికి విలువరావటం సహజం నాగలితో వ్యవసాయం ప్రారంభించినపుడు ఈ స్థితి సంభవించింది వేటాడి మృగాలను చంపుకొని మాంసభోజనం చేసే రోజుల్లో, పశుపాలన చేసే దశలో, చెట్లకు కాచే ఫలాలను కోసుకొని ఆరగించే కాలంలో, కంద మూలాదుల భక్షణవల్ల శరీరాలను పోషించుకునే నాడు, భూమిపై విత్తనాలను వెదజల్లి పంటవస్తే దానిని కోసుకొని బ్రతికిన నాడు స్త్రీ యొక్క హోదా పురుషుని హోదాకు తీసిపోలేదు కాయకూరలను ధాన్యాలను సంపాదించినవాడు, విత్తనాల ఎదవేతద్వారా పంటలు పండించిన కాలంలో నిజానికి ఆమే పురుషుడికి కూడా అన్న ప్రదానం చేసింది జన్మ నిగ్రహ సాధనాలు అంతగా తెలియని, అందుబాటులోలేని పరిస్థితిలో ఆమెకు సంతాన సంఖ్యపై అదుపు పెట్టకోవడం సాధ్యపడలేదు తరుచుగా సంతానం కల్గటం వల్ల, ప్రసవకాలంలో బండపనులు చేయలేక పోవటంవల్ల, పసి పిల్లలకు పాలివ్వవలసి రావడంవల్ల ఆమె ఎక్కువకాలం గుహలోనో ఇంటి వద్దనో గడపవలసి వచ్చింది దాంతో పురుషుడికి అవకాశం వచ్చింది ఆమెను ఇంట్లో ఉండమని, ఇంటిపనులు చేయమని శాసించాడు బయట పనులలో తనకు సాయం చెయ్యమనికూడా ఆజ్ఞాపించాడు దాంతో శ్రామిక స్త్రీకి రెండు పనులు నెత్తిన పడ్డాయి ఇంటిపని, ఇంటి బయటపని రెండూ ఆమె చేసి తీరాలి కాగా ఇంటిపని మాత్రము ఆవిడే చేయాలట ఆమె అందుకే పుట్టిందని ఆమెను నమ్మించాడు తద్వారా ఆమె మాత్రమే

చేసే ఇంటిపనికి విలువలేకుండా చేశాడు ఆమెను తనపై ఆధారపడి బ్రతికే జీవిగా మార్చాడు.

ఈ పరిణామంలో యూదాజాతి వారు ఎలాంటి పాత్ర నిర్వహించారు? తరువాత క్రైస్తవం ఎలాంటి దృక్పథాన్ని ప్రదర్శించింది? ఇవి ప్రస్తుత విచారణీయాంశాలు యూదాజాతి దృక్పథంలో సెక్సు అపరిశుద్ధం కాదు వారు పెండ్లిని కించపరచలేదు బ్రహ్మచారులైన పూజారులు లేరు కొంతమేరకు కుటుంబ జీవితంలో భద్రత, ఆప్యాయత ఉండేవి తరువాత వచ్చిన క్రైస్తవంతో మొదటి మూటిని వ్యతిరేకించటం జరిగింది పెండ్లిని నిరసించింది క్రైస్తవం సెక్సును అపరిశుద్ధం చేసింది బ్రహ్మచారులను పూజారులను చేసింది కన్యకు ఏసు పుట్టాడనే కథలేదు తరువాత ఏసును దేవుని కుమారుని చేయదలచి ఆ కథ సృష్టించారు

ప్రాచీన సమాజాలలో స్త్రీ రుతుస్రావం అంటే అపవిత్రమనే భావన ఉండేది అందువల్లనే రుతుస్రావపు రోజుల్లో ఆమెను కడగా ఉంచేవారు ఇప్పటికీ ఈ ఆచారం హిందూ సమాజంలో ప్రబలంగా ఉన్నదనే విషయం విస్మరించరాదు ఆమెను పూజా కార్యక్రమాలలో పాల్గొననిచ్చే వారుకాదు ఆమెను తాకటం తప్పు అనే భావన చోటుచేసుకుంది ఇవన్నీ కూడా ఆచారాలుగా ఉన్నట్లు పాతనిబంధనలో ఆధారాలున్నాయి రుతుస్రావం జరిగేటప్పుడు ఆమె కడగా ఉండాలి [2] స్రావము కలిగిన పురుషుడుఅపవిత్రుడు [3] వీర్యస్కలనము అపవిత్రము "ఒకనికివీర్యస్కలన మైనయెడల వాడు సర్వాంగ స్నానము చేసికొని సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును "[4] కడగా నున్న స్త్రీతో సంభోగింపరాదు "అపవిత్రత వలన స్త్రీ కడగా ఉండునప్పుడు ఆమె మానాచ్ఛాదనమును తీయుటకు ఆమెను సమీపింపకూడదు "[5] (లేవీయకాండము 18 19)

"కడగా నున్న స్త్రీతో శయనించి ఆమె మానాచ్ఛాదనమును తీసిన వాడు ఆమె రక్తధారాచ్ఛాదనమును తీసెను, ఆమె తనరక్తధారాచ్ఛాదనమును తీసివేసెను, వారి ప్రజలలో నుండి వారిద్దరిని కొట్టివేయవలెను."[6] (లేవీ 20 18)

స్త్రీ ప్రసవిస్తే ఆమె అపవిత్రురాలు ఆ సందర్భంగా ఆమెపై అనేక కట్టుబాట్లు విధించారు [7] స్త్రీ యొక్క బహిష్టును గురించిన భావాలను ఆధునిక వైద్యశాస్త్రం సమర్థించటంలేదు ఆధునిక భావాలు కల క్రైస్తవులు కూడా వాటిని బలపరచరు కాని ఈ పురాతన మూఢ అభిప్రాయాలు చోటుచేసుకున్న గ్రంధాన్ని పవిత్ర గ్రంధముగా గౌరవించటం ఇంకా మానలేదు ఇది స్వవచన వ్యాఘాతము

సెక్స్ అనుభవాన్ని గురించి మరోమాట పురుషునివలె స్త్రీ సెక్స్ పరంగా అనుభవించరాదు "స్త్రీ శయనమువలె పురుషశయనము కూడదు "[8] (లేవీ 18 22) దీనికి రెండురకాలుగా అర్థము చెప్పవచ్చును స్త్రీ పురుషాయితం చేయరాదని ఒకటి పురుషుడు పైకొని స్త్రీ క్రిందనుండి చేసుకునే సంభోగ బంధాన్ని 'మిషనరీ పొజిషన్' అని పిలవడం కద్దు ఆఫ్రికాఖండానికి వెళ్ళిన వివాహిత మిషనరీలు ఆ బంధాన్ని మాత్రమే వాడటం వల్ల ఆఫ్రికా ఖండవాసులు దానికి ఆ పేరు పెట్టారు కనుక సనాతన క్రైస్తవ ఆచారము ఈ భాష్యాన్ని సమర్థిస్తున్నది అలాకాక పురుషుడు మరియొక పురుషునితో రమించరాదనేది రెండవ అర్థం ఈ రెంటిని హేయంగా చిత్రించింది పాత నిబంధన మొదటి అర్థంలో తీసుకుంటే సెక్స్ అనుభవంలో ఆనందం పొందే అవకాశాన్ని స్త్రీ పురుషులకు కరువుచేసి పురుషాధిక్యతను నిలబెట్టున్నది పాత నిబంధన అని తెలుతుంది

పురుషుని వలన కాక స్త్రీ పరిశుద్ధాత్మవలన కూడా గర్భవతికావచ్చును అని ఆనాటి నమ్మకం అలా కాకపోతే ఏసును దేవుని కుమారుని చేయదలచి క్రీ శ 70 లో వ్రాసిన వాక్యాలను ప్రజలు నమ్మియుండేవారు కాదు "ఏసుక్రీస్తు జనన విధమెట్లనగా, ఆయన తల్లియైన మరియ యోసేపునకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాక మునుపు ఆమె పరిశుద్ధాత్మవలన గర్భవతిగా ఉండెను "[9] (మత్తయి 1 18) ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది [10] (మత్తయి 1·20)

అంతకు క్రితమే ప్రవక్త చెప్పినాడట "ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును అయనకు ఇమ్మానుయేలని పేరు పెట్టుదురు" "ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము" (మత్తయి 1 22, 23)[11]

దేవదూత గబ్రియేలు మరియ వద్దకు దేవునిచేత పంపబడెనట అతడు ఆమెతో ఇలా చెప్పెనట "నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు ఏసు అని పేరు పెట్టుదువు" ఆమె ఇలా అన్నదట "నేను పురుషుని ఎరుగని దానినే, ఇది ఎలాగు జరుగును" దానికి దూత సమాధానము చెప్పెను "సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును"[12] (లూకా 1 26 - 35) గొడ్రాలిగా ఎంచబడిన జెకర్యా భార్య ఎలీసబెతునకు దేవదూత దయవలన కుమారుడు కలిగెను[13] (లూకా 1 7, 13) పురుషుని ఇంద్రియము స్త్రీ శోణితముల వలన మాత్రమే శిశువు ఏర్పడునని ఆధునిక శాస్త్రజ్ఞానము మనకు తెలుపుచున్నది కాని ఆనాడు అట్లుకాక సెక్సును గురించిన అపోహలు చాల వ్యాప్తిలో ఉన్నాయి పరిశుద్ధాత్మలు, దేవదూతలు సంతానాన్ని అనుగ్రహించేవారని నమ్మేవారు ఈనాడు కూడా అలాంటి నమ్మికకు ఆదరణ కలగటం శోచనీయం

గర్భవతియైన స్త్రీకి శుద్ధిస్నానము (Baptism) చేయించవచ్చునా అనే అనుమానము అగస్టిన్‌కు వచ్చి పోప్ గ్రిగరీకి ఉత్తరము వ్రాయుగా ఆయన క్రీ॥శ 597 లో 'చేయవచ్చు' అని సమాధానము రాశాడు[14]

ఆర్యజెరోము రజస్వల అయిన స్త్రీలను స్నానం చెయ్యవద్దన్నాడు ఎందుకంటే "వారు నగ్నంగా తమను జూచి సిగ్గుపడాలి"[15]

ఈ అధ్యాయం ముగించేముందు ఒక విషయాన్ని స్పష్టం చేయాలి జ్ఞానఫలాన్ని తినమని ఆదామును ప్రోత్సహించిన హవ్వ 'దుష్టురాలు' జ్ఞానఫలం తినడంవల్ల వారికి వివేకము ఉదయించింది తద్వారా తాము దిగంబరులుగా ఉన్నామని గ్రహించారు సిగ్గుపడ్డారు తర్వాత ఏక

శరీరులయ్యారు ఒకరిని గురించిన జ్ఞానం మరొకరికి కలిగింది ఆదాము హవ్వను కూడెను ఆమె గర్భవతి అయ్యేను ఈ కథ ఆదికాండములో చెప్పబడినది కదా! స్త్రీని దేవుడు శపించుట ఎందుకు? వివేకం తెచ్చుకున్నందుకా! లేక సెక్స్ పరిజ్ఞానం కలిగించుకున్నందుకా! మరి హవ్వను సృష్టించింది ఆదాముకు తోడుగా ఉండుటకే కదా! ఈ కథలో అంతర్గర్భితంగా ఉన్న అంశమేమంటే శరీర వాంఛ మంచిది కాదని "ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను, వేదనతో పిల్లలను కందువు, నీ భర్త యెడల నీకు వాంఛ కలుగును, అతడు నిన్ను ఏలునని చెప్పెను"[16] (వక్కాణింపు రచయితది ఆదికాండము 3 16)

ఇదంతా దేవుడు హవ్వకు ఇచ్చిన శాపములో భాగం ముమ్ముందు దేవుడు సర్పమును శపించెను తరువాత హవ్వ వంతు వచ్చినది చివరకు ఆదాముకు శాపం పెట్టెను అంటే స్త్రీకి పురుష సాంగత్యంపై వాంఛ చెడ్డదని భావమేకదా! ఇది సెక్స్ పరంగా ప్రకటింపబడి అమలులోకి వచ్చిన దురభిప్రాయం ఇలాంటిఅభిప్రాయం పురుషాధిక్యతకు దారితీసింది లేక అంతకు క్రితం ఏర్పడిన పురుషాధిక్యతను ఇది బలపరిచిందా? ఏదైనను ఈ భావాలకు పురుషాధిక్యతకు సన్నిహిత సంబంధం ఉన్నది

క్రైస్తవమతం సెక్సు పరంగా స్త్రీలను ఘోరంగా దోపిడీ చేసింది దోపిడీ (Exploitation) విధానాలు అనేకం ఇతరులతో సంభోగించవద్దని ఆంక్షలు, పురుషులు ఉంపుడుగత్తెలను కలిగి ఉండటానికి అవకాశం, బహుభార్యాత్వం, యుద్ధంలో చెరపట్టబడిన స్త్రీలను చెరచటం, స్త్రీలకు మాత్రమే కన్యాత్వాన్ని నియమంగా ఏర్పరచడం, వారికి పతివ్రతా తత్వాన్ని నూరిపోయడం, స్త్రీలపట్ల లైంగికంగా వివక్ష, సెక్స్ పరంగా స్త్రీల యిష్టాయిష్టాలకు విలువ ఇవ్వకపోవడం ఇవన్నీ పైన ఉటంకించిన సెక్స్ పరమైన ఊహల అభిప్రాయాల ఫలితాలే[17]

స్త్రీ క్షేత్రము పురుషుడు విత్తనం వేయువాడు పొలంలో విత్తనాలు వెదజల్లి మొక్కలను, పైరును పెంచినట్లుగా పురుషుడు అనేక క్షేత్రములను

కలిగియుండవచ్చును ఈ భావం బహుభార్యాత్వానికి దారితీసింది ఆ ఆచారానికి బలము చేకూర్చింది వడుపువృత్తికి అంతదండలను అందించింది ఉపపత్నులను అనేకమందిని కలిగియుండుటకు పురుషునికి వీలుకల్పించింది పురుషుని వ్యభిచరించుటకు హక్కుకలవాడ్డిగా తయారు చేసింది

స్త్రీకి ఋతు స్రావము కలుగుతుంది కనుక ఆమెను అపవిత్రురాలిగా చిత్రించి, ఆమెను మతవిషాత పూ జా రు ల ను ం డి బహిష్కరించి, దేవాలయాలలో పూజారి పదవికి ఆమెను అనర్హురాలినిచేసి, ఆ అనర్హతను ఇతర జీవితరంగాలకు వ్యాప్తిచేసి ఆమెను ప్రాణమున్న బొమ్మగా పురుషుడు వాడుకున్నాడు స్త్రీని బలహీన ఘటంగా అభివర్ణించారు "అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో వారసులైయున్నారని యెరిగి, యెక్కువ బలహీన ఘటమని భార్యను సన్మానించి మీ ప్రార్థనలకు అభ్యంతరము కలుగకుండునట్లు జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి [18] (వక్కాణింపు రచయితది 1 పేతురు 3 7) ఈ వాక్యముయొక్క అర్థము విషయమై ఏమైన అనుమాన మున్నచో ఈ వాక్యమును గమనించిన భ్రమలు తొలగిపోవును ఇది స్త్రీలను ఉద్దేశించి చెప్పబడినది "ఆ ప్రకారము శారా అబ్రహామును యజమానుడని పిలుచుచు అతడికి లోబడి యుండెను మీరును యోగ్యముగా నడుచుకొనుచు ఏ భయమునకు బెదరక యున్నయెడల ఆమెకు పిల్లలగుదురు [19] (1 పేతురు 3 6)

శారా తన భర్త అయిన అబ్రహామునకు ఎట్లు లోబడియుండెనో గమనింతము అబ్రహాము ఐగుప్తదేశములో నివసించుటకు అక్కడకు వెళ్ళెను తన భార్య చక్కనిదగుటవలన తనను ఎవరయినా చంపెదరని అబ్రహాము భయపడి ఆమె తన సహోదరియని తను చెప్పునట్లును ఆమె అంగీకరించునట్లును ఆమెను ఒప్పించెను "ఆ స్త్రీ మరోయింటికి తేబడెను

అతడామెనుబట్టి అబ్రహామునకు మేలుచేసెను అందువలన అతనికి గొఱ్ఱెలు, గొడ్లు, మగ గాడిదలు, దాసులు, పనికత్తెలు, ఆడుగాడిదలు, ఒంటెలు ఇయ్యబడెను '[20] (ఆది 13 15, 16) ఫరో శారయిని భార్యగా చేసుకొనదలచెను కాని యెహోవా అతనిని బోధించెను అంటే యొకని భార్యగా ఉండుటకు అబ్రహాము కోరికపై శారయి అంగీకరించెను అనేది ఈ కథలో తాత్పర్యం ఈ కథలోని శారయియే శారా[21] (ఆది 17 15) మరియొక సంఘటన అబ్రహాము గెరారులో కొన్నాళ్ళు ఉండెను అప్పుడు అబ్రాహాము తన భార్యయైన శారాను గూర్చి తన చెల్లెలని చెప్పెను అంత గెరారు రాజు అబీమెలెకు ఆమెను తనయింట చేర్చుకొనెను ఆమె కూడ (తనభర్త) తన అన్నయనెను తరువాత యెహోవా కలుగజేసుకున్నాడు కొంతకథ జరిగినది[2-] (ఆది 20 1 - 14) అంటే భర్త తనను ఇంకొక పురుషునికి అర్పించి అతడు ఆమెను కూడుటకు అవకాశము కల్పించినను సమ్మతించి ఊరకుండుట శారా పద్ధతి ఆ విధానాన్ని అనుసరించాలట స్త్రీలు ఇలా మూఢభావాలను ప్రచారం చేసిన పాతనిబంధనను పట్టుకొని వ్రేలాడడము ఎంత సమంజసమో స్త్రీలు యోచింతురుగాక సెక్సు విషయమై అనాగరిక బర్బర భావాలను పాతనిబంధన భక్తుల నెత్తిన రుద్దుతున్నదని స్త్రీలు గుర్తించడం అవశ్యము జరగాలి

# 3 వ అధ్యాయం : రిఫరెన్సులు

1 ‘ది పొజిషన్ ఆఫ్ వుమెన్’ అధ్యాయం 16, పుట - 114 (‘ఆనెస్టు టుమాన్’ మార్గరెట్ నైట్)

2 పాతనిబంధన లేవీయ కాండము 15 19 - 33

3 ,, ,, 15 1 - 15

4 ,, ,, 15 : 17 - 18

5 ,, ,, 18 19

6 ,, ,, 20 18

7 ,, , 12 1 - 8

8 ,, ,, 18 22

9 క్రొత్త నిబంధన మత్తయి 1 18

10 ,, , 1 20

11 ,, ,, 1 22, 23

12 ,, లూకా 1 26 - 35

13 ,, లూకా (1 7, 13)

14 ‘కాంట్రివర్సి’ హెక్టర్ హాటన్

15 ,, ,,

16 ఆదికాండము 3 16

17 “స్త్రీలు నాస్తికత్వం” మాడలిన్ ఓహెయిర్

18 1 పేతురు 3 7

19 1 పేతుధు 3 . 6

20 ఆది 13 15, 16

21 ఆది 17 15

22 ఆది 20 1 - 14

# 4 బ్రహ్మచర్యము

సంప్రదాయ యూదామతము బ్రహ్మచర్యాన్ని నిషేధించలేదు స్త్రీ పురుషుల సాహచర్యాన్ని ఆదేశించింది సుఖపడి జనాభివృద్ధి కావించుకోమన్నది కాని క్రైస్తవం యూదా మతంలోని మంచిని వదలి చెడును మాత్రం చేపట్టింది వేశ్యావృత్తిని అవసరమైన చెడుగా అంగీకరించింది వివాహాన్ని బ్రహ్మచర్యం కన్న తక్కువ స్థాయిలో ఉంచింది పితృస్వామ్య వ్యవస్థలో సహజంగా ఉండే స్త్రీల అణచివేతను కొనసాగించింది [1] యూదులలో 'ఎస్సీన్' అనే ఒక శాఖవారున్నారు వారు తమకు ప్రత్యేకంగా దేవునితో ఒక నిబంధన ఉన్నదని విశ్వసించేవారు వారు బ్రహ్మచర్యాన్ని పొగిడి దానిని అమలుపరచ జూచేవారు వారిని గురించిన సమాచారము 'మృతసముద్రగ్రంథం' (Dead Sea Scrolls) లభ్యమయిన తరువాత బాగా దొరికింది వీరిది సైనిక పద్ధతి నిర్మాణం వారు యుద్ధకాలములో ఎలా సంచరించాలో ఇలా వివరింపబడినది [2] "నీ సేన శత్రువులతో యుద్ధము చేయునప్పుడు ఏదు షాంకర్యము చేయకుండ జాగ్రత్తపడవలెను రాత్రి జరిగిన దానివలన మైలపడినవాడు పాళెము వెలుపలికి వెళ్ళిపోవలెను అతడు పాళెములో చేరకూడదు సాయంకాలము అతడు నీళ్ళతో స్నానము చేసి సూర్యుడు అస్తమించిన తరువాత పాళెములో చేరవచ్చును "

(ద్వితీయోపదేశకాండము 23 9 - 13)[3] స్త్రీతో సంభోగించుట వల్ల పురుషుడు అపవిత్రుడగును సాయంకాలము వరకు అలాగే ఉండును అపుడు స్నానము చేసిన శుద్ధియగును[4] (లేవీ 15 . 18) అపవిత్రత అసలే రాకుండుటకుగాను ఎస్సీనులు స్త్రీతో లైంగిక సంబంధం వద్దనుకొనిరి

పాత నిబంధనలో యిర్మీయా (జెరిమియా) అనే యాజకుడు బ్రహ్మచర్యాన్ని పాటించినట్లున్నది అతని ప్రవర్తనపై ఖండనయెక్కడా కన్పించదు బహుశః ఆనాటికి వ్యక్తులు బ్రహ్మచారులుగాను సాధువులుగాను ఉండవచ్చునేమో[5] బాప్తిసము ప్రకటించిన యోహాను బ్రహ్మచారి ఏసుక్రీస్తు బ్రహ్మచారి బ్రహ్మచర్యాన్ని గురించి ఏసు వాక్యాలను గమనించవలసియున్నది పెండ్లి చేసికొనుట యుక్తముకాదని పరిసయ్యులు చెప్పగా ఏసు ఇలా సమాధానము యిచ్చెను "అందుకాయన అనుగ్రహము నొందినవారు తప్ప మరి ఎవరును ఈ మాటను అంగీకరింపనేరరు తల్లి గర్భమునుండి నపుంసకులుగా పుట్టినవారు గలరు, మనుష్యులవలన నపుంసకులుగా చేయబడిన నపుంసకులును గలరు, పరలోక రాజ్యము నిమిత్తం తమ్మును తామే నపుంసకులనుగా చేసికొనిన నపుంసకులును గలరు (ఈ మాటను) అంగీకరింపగలవాడు అంగీకరించునుగాక అని వారితో చెప్పెను"[6] (మత్తయి 19 11, 12) అంటే ఏసు తన శిష్యులందరినీ బ్రహ్మచారులను కావలసిందిగా కోరినట్లు కన్పించదు కాగా దేవుని రాజ్యమును ప్రవేశించుటకు బ్రహ్మచర్యము మంచిదని ఆయన చెప్పెను "ఆయన దేవుని రాజ్యము నిమిత్తమై యింటినైనను, భార్యనైనను, అన్నదమ్ములనైనను, తల్లిదండ్రులనైనను, పిల్లలనైనను విడిచిపెట్టినవాడెవడును, ఇహమందును, చాలరెట్లును పరమందు చాలరెట్లును పరమందు నిత్యజీవమును పొందక పోడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను"[7] (లూకా 18 : 29, 30)

పౌలు-ఈ విషయంలో ఏసును మించిపోయెను "స్త్రీలను ముట్టకుండుట పురుషునికి మేలు అయినను జారత్వములు జరుగుచున్నందున



సుందరయ్య విజ్ఞాన కేంద్రం
A C No 72731
హైదరాబాద్ 508 044

ప్రతివానికి సొంత భార్య యుండవలెను ప్రతి స్త్రీకి సొంత భర్త యుండవలెను భర్త భార్యకును అలాగునవే భార్య భర్తకును వారివారి ధర్మములు నడుపబడవలెను భర్తకేగాని భార్యకు తనదేహము పై అధికారము లేదు. అలాగుననే భార్యకేగాని భర్తకు తన దేహముపై అధికారము లేదు మనుష్యులందరు నావలె నుండగోరుచున్నాను"[8] (1 కొరింధీయులకు 7 1 - 7 వక్కాణింపు రచయితది) పౌలు బ్రహ్మచారి తనవలెనే ఇతరులను ఉండమంటున్నాడు అంటే బ్రహ్మచర్య ప్రాశస్త్యాన్ని ఉగ్గడిస్తున్నాడన్న మాట బ్రహ్మచర్యమును పొగుడుతూ మరొకచోట మరొక సందర్భంలో పౌలు ఇలా అన్నాడు "మీరు చింతలేనివారై యుండవలెనని కోరుచున్నాను పెండ్లి కానివాడు ప్రభువును ఏలాగు సంతోషపెట్టగలనని ప్రభువు విషయమైన కార్యములను గురించి చింతించుచున్నాడు అటువలెనే పెండ్లి అయినవాడు భార్యను ఏలాగు సంతోషపెట్ట గలనని లోకవిషయమైన వాటిని గూర్చి చింతించుచున్నాడు అటువలెనే పెండ్లికాని స్త్రీయు కన్యకు కన్యకయు తాము శరీరమందున్న ఆత్మయందును పవిత్రురాండ్రయి యుండుట వలన ప్రభువు విషయమైన కార్యములను గూర్చి చింతించు చుందురు గాని పెండ్లి యయినది భర్తను ఏలాగు సంతోష పెట్టగలనని లోకవిషయమైన వాటిని గూర్చి చింతించుచున్నది (వక్కాణింపు రచయితది"[9] (1 కొరింధీయులకు 7 32 - 34)

ఇట్లు అవివాహితులకు మాత్రము ప్రభువు సేవ చేయుటకు అవకాశ మున్నదని పౌలు చెప్పి కాముక ఆకర్షణను నిందించెను "నేను చెప్పున దేమనగా ఆత్మను సారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చారు శరీరము ఆత్మకును విరోధముగా అపేక్షించును ఇవి ఒకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవి చేయనిశ్చయింతురో వాటిని చేయకుందురు"[10] (గలతీయులకు 5 16, 17) ఇంకా స్పష్టముగా చెప్పినాడు పౌలు

"శరీర కార్యములు స్పష్టమై యున్నవి, అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వం, విగ్రహారాధన, వ్యభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివానిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నా ననెను [11] (వక్కాణింపు రచయితది. గలతీయులకు 5 19 - 21) "మనము ఆత్మననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమంగా నడుచుకొందము "[12] (గలతీయులకు 5 25)

ఇలా బ్రహ్మచర్యాన్ని విపరీతంగా పౌలు పొగిడి వివాహము దేవుని సేవకు ప్రతిబంధమని సెలవిచ్చియున్నాడు తనవలె అవివాహితుడుగా ఉండిపొమ్మని హితవు చెప్పినాడు స్త్రీలను తాకవద్దని ఆదేశించాడు. దేవుని ప్రేమలో మునిగిపొమ్మని జనులకు బుద్ధిగరిపాడు "దేహము జారత్వము నిమిత్తము కాదుగాని, ప్రభుపునిమిత్తమే ప్రభువు దేహము నిమిత్తమే "[13] (1 కొరింథీయులకు 6 13, 14) "కావున భూమి మీద నున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను విగ్రహారాధనయైన ధనాపేక్షనుచంపివేయుడి "[14] (వక్కాణింపు రచయితది కొలసయ్యులకు 3 5)

"మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాష యందుగాక, పరిశుద్ధత యందును, ఘనత యందును తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగి యుండుటయే దేవుని చిత్తం "[15] ( 1 థెస్సలొనీయులకు 4 4, 5 వక్కాణింపు రచయితది )

ఇలా కామాభిలాషను అణగదొక్కవలెనని పౌలు బోధించెను

ఇలాంటి బోధనలవల్ల తరువాత వచ్చిన మతగురువులుగా మఠాధిపతులూ బ్రహ్మచారులుగా ఉండటం సాగించారు ఇది రోమన్ కాథలిక్ శాఖలో ఇప్పటికీ మిగిలియున్న ఆచారము ఇంద్రియ నిగ్రహం చేయుటకు సాధనాలుగా బ్రహ్మచారిణులైన దైవభక్తులను మతగురువులు (వారందరూ పురుషులే) ఆధ్యాత్మిక భార్యలనుగా చేసికొనిరి అది ఆచరణ సాధ్యం కాక అనేక అనర్థాలకు, వ్యభిచారానికి దారితీసెను [16] మధ్యయుగంలో సామాన్య ప్రజానీకపు స్త్రీలను వివాహంనాటి తొలిరేయి అనుభవించే హక్కును భూస్వాములు తమకు తామె ప్రకటించుకున్నారు ఆ రోజుల్లో మఠాలకు వేలకొలదీ ఎకరాల భూమి ఉండేది కనుక మఠం భూస్వామి అయినది మఠాధికారి భూస్వామి అయినాడు మఠాధిపతులు కూడా ఈ దుర్మార్గపు హక్కును వినియోగించుకున్నారు ఆమీన్స్ (Ameins) బిషప్ అలా సంచరించిన వారిలో ప్రముఖుడు ఈ ఆచారము పదిహేనవ శతాబ్దం ప్రారంభంవరకూ సాగింది [17]

ఓరిగన్, (క్రీశ 263 - 340) అనే మతశాస్త్రవేత్త, పెళ్ళి అపరిశుద్ధమూ అపవిత్రమూ అని చెప్పి తన మర్మాంగయాలను కోసుకున్నాడు అగస్టిన్ (క్రీశ 354 - 430) "బ్రహ్మచర్యం పాటించేవారు స్వర్గంలో మణుల్లా ప్రకాశిస్తారు వారి తల్లిదండ్రులు కాంతిలేని నక్షత్రాలుగా ఉంటారు" అన్నాడు ఆర్య జెరోము భాష్యం ప్రకారం 'బాగా పిల్లల్ని కనండి, జనాభాను పెంచుకోండి' అనే ఉపదేశము (పాతనిబంధనది) క్రైస్తవులకు వర్తించదు"[18] ఇలాంటి బోధవల్ల బ్రహ్మచర్యానికి సుముఖమైన వాతావరణం ఏర్పడింది పోప్ 7 వ గ్రెగరీ మతగురువులు విధిగా బ్రహ్మచార్లులుగా ఉండాలని శాసించాడు అంతకు క్రితం బ్రహ్మచర్యం యెడల ప్రజలలో నెలకొనియున్న సద్భావంవల్ల ఇలాంటి ఆజ్ఞను పోప్ జారీ చేసినా ఎవరూ అసమ్మతి తెలుపలేదు.[19]

ఇంతకూ బ్రహ్మచర్యానికీ స్త్రీల అణచివేతకూ సంబంధం ఏమిటి? పురుష వీర్యం శక్తివంతమైనది కనుక దానిని దుర్వినియోగం చేయరాదని

భావం అలా బ్రహ్మచర్యం ప్రశస్తం స్త్రీలు అపవిత్రులు కనుక వారిని తాకరాదు, వారితో సంపర్కం పనికిరాదు ఇది స్త్రీలను ద్వేషించటానికి, పురుషాధిక్యతకు దారి తీసింది స్త్రీలలో దోషభావాలను వెదజల్లింది కామం చెడ్డది కనుక, స్త్రీలతో సంపర్కం వల్లనే కామతృప్తి కలుగుతుంది కనుక, పవిత్రులను చెడగొట్టే వారినిగా స్త్రీలను చిత్రిస్తే ఆ మాటలను స్త్రీలు అసూయకంగా విశ్వసించి తమ ఉనికే దోషభూయిష్టమనే అభిప్రాయానికి వచ్చారు ఒకవైపు పురుషాధిక్యతా భావానికి, మరొకవైపు స్త్రీలలో న్యూనతా భావానికి ఈ వైఖరి ప్రోదిచేసింది

ఇప్పటికీ రోమన్ కాథలిక్ శాఖకు చెందిన ఫాదరీలు, కన్యలు (Nuns) పెద్దసంఖ్యలో ఉన్నారు మితిస్థిమితం పోగొట్టుకోకుండా జీవించటానికి నానాయాతనలూ పడుతున్నారు ఇరువది నాలుగంటలలో పదునెనిమిది లేక పందొమ్మిది గంటల కాలం ఎడతెగని, ఊపిరాడని పనులలో నిమగ్నమయి సహజమయిన కామవాసనను అధిగమించటానికి నానా పాట్లు పడుతున్నారు

ఆడపిల్లలకు వరకట్నం ఇచ్చి పెండ్లి చేయాలని తల్లిదండ్రులు చిన్నతనంలోనే తమ కుమార్తెలను మఠాలకు కన్యలుగా పంపుతున్నారు వారిలో కొందరు మఠజీవితం తమకు ఇష్టం కాకపోయినా బయటికి రావటానికి ఇష్టంలేక మఠాలలో కుమిలిపోతూ మగ్గిపోతున్నారు 1752 లో పారిస్ నగరానికి దగ్గరగా ఉన్న లాంగ్ ఛాంప్స్' అనే ప్రదేశంలోని 'కన్యల నివాసం' (Nunn Ery) నుండి తనకు విముక్తి కలిగించవలసినదని మార్గ్యూరెట్ డెలమారె' అనే కన్య కోర్టుకు దరఖాస్తు చేసుకుంటే కోర్టు తోసిపుచ్చింది ఆమె కాన్వెంటులో శేషజీవితాన్ని అయిష్టంగా గడపవలసి వచ్చింది ఈ సంఘటన ఆధారంగా ఫ్రెంచి విప్లవానికి ఆలోచనా బీజాలను నాటిన విజ్ఞాన సర్వస్వ రచయితలలో ఒకడైన డిడిరో కథరాశాడు ఆ కథను ప్రాతిపదికగా తీసుకొని 1966 లో సినిమా తీశారు మతగురువులూ, భక్తులూ కొంపలు మునిగినట్లు గగ్గోలు పెట్టారు చివరకు రోమన్ కాథలిక్ క్రైస్తవానికి తలఒగ్గి ప్రభుత్వం వారు నియమించిన

సెన్సారు బోర్డు 'కన్య' (The nun) అనే ఆ సినిమాపై నిషేధపుటుత్తరువు జారీ చేసింది అంతటితో ఆగక ఆనాటి ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు డీగాల్ రేడియోలో, టి వి లో ఈసినిమా ప్రస్తావన రాకూడదని శాసించాడు బ్రహ్మచర్యాన్ని గురించిన దురవగాహన 1966 లో కూడా ప్రభుత్వంపై ఎలా పెత్తనం చేయుగల్గింది మనకు తెలుస్తుంది ఈ సంఘటనవల్ల

మతయుద్ధాలు మూడువందల సంవత్సరాలు జరిగితే ఆ యుద్ధాలలో పాల్గొన్న భార్యలను వదలి వెళ్ళిపోయారు ఇదంతా ఆధ్యాత్మిక భావ ప్రభావ ఫలితం

ఆధ్యాత్మిక ప్రేమకు రూపకల్పన చేశారు ఏసు తల్లిని ఆ భావనకు ఆరాధ్యదైవం చేశారు ఆమె యోసేపునకు భార్యగా ఆరాధించబడుట లేదు కన్యాత్వపు శుచి చెడని ఏసుతల్లిగా ఆమెను ప్రార్థిస్తున్నారు ఆమెకు కామంలేదు ఆమెలో స్త్రీత్వలక్షణాలులేవు లైంగిక ఆకర్షణని ఆమె ముఖ సౌందర్యాంతో ముగ్ధులవుతున్నారు క్రైస్తవ భక్తులు ఇలా ఆత్మవంచన చేసుకుంటూ సహజ ప్రవృత్తులను అణచుకొని ప్రయత్నిస్తూ, సతమతమవుతూ, కృత్రిమ జీవితాన్ని సాగిస్తున్నారు బ్రహ్మచారులైన మతగురువులు పూర్వం ఒక మఠంలోని తటాకపు స్థలాన్ని త్రవ్వితే ఆరువేల శిశువుల కళేబరాలు కనపడ్డాయి ఈనాడు అలాంటి ఘోరాలులేవు కాని బ్రహ్మచారులైన స్త్రీ పురుషుల బాధలు ఇంతింత కాదు

బ్రహ్మచర్యాన్ని, సన్యాసాన్ని పొగిడింది క్రైస్తవం మాత్రమే కాదు బౌద్ధకాలానికి పూర్వమే భారతదేశంలో వేలసంఖ్యలో సన్యాసు లుండేవారు బౌద్ధంలో, జైనంలో సన్యాసానికి విలువ హెచ్చింది నిన్న మొన్నటివరకూ బ్రహ్మచర్యాన్ని గురించి మహాత్మాగాంధీ లాంటివారు దాని ప్రాశస్త్యాన్ని కొనియాడారు

స్త్రీలయెడ ద్వేషాన్ని, వారికంటే పురుషులు అధికులనే భావాన్ని ఈ బ్రహ్మచర్య భావం నొక్కిపెట్టి పెంచి పోషించింది జీవితాన్ని దుఃఖభాజనం చేసింది, చేస్తున్నది

# 4 వ అధ్యాయం : రిఫరెన్సులు


1 'హ్యూమనిస్టు విప్లవం' అధ్యాయం 9 "మానవవాదం ' సెక్స్"
హెక్టర్ హాటన్
2 పుట 75, 12 వ అధ్యాయం, 'సెక్స్ అండ్ బైబిలు' గెరాల్డు లారూవి, ప్రొమీథియస్ బుక్స్, న్యూయార్కు, (యు ఎస్ ఏ)
3 పాతనిబంధన ద్వితీయోపదేశకాండము 23 9 - 13
4 లేవీయకాండము 15 18
5 'సెక్స్ అండ్ బైబిలు' 12 వ అధ్యాయం పుట 76
6 మత్తయి 19 : 11, 12
7 లూకా 18 29, 30
8 I కొరింధీయులకు 7 1 - 7
9 I కొరింధీయులకు 7 32 - 34
10 గలతీయులకు 5 16 17,
11 గలతీయులకు 5 19 - 21
12 గలతీయులకు 5 , 25
13 I కొరింధీయులకు 6 13, 14
14 కొలస్సయులకు 3 5
15 I థెస్సలొనీకయులకు 4 4, 5
16 'హ్యూమనిజం ' సెక్స్' అధ్యాయం 9 'హ్యూమనిస్టు రివల్యూషన్'
హెక్టర్ హాటన్
17 వుమెన ఎథియిజం (పుట 13)
18 "వుమెన్ ఇన్ పాస్ట్, ప్రజెంట్ అండ్ ఫ్యూచర్" అగస్టు బెబెల్
19 'వుమెన్ అండ్ ఎథియిజం' పుట - 12

సెన్సారు బోర్డు 'కన్య' (The nun) అనే ఆ సినిమాపై నిషేధపుటుత్తరువు జారీ చేసింది అంతటితో ఆగక ఆనాటి ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు డీగాల్ రేడియోలో, టి వి లో ఈసినిమా ప్రస్తావన రాకూడదని శాసించాడు బ్రహ్మచర్యాన్ని గురించిన దురవగాహన 1966 లో కూడా ప్రభుత్వంపై ఎలా పెత్తనం చేయగల్గింది మనకు తెలుస్తుంది ఈ సంఘటనవల్ల

మతయుద్ధాలు మూడువందల సంవత్సరాలు జరిగితే ఆ యుద్ధాలలో పాల్గొన్న భార్యలను వదలి వెళ్ళిపోయారు ఇదంతా ఆధ్యాత్మిక భావ ప్రభావ ఫలితం

ఆధ్యాత్మిక ప్రేమకు రూపకల్పన చేశారు ఏసు తల్లిని ఆ భావనకు ఆరాధ్యదైవం చేశారు ఆమె యోసేపునకు భార్యగా ఆరాధింపబడుట లేదు కన్యాత్వపు శుచి చెడని ఏసుతల్లిగా ఆమెను ప్రార్థిస్తున్నారు ఆమెకు కామంలేదు ఆమెలో స్త్రీత్వలక్షణాలులేవు లైంగిక ఆకర్షణని అమె ముఖ సౌందర్యంతో ముగ్ధులవుతున్నారు క్రైస్తవ భక్తులు ఇలా ఆత్మవంచన చేసుకుంటూ సహజ ప్రవృత్తులను అణచుకో ప్రయత్నిస్తూ, సతమతమవుతూ, కృత్రిమ జీవితాన్ని సాగిస్తున్నారు బ్రహ్మచారులైన మతగురువులు పూర్వం ఒక మఠంలోని తటాకపు స్థలాన్ని త్రవ్వితే ఆరువేల శిశువుల కళేబరాలు కనపడ్డాయి ఈనాడు అలాంటి ఘోరాలులేవు కాని బ్రహ్మచారులైన స్త్రీ పురుషుల బాధలు ఇంతింత కాదు

బ్రహ్మచర్యాన్ని, సన్యాసాన్ని పొగిడింది క్రైస్తవం మాత్రమే కాదు బౌద్ధకాలానికి పూర్వమే భారతదేశంలో వేలసంఖ్యలో సన్యాసు లుండేవారు బౌద్ధంలో, జైనంలో సన్యాసానికి విలువ హెచ్చింది నిన్న మొన్నటివరకూ బ్రహ్మచర్యాన్ని గురించి మహాత్మాగాంధీ లాంటివారు దాని ప్రాశస్త్యాన్ని కొనియాడారు

స్త్రీలయెడ ద్వేషాన్ని, వారికంటే పురుషులు అధికులనే భావాన్ని ఈ బ్రహ్మచర్య భావం నొక్కిపెట్టి పెంచి పోషించింది జీవితాన్ని దుఃఖభాజనం చేసింది, చేస్తున్నది

# 4 వ అధ్యాయం : రిఫరెన్సులు


1 'హ్యూమనిస్టు విప్లవం' అధ్యాయం 9 "మానవవాదం ' సెక్స్"
హెక్టర్ హాటన్
2 పుట 75, 12 వ అధ్యాయం, 'సెక్స్ అండ్ బైబిలు' గెరాల్డు లారూవి, ప్రొమీధియస్ బుక్స్, న్యూయార్కు, (యు ఎస్ ఏ )
3 పాతనిబంధన ద్వితీయోపదేశకాండము 23 9 - 13
4 లేవీయకాండము 15 18
5 'సెక్స్ అండ్ బైబిలు' 12 వ అధ్యాయం పుట 76
6 మత్తయి 19 ' 11, 12
7 లూకా 18 29, 30
8 I కొరింథీయులకు 7 1 - 7
9 I కొరింథీయులకు 7 32 - 34
10 గలతీయులకు 5 16 17,
11 గలతీయులకు 5 19 - 21
12 గలతీయులకు 5 , 25
13 I కొరింథీయులకు 6 13, 14
14 కొలస్సయులకు 3 5
15 I థెస్సలొనీకయులకు 4 4, 5
16 'హ్యూమనిజం సెక్స్' అధ్యాయం 9 'హ్యూమనిస్టు రివల్యూషన్'
హెక్టర్ హాటన్
17 వుమెన ఎధియిజం (పుట 13)
18 "వుమెన్ ఇన్ పాస్ట్, ప్రజెంట్ అండ్ ఫ్యూచర్" ఆగస్టు బెబెల్
19 'వుమెన్ అండ్ ఎధియిజం' పుట - 12

# 5 జారత్వం

ఒకనాటి సమాజంలో వెళ్ళిళ్ళేలేవు స్త్రీ పురుషులు వావి వరుసలు లేకుండా సెక్స్ జీవితం సాగిస్తుండేవారు తరువాత గుంపు వెళ్ళిళ్ళు, జంటవివాహాలు వచ్చాయి అప్పుడప్పుడే వివాహ వ్యవస్థ రూపొందు తున్నది ఏ పురుషుడు ఏ స్త్రీతో సంగమించవచ్చునో లేదో నియమాలు ఏర్పడసాగాయి ఆ నియమాలకు భిన్నంగా స్త్రీ పురుషులు ఏర్పరచు కున్న సంబంధాలను జారత్వంగా చిత్రించి నిందార్హం చేశారు సంఘపెద్దలు వివాహబంధాన్ని గట్టిచేయప్రూనారు వివాహం వెలుపల లైంగిక సంబంధాలను నిషేధించారు దానిని వ్యభిచారమని నిందించారు

తన తండ్రి భార్యతో శయనించినచో వారిద్దరికి మరణశిక్ష విధింప వలెను [1] ఒకడు తన కోడలితో శయనించిన యెడల వారిద్దకిని మరణ శిక్ష విధింపవలెను [2] ఒకడు స్త్రీని, ఆమె తల్లిని పెండ్లాడిన వానిని అగ్నితో కాల్చవలెను [3] ఒకడు తన సహోదరిని అనగా తన తండ్రి కుమార్తెనే గాని తల్లి కుమార్తెనేగాని చేర్చుకొనిన వారికి మరణశిక్ష[4] తల్లి సహోదరిని, తండ్రి సహోదరిని, పెత్తల్లినిగాని, పినతల్లిని గాని కూడుట పాపము

సహోదరుని భార్యను చేర్చుకొనుట హేయము దానికి శాపము పెట్టాడు భగవంతుడు [5] ఇవన్నీ క్రీస్తుకు పూర్వం లేవీయకాండములోని నిబంధనలు

ఒకడు మగనాలితో శయనించుచుండగా కనబడినయెడల వారిద్దరు అనగా ఆ స్త్రీతో శయనించిన పురుషుడును ఆ స్త్రీయు చంపబడవలెను [6] కన్యకయైన చిన్నది ప్రధానము చేయబడిన తరువాత ఒకడు ఊరిలో ఆమెను కలిసికొని ఆమెతో శయనించినయెడల వారిరువురిని రాళ్ళతో చావగొట్టవలెను [7]

ప్రధానము చేయబడిన చిన్నదానిని పొలములో ఒకడు బలిమిన కలసినయెడల ఆ మనుష్యుడు చావవలెను [8] ప్రధానము చేయబడని కన్యను పట్టుకొని ఒకడు ఆమెతో శయనించినయెడల దాని తండ్రికి ఏబది వెండి రూకలు ఇచ్చి ఆమెను పెండ్లిచేసుకొనవలెను [9] ఇది ఒకనాటి భారత హిందూ సమాజంలోని పైశాచిక వివాహమును పోలియున్నది

జారత్వమును గురించి క్రొత్తనిబంధనలో చెప్పబడిన వాక్యములను పరిశీలిద్దాం

"కాబట్టి అన్యజనులలోనుండి దేవునివైపు తిరుగుచున్న వారిని మనము కష్టపెట్టక విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును గొంతుపిసికి చంపిన దానిని, రక్తమును, విసర్జించుటకు వారికి పత్రిక వ్రాసిపంపవలెను "[10] (వక్కాణింపు రచయితది) "జారత్వమును విసర్జింపవలెను "[11]

"అయితే విశ్వసించిన అన్యజనుల గురించి - వారు విగ్రహములకు అర్పించిన వాటి రక్తమును గొంతుపిసికి చంపిన దానిని జారత్వమును మానవలసినదని నిర్ణయించి వారికి వ్రాసియున్నామని వారికిచెప్పెను "[12]

పౌలు కొరింథీయులకు ఇలా వ్రాసెను -

"మీలో జారత్వమున్నదని వదంతి కలదు ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట అట్టిజారత్వము అన్యజనులనైనను జరగదు "[13]
"జారులతో సాంగత్యం చేయవద్దని నా పత్రికలో మీకు వ్రాసియుంటిని "[14]
"దేహము జారత్వము నిమిత్తముకాదు ప్రభువు నిమిత్తమే "[15]

"జారత్వమునకు దూరముగా పారిపోవుడి "[16]

పౌలు ఎఫెసీయులకు వ్రాస్తూ "మీలో జారత్వమేగాని యేవిధమైన అపవిత్రతయేగాని, లోభత్వమేగాని వీటి పేరైనను ఎత్తకూడదు ఇదే పరిశుద్ధులకు తగినది "[17]

పౌలు కొలసయ్యులకు వ్రాస్తూ ఇలా చెప్పినాడట -

"కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధన యైన ధనాపేక్షను చంపివేయుడి వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును "[18]

పౌలు థెస్సలొనీకయులకు ఇలా రాశాడు -

"మీరు పరిశుద్ధులగుటయే అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము [19]

వీటినిబట్టి పౌలు జారత్వ నిషేధంపై నొక్కి పెట్టినట్లు తోస్తున్నది

పాతనిబంధనలో పేర్కొనబడిన దైవజనులు, ప్రవక్తలు పెక్కు అపభ్రంశ కార్యములు చేసినట్లు దాఖలాలు ఉన్నాయి అబ్రహాము తన తండ్రి కుమార్తె అయిన శారాను వివాహమాడెను [20] తన భార్యను వ్యాపార వస్తువుగా వాడెను [21] ఆమెను అబీమెలెకు ఇచ్చెను [22] యాకోబు లాబాను కుమార్తె లయాను, ఆమెచెల్లెలు రాహేలును పెండ్లి చేసికొనెను [23]

"అబ్షాలోమునకు గుడారము వేయగా ఇశ్రాయేలీయులందరికి తెలియునట్లుగా అతడు తన తండ్రి ఉపపత్నులను కూడెను"[24]

వీటిని చెడ్డపనులకు దృష్టాంతరముగా చెప్పారని ఒక సమర్థన ఈ కాలపు క్రైస్తవ ప్రచారంలో కన్పడుతున్నది[25] అది కొంతవరకు సత్యమే కాని అట్టివారిని దైవజనులని పొగడుట వింతకదా!

జారత్వాన్ని, స్వైర విహారాన్ని ఎవరూ ప్రోత్సహించరు కాని పరిత్యాగం లేక విడాకులు (Divorce) లేనిరోజులలో భర్త దుర్మార్గుడయినపుడు వ్యభిచరించిన స్త్రీకి మరణదండన విధించటం అటవికన్యాయం జారత్వం విడాకులకు కారణభూతం కావచ్చు కాని దానిని నేరంగా పరిగణించటం స్త్రీలపట్ల వివక్షగా చెప్పక తప్పదు

వావి వరుసలు లేకుండా స్త్రీ పురుషులు సంపర్కం పెట్టుకునే కాలంలో, జన్మనిగ్రహసాధనాలు తెలియనందున స్త్రీ పురుషుల సంయోగ ఫలితంగా సంతానం కలిగె రోజుల్లో ఆరోగ్య సూత్రాలను మనస్సులో ఉంచుకొని సామాజిక శ్రేయస్సును కుటుంబశాంతిని లక్ష్యంగా పెట్టుకొని, ఇంకా రాజకీయ కారణాలను పురస్కరించుకొని జారత్వ నిషేధము తీవ్రంగా కొనసాగడం సహజమే ఆ విషయాన్ని అర్థం చేసుకోగలం కాని ఆనాటి సూత్రాలను యీ నాటికీ అమలు పరచలేము అమలు పరచరాదు దేశకాల పరిస్థితులు మారాయి స్త్రీ పురుషుల కలయిక విధిగా సంతానోత్పత్తికి దారి తీయనవసరంలేదు అలాంటి పరిస్థితుల్లో సామాజిక శ్రేయస్సుకు భంగం కానివిధంగా స్త్రీ పురుషుల వ్యక్తిగత అభిరుచులు ఆసక్తుల తీరునుబట్టి స్త్రీ పురుషసంబంధాలపై ఆంక్షలు పోవాలి ఉదాహరణకు భార్య చెల్లెలును వివాహమాడటం జారత్వం క్రైస్తవ సంప్రదాయ ప్రకారం హిందువులలో నిన్న మొన్నటివరకు ఒకనిభార్య సంతానవతియై చనిపోతే పిల్లల యోగక్షేమాలను చూడటానికి అంతకన్న తగినవ్యక్తి లేదనే భావంతో భార్య చెల్లెలిని ఆ పురుషునికి ఇచ్చి వివాహం చేయడం జరుగుతున్నది ఏదినీతి? ఏది అవినీతి? ఏది జారత్వం? దీనికి నిర్వచనం ఏది?

## 5 వ అధ్యాయం : రిఫరెన్సులు

| | | | |
|---|---|---|---|
| 1 | లేవీయకాండము | 20 | 11 |
| 2 | ,, | 20 | 12 |
| 3 | ,, | 20 | 14 |
| 4 | ,, | 20 | 17 |
| 5 | ,, | 20 | 19 - 21 |
| 6 | ద్వితీయోపదేశకాండం | 22 | 22 |
| 7 | ,, | 22 | 23 24 |
| 8 | ,, | 22 | 25 |
| 9 | ,, | 22 | 28, 29 |
| 10 | అపోస్తలుల కార్యములు | 15 | 20 |
| 11 | ,, | 15 | 29 |
| 12 | ,, | 21 | 25 |
| 13 | I కొరింధియనులకు | 5 | 1 |
| 14 | ,, | 5 | 9 |
| 15 | ,, | 6 | 13 |
| 16 | ,, | 6 | 18 |
| 17 | ఎఫెసీయులకు | 5 | 3 |
| 18 | కొలపయ్యులకు | 3 | 5 |
| 19 | I థెస్సలొనీకయులకు | 4 | 3 |
| 20 | ఆదికాండము | 20 | 12 |
| 21 | ,, | 12 | 11 - 19 |
| 22 | ,, | 20 | 2 - 18 |
| 23 | ఆదికాండము | 29 | 23 - 30 |
| 24 | II సమూయేలు | 16 | 2 |

25 పుట 14 – క్రైస్తవ కుటుంబము (ఎడట్టు బైబిలు స్టడీస్)

# 6 వివాహం

స్త్రీ జీవితంలో వివాహవ్యవస్థ ప్రముఖపాత్ర వహిస్తోంది అది పవిత్ర సంస్కారమని ఒక మతం అంటె మరొక మతం పవిత్రమైన ఒడంబడిక అని చెప్తున్నది మానవ సమాజ పరిణామంలో ఒక దశలో యేర్పడిన వ్యవస్థ అని మరికొందరు ప్రకటిస్తున్నారు ఇంతకూ ఈ వ్యవస్థ ఎందుకు ఉదయించినట్లు: లెక ఎందుకు రూపొందించబడినట్లు? వివాహంయొక్క ఉద్దేశ్యాలు ఏమిటి: దీనిద్వారా ఏం సాధించదలచారు? క్రీ పూ 1500 ఏళ్ళనాటి లక్ష్యమూ ఈనాటి లక్ష్యమూ ఒకటేనా? ఒక్క క్రైస్తవమతంలోనే 3500 ఏళ్ళలో లక్ష్యాలలో, ఆదర్శాలలో మార్పురాలేదా: రావటం అనివార్యమూ, అభిలషణీయమూ కాదా? ఇలా ఎన్నో మరెన్నో ప్రశ్నలు

పురుషుడి పెత్తనం సమాజంలో పెరుగుతున్న కొలదీ తనకు కల్గిన సంతానం ఎవరో నిర్ధారణగా తెలియటానికి అతడు ఆవేదన పడ్డాడు అందువలననే ‘ఈ స్త్రీ నా భార్య’ అని ప్రకటించుకోవటానికి సిద్ధపడ్డాడు ఆమె ఇతరులతో సంపర్కము పెట్టుకోవటం పాపమని చెప్పి అలాంటి సంబంధాన్ని నిషేధించాడు సాధారణంగా దేవుళ్ళు, ప్రవక్తలు, దైవజ్ఞులు,

మఠాధిపతులు, మఠాధికారులు అందరూ పురుషులే వారికి స్త్రీలబాధలు సమస్యలూ తెలియవు తెలిసినా స్త్రీలను గురించి పట్టించుకోవలసిన అవసరం వారికి అంతగా లేదు మోషె, ఏసు పురుషులే కనుకనే వారుచేసిన కట్టడులు పురుషులకు అనుకూలముగా ఉంటాయి, ఉన్నాయి

యూదాజాతి వివాహాన్ని సుఖానికి సాధనంగా ఊహించుకుంది లైంగికానందాన్ని నిరసించలేదు సంతానాభివృద్ధిని ఆశించింది పురుషుడు స్త్రీ సాహచర్యాన్ని అభిలషించాడు దానికోసం అతడు అనేక పద్ధతులను అన్వేషించాడు తనకు మాత్రమే సొంతంగా ఉండేలా పత్నులను, ఉపపత్నులను చేపట్టాడు ఇలా తనకు హాయి, తృప్తి కలిగేలా జీవితం వెళ్ళబుచ్చుకున్నాడు

మొదట్లో యెహోవా ఆదామును సృజించెను అతనితోడుకై తరువాత హవ్వను సృజించెను [1] ఇస్సాకునకు అబ్రహాము పెండ్లి చేయు తలచి తగిన కన్యను వెదకుటకై దాసుని పంపెను దేవుడు తన దూతను ముందుగా పంపి నీకు సహాయపడును అని అబ్రహాము చెప్పెను ఆ దాసుడు వెళ్ళి అబ్రహాము స్వదేశస్తులయిన అతని వంశస్థుల పిల్లను వెదకవలసి యుండెను రిబ్కాను కనుగొనెను ఆమెను తీసికొని వచ్చెను ఆమె ఇస్సాకును చూచి ముసుగు వేసుకొనెను ఇస్సాకు రిబ్కాను పరిగ్రహించెను. ఆమె అతనికి భార్య ఆయెను అతడు ఆమెను ప్రేమించెను [2] ఈ కథలో దేవునిపాత్ర ఎక్కువ రిబ్కావద్దకు దాసునికి దేవుడే దారిచూపెను యుద్ధంలో దొరికిన స్త్రీలను వివాహమాడుట మూడవపద్ధతి యాబేష్గిలాదు నివాసులపై దాడిచేసి పురుషసంయోగం నెరుగని నాలుగువందలమంది స్త్రీలను చెరపట్టి బెన్యామీయులకు ఇచ్చి పెండ్లి చేసిరి [3] ఒక స్త్రీ ప్రధానము కాని కన్య అయినచో ఆమెను బలాత్కరించి తరువాత ఆమెకు భర్త యగుట నాల్గవ విధానం [4] ఒకస్త్రీని ఒక పురుషుడు ఆశించినచో ఆమె భర్తను చంపి ఆమె విధవరాలు కాగా ఆమె అంగలార్పుకాలము పూర్తి అయిన తరువాత ఆమెను వివాహమాడుట

అయిదవ పద్ధతి దావీదు అటులచేసెను[5] కన్యను తండ్రివద్దనుండి కొనుగోలు చేయవచ్చును[6] ఒక స్త్రీ భర్త సంతానం లేక చనిపోతే అతని సోదరుడు ఆమెను పెళ్ళి చేసికొని పరిగ్రహించవలెను లేనియెడల ఆమె అతనిని బహిరంగముగా అవమానపరచవచ్చును[7] ఈ పద్ధతిద్వారా కూడ పురుషునికి భార్యలు లభించగలరు పండుగల సందర్భంగా చేరిన కన్యలను బలవంతముగా ఎత్తుకొనిపోవుట మరియొక పద్ధతి[8] ఇది హిందూ వివాహ విధానమయిన రాక్షస వివాహమునకు ప్రతిరూపము

## కన్యాత్వము

వివాహమాడగానే 'పురుషులబాధ' అనాడు అంతరించలేదు ఆనాటి సెక్స్ పరిజ్ఞానం స్వల్పముగుటవల్ల స్త్రీ యొక్క కన్నెపొరకు ప్రాధాన్యత ఇచ్చారు పురుషులు వారి భార్యలు పెండ్లినాటికి కన్యలుగా ఉండవలెనట కన్యలక్షణాలను కలిగియుండాలట అంటే పెళ్ళినాటికి ఆ స్త్రీ యొక్క కన్నెపొర చెదరి యుండరాదట ఆధునిక శరీరశాస్త్రజ్ఞానం ప్రకారము శీలవంతురాలయిన కన్యకకు అయినను కన్నెపొర చెదరి యుండవచ్చును దానికి కారణాలు అనేకం కాని పూర్వీకులు తమకు తెలిసిన కొద్దిపాటి జ్ఞానానికి విలువను ఇచ్చి కన్నెపొర విషయమై శ్రద్ధ వహించారు ఆమె తన కన్యాత్వమును రుజువు చేసుకోవలెనట అట్లు రుజువు చేసుకొనని యెడల ఆమె ఊరివారు ఆమెను రాళ్ళతో చావగొట్టవలెనట కన్యాత్వములేదని ఆరోపించిన భర్త తన వాదనను సమర్థించుకొనకపోతే - అంటే ఆ చిన్నదాని తండ్రి కన్యాత్వమునకు గురుతులున్న బట్టను పరచినచో - భర్తకు నూరు వెండిరూకలు అపరాధం వేసేవారు ఆ పైకము ఆమె తండ్రికి ఇవ్వవలెను[9] అంటే స్త్రీ దేహమూ, ఆమె కన్యాత్వమూ భర్త సొత్తు అన్నమాట

## వ్యభిచారము

ఒకడు మగనాలితో శయనించినచో ఆ పురుషుడు, స్త్రీయు చంప ఒడవలెను [10] ప్రధానము చేయబడిన కన్యతో ఒకడు శయనించినయెడల ఆమెను, ఆ పురుషుని రాళ్ళతో చావగొట్టవలెను [11]

## తండ్రికి కుమార్తెలపైగల హక్కు

తండ్రులు కుమార్తెలను తమ బాకీలు తీర్చుకునే నిమిత్తం విక్రయించ వచ్చును తమకు ఇష్టము వచ్చిన వారికి ఇచ్చి వివాహం చేయవచ్చును అంతేకాక కుమార్తెలను మూకజనం యొక్క కామ తృప్తికి బలిచేయ పూనవచ్చును [12] తండ్రి తన కుమార్తెను నిచపరచుటకు ఇతరపురుషులకు ఇవ్వవచ్చును [13]

## సంతానం కొరకు

సంతానాభివృద్ధిపై పూర్వపు సమాజాలు అన్నీ నొక్కిపెట్టాయి దాని తీవ్రతను గమనించాలంటే ఈ గాధను గమనించాలి లోతు తన కుమార్తెలతో ఒక గుహలోనుండెను ఆ కుమార్తెలకు లోకధర్మం ప్రకారం వివాహమయ్యే అవకాశము లేకపోయెను "మన తండ్రి ముసలివాడు. సర్వలోక మర్యాద చొప్పున మనతో పోవుటకు లోకములో ఏ పురుషుడును లేడు మన తండ్రికి ద్రాక్షరసము త్రాగించి అతనితో శయనించిన మన తండ్రివలన సంతానము కలుగజేసికొందము రమ్మని" అక్క చెల్లెలితో చెప్పెను చెల్లెలు సమ్మతించెను వారు అట్లు చేసిరి [14]

## బహుభార్యాత్వం, ఉంపుడుగత్తెలు

బహుభార్యాత్వం ప్రబలింది అనాడు సొలొమోను ఏడువందల మంది రాజకుమార్తెలైన భార్యలును, మూడువందలమంది ఉపపత్నులును

కలిగి యుండిరి,[15] "గిద్యోనుకు అనేకమంది భార్యలున్నందున కడుపున కనిన డెబ్బదిమంది కుమారులు అతనికి కలరు షెకెములోనున్న అతని ఉపపత్నియు అతనికి ఒక కుమారుని కనగా "[16] దావీదునకు అనేకమంది భార్యలు ఉపపత్నులు కలరు [17] దావీదుతో నాతాను యెహోవా మాటలుగా చెప్పినాడు "నీయజమానుని స్త్రీలను నీ కౌగిట చేర్చి "[18] దావీదు యొక్క పదిమంది ఉపపత్నుల కథ ఉంపుడు కత్తెల ఉనికిని ధృవపరుస్తుంది [19] పెక్కుమంది స్త్రీలు రాజాంతఃపురములో ఉండుటను గూర్చి ఎస్తేరులో చెప్పబడియున్నది [20] యెహోవా ఆజ్ఞలను తెలియ జేయునపుడు ప్రేమింపబడు భార్యను గురించి, ద్వేషింపబడు భార్యను గురించి చెప్పెను అంటే బహుభార్యాత్వం ఉన్నదని రుజువవుతున్నది [21]

స్త్రీలు అనేకమంది భర్తలను కలిగియుండరాదు మిండగాళ్ళను కలిగి ఉండరాదు పురుషులు పెక్కుమంది భార్యలను, ఉపపత్నులను కలిగి యుండవచ్చును భర్తలయెడ ద్రోహంగా ప్రవర్తించే భార్యలకు పరీక్షలు, శిక్షలు ఏర్పచారు "యాజకుడు మంటికుండతో పరిశుద్ధమైన నీళ్ళు తీసికొనవలెను నేలమీదనున్న ధూళిని కొంచెము తీసుకొని ఆ నీళ్ళలో వేయవలెను" చేదునీళ్ళను ఆమెచే త్రాగించును 'నీవు అపవిత్రురాలవయినచో నీ నడుముపడును నీ కడుపు ఉబ్బును' అనిచెప్పును ఆమె దోషి అయినచో ఆమె కడుపు ఉబ్బును [22] ఇచట నేలమీద ధూళిని అని చెప్పినపుడు పశువులు ఏదలిన మలమూత్రముతో కూడిన ధూళి అని వారి కుటుంబ జీవన సరళిని పట్టి తెలుతున్నది ఇట్లు అసహ్యకరమైన పరీక్షలచేత స్త్రీలను బాధించిరి మలమూత్రములతో కూడిన నీరును త్రాగిన ఎవరికైనను కడుపు ఉబ్బకమానదు కదా! స్త్రీ పురుషుని వస్తువు కనుక అతడు ఆమెను అలా హింసించవచ్చును అనాడు, అలా హింసించాడు

భర్త సుఖం కోసం, సంతానంకోసం భార్యలు తమ పనికత్తెలను భర్తవద్దకు పంపేవారు అబ్రహాముభార్య శారా అట్లుచేసెను [22 (a)] రాహేలు

భర్తను ఒప్పించి తన దాసియైన బిల్హాను సంతానము నిమిత్తం యాకోబు వద్దకు పంపెను [23] ఇట్లు ఉంపుడుగత్తెలతోనే కాక భార్యల దాసీలతో సాంగత్యం నెరపేవారు ఆనాడు

## భార్యల విధులు

ఘనురాలుగాని, అల్పురాలుగాని, స్త్రీలందరు తమ పురుషులను సన్మానించుదురు [24] ప్రతి పురుషుడు తన ఇంటికి అధికారిగా ఉండవలెను [25] అంతఃపుర స్త్రీలకు కావలా కాయుటకు నపుంసకులుండెడివారు [26] సుబుద్ధి కల భార్య యెహోవాయొక్క దానము [27] గుణవతియైన భార్య దొరుకుట అరుదు, అట్టిది ముత్యముకంటెను అమూల్యమైనది [28] గుణవతియగు భార్య చేయుపనుల జాబితా సామెతలు 31 అధ్యాయంలో చెప్పబడింది [29] పని చేయకుండ ఆమె భోజనం చేయదట తన వ్యాపారలాభము అనుభవముచే తెలిసికొనునట రాత్రివేళ ఆమె దీపము ఆరిపోదట తాను కూడ బెట్టిన ద్రవ్యము పెట్టి ద్రాక్షతోట నాటించును చేతులతో బలముగా పనిచేయును అంటే ఆమె బంతచాకిరీ చేయాలి పొదుపరిగా ఉండాలి పైకం కూడబెట్టాలి తన ఇంటివారికి భోజనం పెట్టాలి ఇలా ఆమెకు తీరిక లేకుండా విధులను నిర్ణయించారు ఆ కాలంలో

## క్రొత్తనిబంధన

అయినను జారత్వములు జరుగుచున్నందున 'ప్రతివానికి సొంత భార్య యుండవలెను' 'ప్రతి స్త్రీకి సొంత భర్త యుండవలెనని' పౌలు చెప్పియున్నాడు [30] పౌలు భావనను జాగ్రత్తగా గమనించవలెను వివాహం ఆనంద ప్రాప్తికోసం, జీవిత సంపూర్ణత్వం కోసం కాదు కేవలం జారత్వ నివారణార్థమే "నా వలె నుండుట మేలని పెండ్లికాని వారితోను, విధవరాండ్రతోను చెప్పుచున్నాను అయితే మనస్సు నిలుప లేనియెడల పెండ్లి చేసుకొనవచ్చును కామతప్తులగుటకంటె పెండ్లి చేసికొనుట మేలు" [31]

భార్యాభర్తల సంబంధాన్ని గురించి పౌలు ఎఫెసీయులకు రాసిన పత్రములో పేర్కొనియున్నాడు "స్త్రీలారా ప్రభువునకువలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి క్రీస్తు సంఘమునకు శిరస్సై యుండు లాగున పురుషుడు భార్యకు శిరస్సయి యున్నాడు క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు సంఘము క్రీస్తునకు లోబడినట్లుగా భార్యలు కూడ ప్రతివిషయములోను తమ పురుషులకు లోబడవలెను పురుషులారా మీరూ మీ భార్యలను ప్రేమించుడి మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను[32] (వక్కాణింపు రచయితది)

"ఆ అబద్ధికులు, వాతవేయబడిన మనస్సాక్షి కలవారై వివాహము నిషేధించుచు దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుదురు దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనినయెడల ఏదియు నిషేధింపతగినది కాదు"[33] అని పౌలు తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో ఉంది "దేవుడు పవిత్రము చేసినవాటిని దేనిని నీవు నిషిద్ధమైనవాటిగా ఎంచవద్దు" అని చెప్పబడి యుండుటవలన వివాహము పవిత్రమైనదిగా ఎంచవలెను.[34] వివాహము క్రొత్తనిబంధనలో నిషేధించలేదు కాని బ్రహ్మచర్యాన్ని ఉత్తమమైనదిగా పొగిడారు పైగా ఏసు, పౌలుల ఉదాహరణలు వివాహాన్ని నిందించకపోయినా ప్రోత్సహించలేదు వివాహం బలహీనులకు ఇవ్వబడిన అవకాశమని ఆర్యజెరోమ్ (క్రీశ 420) ప్రకటించాడు వివాహం కన్నా బ్రహ్మచర్యం మెరుగని యాంబ్రోజు (క్రీశ 397) అభిప్రాయపడ్డాడు

ప్రొటెస్టెంటు శాఖలో బ్రహ్మచర్యాన్ని విధిగా చెప్పలేదు కాని వివాహంలోని లైంగిక పవిత్రతను కాపాడాలన్నారు 'వివాహం మనవాళ్ళకు దేవుడిచ్చినవరం వ్యభిచారాన్ని తప్పించడానికి పెండ్లిమందు. కాని

ఇంద్రియలోలురు పోర్లాడే పందుల కొట్టం కాదు వివాహం' అని మార్టిన్ లూథర్ సెలవిచ్చాడు[35] "స్త్రీ పురుషుల మధ్య న్యాయసంబంధమైన సంబంధం పిల్లలకోసమే సుఖంకోసం కాదు పిల్లలను కనడం కాక సుఖమే ఆశయమైతే వారి చర్యకు వారు దుఃఖించాలి" ఇది పోప్ గ్రెగరీ (క్రీశ 597) ఉవాచ[36] 'చర్చి పెండ్లిని ఇష్టపూర్వకంగా అంగీకరించ లేదు అందువలన దానిని అనంగీకారమైనదిగా, అసహ్యంగా చిత్రించారు' అన్నాడు బెరట్రాండ్ రసెల్[37] "మానవ ప్రాణం సరఫరా చేయబడే స్త్రీ పురుషుల చర్యలు న్యాయసమ్మతం అవి ఉదాత్తమైనవీ, తగినవీ స్త్రీ పురుషుల సంకల్పాలతో నిమిత్తం లేకుండా అవి ఫలప్రదం కాకపోయినా అవి న్యాయసమ్మతం కాకపోవు ఎందుకంటే ఇద్దరి సంయోగాన్ని పటిష్టం చేసేవి కనుక" అని పోప్ పాల్ భావప్రకటన చేశారు[38] అంటే స్త్రీ పురుష సంయోగం న్యాయసమ్మతం అనేదాకా వచ్చింది క్రైస్తవం

వచ్చిన చిక్కల్లా క్రైస్తవమత ప్రచార గ్రంథాలలో వివాహం సాహచర్యం నిమిత్తమని, కుటుంబస్థాపన కోసమని, లైంగిక తృప్తికొరకని చెప్పి[39] వాటిని బైబిలు వాక్యాలతో సమర్థించ పూనటం అది హాస్యాస్పదం ఆదికాండంలోని ఆదాము హవ్వల కథనుండి సాహచర్యసూత్రాన్ని వెలికితీయ ప్రయత్నించటం అక్రమం యెహోవా ఆదాముకు ఇవ్వదలచినది కేవలము సావాసమే సర్పంయొక్క ప్రోత్సాహంవల్ల జ్ఞానోదయమయి వారిరువురు కూడిరి ఆదాము అవ్వల దాంపత్యజీవితాన్ని - సెక్స్ పరంగా - యెహోవా సంకల్పించలేదు 'పవిత్రులకు అన్నియు పవిత్రములు కనుక లైంగిక ప్రేమ పవిత్రమని' చెప్పుట పదాలకున్న అర్థాన్ని మరీ పొడిగించటం అవుతుంది కుటుంబ ప్రతిష్ఠాపనకన్న దైవభక్తికే ప్రాముఖ్యతను ఇచ్చింది క్రైస్తవము, భార్యాభర్తలిద్దరూ కలసి దైవప్రార్థన చేయవలెనని సూచింపబడింది "దేహము ప్రభువు నిమిత్తమే"[40] "అది పరిశుద్ధాత్మకు ఆలయం"[41] "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్ములను బ్రతిమాలుచున్నాను"[42] మరోచోట "మీ ఆత్మయు,

జీవమును శరీరమును, మన ప్రభువైన ఏసుక్రీస్తు రాకడ యందు నిందారహితముగాను సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడునుగాక[43] ఆధునిక జ్ఞాన భాండాగారంనుండి నేర్చుకొనవలసినవి తెలుసుకోకుండా ప్రాచీన గ్రంథాలకు భాష్యాలు చెప్పుకుంటూ పోతే ఆత్మవంచనకు బలియై పోగల ప్రమాదమున్నది

స్త్రీ పురుషునికి లోబడి యుండాలని పౌలు శాసించాడు ఈ మాట యీనాటి స్త్రీలకు అయిష్టంగా ఉంటుందని క్రైస్తవమత ప్రచారకులకు తెలుసు కాని పౌలు వాక్యాన్ని కాదనలేరు చివరకు మనస్సును సమాధానపరచుకొని యిలా వ్రాస్తున్నారు "అలా లొంగియుండుట నేటి ఆచారం కాకపోయినను అది దైవశాసనం,"[44] ఈ ఆదేశాన్ని లేక హితవును ఎంతమంది ఆధునిక స్త్రీలు - ఆలోచిస్తే - ఆమోదించగలరో!

పౌలు శరీరమును వేశ్యయొక్క అవయవముగా చేయవద్దన్నాడు[45] పురుషులను ఉద్దేశించి "వేశ్యతో కలిసినవాడు దానితో ఏక దేహమై యున్నాడని మీరెరుగరా" అన్నాడు[46] "మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నదిగాని జారత్వం చేయువాడు తన సొంత శరీరమునకు హానికరంగా పాపం చేయుచున్నాడు."[47]

గ్రీకు సనాతన చర్చి అధిపతి ఎథెనాగోరస్ "ఈ ప్రపంచంలోనికి పిల్లలను తేవటానికే మనలో ప్రతి ఒక్కరం భార్యను స్వీకరిస్తున్నాం క్షేత్రంలో విత్తం నాటి పైరుకోసం నిరీక్షించు రైతువంటివారము మనం" అనిచెప్పి వివాహంయొక్క ఉద్దేశ్యం సంతానప్రాప్తి మాత్రమేనని 1948 లో చెప్పగలిగాడు[48] ఇలా సంతానాన్ని కనడానికి ప్రాముఖ్యత ఇచ్చారు

1958 లో మతగురువుల సభలో 'సంతానం పొందడం ప్రాథమిక కర్తవ్యం' అనేదానిని తోసిపుచ్చారు, "వాళ్ళ (స్త్రీ పురుషుల) ప్రేమను గాఢతరం చేసేది, సంబంధాన్ని గట్టిచేసేది, వాళ్ళ శారీరక మానసిక

ఉద్రిక్తతను తగ్గించేది, వాళ్ళ వ్యక్తిగత వికాసానికి, ఐక్యతకు దోహదం చేసేది, అలాంటి సంభోగం కుటుంబం మొత్తానికి లాభదాయకం" అనేదాకా వచ్చారు కొందరు క్రైస్తవులు 'లేడీ ఛాటర్లీస్ లవర్' అనే పుస్తకాన్ని నిషేధించిన కేసులో ముద్దాయి తరఫున వూల్‌విచ్ బిషప్ రాబిన్ సన్ ఉత్తరసాక్ష్యం చెప్పాడు "ప్రేమించు నీ యిష్టంవచ్చిన పని చెయ్యి" అన్న అగస్టీన్ వాక్యానికి ఉదార భాష్యం చెప్పాడు "దీనిని దాని స్వరూపాన్ని బట్టి చెడుగా నిర్ణయించలేము పెండ్లికి పూర్వం లైంగిక సంబంధాలు గాని, విడాకులుకాని వాటంతట అవి తప్పుకావు పాపంకాదు 100 కి 99 కేసులలో అది నిజం కావచ్చు కాని అంతర్గత కారణాలవల్ల మాత్రం కాదు అంతర్గతంగా చెడు ఏమంటే ప్రేమలేకపోవడమే" అని చెప్పాడు రాబిన్‌సన్[49] ఈ భావాలు కలవారిని తీవ్రవాద (Radical) క్రైస్తవులనవచ్చు ఏదైనా మౌలికమైన వాక్యాలు విరుద్ధంగా ఉంటే ఉదార భాష్యాలు చెప్పుకుని తృప్తిపడటం ప్రమాదకరధోరణి అవుతుంది

క్రైస్తవుల వివాహాలలో జరిగే ప్రమాణాలను గుర్తించటం అవసరం 'నేను నిన్ను ప్రేమించి, గౌరవించి, నీకు విధేయురాలుగా ఉంటాను' అని వధువు అంటుంది 'నేను నిన్ను ప్రేమిస్తాను, నాదిగా భావించుకుంటాను' అని వరుడు అంటాడు ఆధునిక క్రైస్తవ ప్రచారక గ్రంథాల్లో సంబంధాన్ని ఇలా చిత్రించారు

| | భర్త | భార్య |
|---|---|---|
| హోదా | అధికారి, యజమాని | విధేయురాలు |
| బాధ్యత | ప్రేమించుట, తనదిగా భావించుట, పోషించుట | గౌరవించి, పూజ్యభావం ప్రదర్శించుట |
| మౌలికలక్షణం | ఏకత్వం | ఏకత్వం[50] |

వ్యభిచారము ఇప్పటికీ నింద్యమే అట్లనుట సహేతుకమే స్త్రీ యొక్క శరీరము భర్తది అనే క్రైస్తవ భావనవల్ల కాక స్త్రీ పురుషుల పరస్పర విశ్వాసానికి అఘాతమనే భావంతో దానిని ఖండిస్తున్నాం ఖండించాలి

పాత నిబంధన కాలములో సంతానం లేకుండా ఏ పురుషుడైనా చనిపోతే అతనిభార్య అతని సహోదరుని వివాహమాడి సంతానం పొంద వచ్చును ఈ ఆచారం క్రీస్తు నాటికి ఉంది అందువలన సద్దూకయ్యులు కొందరు దానివిషయమై చిక్కుప్రశ్న వేసి ఏసును ఇబ్బంది పెట్టజూచిరి దానికి డొంకతిరుగుడు సమాధానం చెప్పి ఏసు తప్పించుకొనెను ఏదైనను ఈ ఆచారము తరువాత నశింపు అయినది [51] దీనినే నియోగం అనే పేరుతో హిందూ యిజంలోకూడా మనువు ప్రతిపాదించాడు ఆనాడు

భారత క్రైస్తవ సమాజంలో వివాహానికి పూర్వం కన్యాత్వ రక్షణ చేసుకోవాలనే ఉద్బోధ సాగుతున్నది ప్రధానమయిన తరువాత కూడ స్త్రీ పురుషులు ఆకర్షణీయమైన లైంగిక చర్యలకు గడంగరాదని హితవు చెప్పబడుచున్నది దానికి ఆధారముగా "ప్రతి దానికి సమయము కలదు ఆకాశముక్రింద ప్రతి ప్రయత్నమునకు సమయము కలదు పుట్టుటకు చచ్చుటకు, కౌగిలించుటకు కౌగిలించుట మానుటకు యుద్ధము చేయుటకు సమాధానపడుటకు"[52] ఇలాంటి హితవు క్రైస్తవ మత ప్రచార గ్రంథాలలో ఉంటున్నది [53] క్రైస్తవ సమాజాలు మారుతున్నాయి వివాహపూర్వ కన్యాత్వంపై బ్రిటను అమెరికాలలో అంత శ్రద్ధలేదు ఏదైనను దీనిపై అభిప్రాయం దేశ కాల పాత్రలనుబట్టి ఒరులకు నష్టమూ, ఇబ్బందీ కలుగరాదనే సూత్రాన్ని బట్టి ఉంటుంది, ఉండాలి

క్రైస్తవ వివాహం తతిమ్మా మత వివాహాలకంటే ఉత్కృష్టమయిన దేమీ కాదు తతిమ్మా మతవివాహాలవలె ఇందులోనూ పురుషాధిక్యతా భావం ప్రబలంగా ఉంది సంతాన ప్రాప్తిమీద, దైవపూజమీద నొక్కు కనబడుతున్నది స్త్రీ పురుషుల మధ్య పరస్పర విశ్వాసం, సన్నిహితత్వం,

మేధోపరమైన, ఉద్వేగ పరమైన సంయోగం, లైంగికానందం వీటికి ప్రాధాన్యత తక్కువగా కన్పట్టుతున్నది వివాహమాడటం, సంతానం కనడం, కాపురం చేయటం సర్వమూ దేవుని కొరకే పరలోక ప్రాప్తి కోసమే ఈ భావం ఐహికానందాన్ని వమ్ము చేస్తున్నది భార్యా భర్తలను యెహోవాకు బలి చేస్తున్నది

రోమను సామ్రాజ్యకాలంలో వివాహం మూడు రకాలుగా జరిగేది పదిమంది సాక్షుల ఎదుట మతగురువు చేత పెళ్ళి, స్త్రీ పురుషునితో ఒక సంవత్సరం కాపురంచేస్తే పెళ్ళి అయినట్లు లెక్కగా ఒకర్ని ఒకరు డబ్బిచ్చి కొనుగోలు చేయటం ద్వారా వివాహాలు జరిగేవి యూదా జాతివారిలో తండ్రి నియమించిన వరుని వధువు విధిగా వివాహమాడాలి వివాహం మతకర్మయుతమైంది సాధువులసంఖ్య పెరిగింది మరోవైపు వ్యభిచారం సాగింది స్త్రీలు క్రైస్తవాన్ని స్వీకరించారు స్త్రీలు పాల్గొనకుండా ప్రపంచం మొత్తంమీద ఏ ఉద్యమమూ సాగలేదు అనేకమంది స్త్రీలు రాజులను క్రైస్తవంలోకి మార్చడానికి రాణులు సాయపడ్డారు హంగ్‌రీలో మున్ముందుగా క్రైస్తవాన్ని స్వీకరించారు కాని స్త్రీలు సంపాదించుకున్నదేమిటి? పురుషాధిక్యత హింస, అనుమానాలు పెళ్ళిని చర్చి చేపట్టింది పెళ్ళిళ్ళలో స్త్రీలకు దాస్యాన్ని చేకూర్చింది

ఈనాడు క్రైస్తవ వివాహాలు భారత క్రైస్తవ వివాహ శాసనం (1872) క్రింద జరుగుతున్నాయి వధూవరులలో ఏ ఒకరు కాని ఇద్దరు కాని క్రైస్తవులయితే వారి వివాహం ఈ శాసనం క్రింద జరుపవచ్చును వివాహాన్ని చేయటానికి ఐదుగురు అధికారులై యున్నారు ఏదో ఒక చర్చిలో మతగురువు, స్కాట్లండ్ చర్చిలో మతగురువు, ఈ శాసనం క్రింద నియమింపబడిన వివాహ అధికారి, భారత క్రైస్తవుల మధ్య వివాహాలకు సర్టిఫికెట్లు ఇవ్వడానికి ప్రభుత్వాధికారాన్ని పొందినవారు ఈ 5 గురిలో ఎవరైనా పెండ్లి జరిపించవచ్చును రాష్ట్ర ప్రభుత్వము ఏ క్రైస్తవుని అయినా వివాహాల రిజిష్ట్రారుగా నియమించవచ్చును జిల్లాలో ఒకే వివాహాల రిజిష్ట్రారు ఉండి అతని పదవి ఖాళీగా ఉన్నా లేక అతడు

అస్వస్థుడుగా ఉన్నా జిల్లా మెజస్ట్రేటు వివాహాల రిజిస్ట్రారుగా వ్యవహరించవచ్చును సాధారణంగా వివాహం ఉదయం ఆరుగంటలనుండి సాయంత్రం ఏడుగంటలలోపున జరుపవలెను సాధారణంగా ఇంగ్లండు చర్చి మతగురువు ఆవరణలోనే వివాహం జరుపవలెను ఒక నెలరోజులు వధూవరులలో ఒకరు ఒక ప్రదేశంలో కాపురమున్నచో తమ వివాహానికి నోటీసు ఇవ్వగలరు అది ప్రకటింపబడుతుంది వధూవరులలో ఎవరైనా మైనరైనచో వారి తండ్రి లేక సంరక్షకుని సమ్మతి కావలెను శాసనం యొక్క 5 లేక 6 వ భాగం క్రింద కాక ఇతరత్రా జరిగే వివాహాలలో వధూవరులలో ఏ ఒకరైనగాని ఇద్దరైనగాని క్రైస్తవమతస్థులై యుండాలి 6 వ భాగం క్రింద వివాహమాడదలిస్తే వరునికి 21 సంవత్సరాలు నిండాలి ఇద్దరు సాక్ష్యులఎదుట, దేవునిపేర, ఏసుక్రీస్తు పేరవారు ప్రమాణాలు చెయ్యాలి పెండ్లి నాటికి వధూవరులలో ప్రతి ఒక్కరికి భార్యగాని భర్తగాని బ్రతికి యుండరాదు 6 వ భాగం క్రింద వివాహం చేసుకునే వదూవరులు ఇరువురు క్రైస్తవులై యుండవలెను ఈ శాసనం పురాతనమైనది దీనిని మార్పుచేయవలసి యున్నది 'లా' కమిషన్ మార్పులు సిఫారసు చేసినది కాని ఇంతవరకు తత్సంబంధమైన కృషి ఏమీ జరుగలేదు

# 6 వ అధ్యాయం : రిఫరెన్సులు

| | | |
|---|---|---|
| 1 | ఆదికాండము | 2 18 |
| 2 | ఆదికాండము | 24 3 - 65 |
| 3 | న్యాయాధిపతులు | 21 10 - 14 |
| 4 | ద్వితీయోపదేశ కాండము | 22 28, 29 |
| 5 | II సమూయేలు | 11 - 2 - 27 |
| 6 | నిర్గమ కాండము | 21 7, 8, 9 |
| 7 | ద్వితీయోపదేశ కాండము | 25 5 - 10 |
| 8 | న్యాయాధిపతులు | 21 19 - 24 |
| 9 | ద్వితీయోపదేశకాండము | 22 13 - 21 |
| 10 | ,, ,, | 22 22 |
| 11 | ,, ,, | 22 23, 24 |
| 12 | ఆదికాండము | 19 1 - 8 |
| 13 | న్యాయాధిపతులు | 19 23 - 25 |
| 14 | ఆదికాండము | 19 30 - 38 |
| 15 | I రాజులు | 11 3 |
| 16 | న్యాయాధిపతులు | 8 30, 31 |
| 17 | II సమూయేలు | 5 13 |
| 18 | II సమూయేలు | 12 8 |
| 19 | ,, ,, | 20 3 |
| 20 | ఎస్తేరు | 2 2, 12 - 14, 17 |
| 21 | ద్వితియోపదేశకాండము - | 21 15 |
| 22 | సంఖ్యాకాండము | 5 21, 22, 27 |
| 22 | (a) ఆదికాండము | 16 1 - 6 |
| 23 | ,, | 30 1 - 5 |
| 24 | ఎస్తేరు | 1 20 |
| 25 | ఎస్తేరు | 1 22 |

26 ఎస్తేరు 2 3
27 సామెతలు 19 14
28 ,, 31 10
29 ,, 31 13 - 31
30 I కొరింథీయులకు 7 2
31 ,, ,, 7 8, 9
32 ఎఫెసీయులకు 5 22 - 33
33 తిమోతీకి 4 3 - 5
34 అపోస్తలుల కార్యములు 10 15
35 'కాంట్రవర్సీ' హెక్టర్ హాటను
36 ,,
37 ,,
38 ,,
39 సెక్స్, లా అండ్ మ్యారేజి
40 I కొరింథీ - 6 13
41 I కొరింథీ 6 20
42 రోమా 12 1
43 I థెస్సలొనీకయులకు 5 23
44 సెక్స్, లా అండ్ మ్యారేజి పుట 49
45 I కొరింథీ - 6 15, 17
46 ,, 6 16
47 ,, 6 18
48 వుమెన్ అండ్ ఎథియిజం పుట 15
49 కాంట్రవర్సీ హెక్టర్ హాటన్ - ఈ పుస్తకంలో 'చరిత్రలో క్రైస్తవం' అనే అధ్యాయం
50 క్రిష్టియన్ ఫామిలీ, 3 వ అధ్యాయం - ఎడల్టు బైబిలు స్టడీస్
51 లూకా 20 27 - 40
52 ప్రసంగి 3 1 - 8
53 "సెక్స్, లా అండ్ మ్యారేజి"

7

# విడాకులు, మనవర్తి, పునర్వివాహం

ఎవరి హోదాతోను నిమిత్తం లేకుండా అందరూ చేరవచ్చునని చెప్పటం వల్ల క్రైస్తవం రోములో పెరుగనారంభించింది రోమను శాసనాలు కుటుంబాలను గురించి ఆలోచించాయి కాగా ఒక్క రోమన్ చక్రవర్తి జష్టినియన్ మాత్రం ఇలా అన్నాడు "పెళ్ళి ప్రేమమీద ఆధారపడుతుంది కనుక ప్రేమ ఎగిరిపోతే పెళ్ళి రద్దుకావాలి" ప్రొటెస్టెంటు మతం వచ్చేవరకు మళ్ళీ ఇలాంటి అభిప్రాయం వినపడలేదు

కొన్ని శతాబ్దాలు పోయిన తరువాత కాని పెళ్ళిని క్రైస్తవమతం పట్టించుకోలేదు తరువాత పెళ్ళి ప్రమాణాలను చేయించే బాధ్యతను చర్చి స్వీకరించింది విశ్వాసం అనే భావాన్ని జోడించింది దాంతో పెళ్ళిని రద్దు చేయటానికి వీలులేని స్థితి కలిగింది ఆర్య అగస్టిన్ వల్ల పెళ్ళి ఒప్పందం కాకుండా పవిత్ర సంస్కారపు స్థాయికి చేరింది ముందు లౌకిక వివాహాలు జరిగేవి తరువాత చర్చి ఆమోద ముద్ర వేసేది క్రీశ 907 నాటికి 'పెళ్ళిని రద్దు చేయరాదు' అనేభావం గట్టిపడింది 11 వ శతాబ్దం నాటికి పెళ్ళి సప్తపవిత్ర కర్మలలో ఒకటయింది

కేథలికు దృష్టి ప్రకారం పెళ్ళి పిల్లలను కనడానికి, మానవ జీవితాన్ని పవిత్రం చేసుకోవడానికి ఉద్దేశింపబడినది భగవంతుని సన్నిధిలో పెళ్ళి జరగాలి

వివాహాలు దేవునిచేత నిర్ణయింపబడతాయనే భావన ఉన్నందున విడాకులను మానవమాత్రులు రద్దు చేసే ప్రశ్నలేదు చనిపోయిన తర్వాత స్వర్గంలో ఒకవ్యక్తి అనేకమంది భార్యలను కాని భర్తలనుకానీ కలిసే అవకాశం, తద్వారా కల్గే చికాకు లేకుండా చేయటానికి విడాకులను కాదన్నారు

రిఫర్మేషను కాలంవరకు పశ్చిమ యూరపు మత శాసనాలక్రిందనే ఉంది పెండ్లి విషయంలో లూథర్ కాల్విన్‌లు దేశరాజ్యాల అధికారాన్ని బలపరిచారు మరణం మాత్రమే వివాహాన్ని రద్దుచేయగలదనే అభిప్రాయాన్ని త్రోసిరాజన్నారు ప్రొటెస్టెంటులు, వివాహాన్ని పవిత్ర సంస్కారంగా పరిగణించటం మానివేశారు అందువల్ల పెండ్లి, విడాకులు అనే వాటిపై వ్యక్తిగత దృష్టి సారించారు దంపతులలో ఒకరు వ్యభిచరిస్తే విడాకులు పొందడానికి అది కారణంగా అంగీకరించబడింది ఇంగ్లండు రాజు ఎనిమిదవ హెబ్రీ తన భార్య కాథరీనును వదలివేయాలనుకుంటే పోపు సమ్మతించకపోతే ఇంగ్లండులో ప్రొటెస్టెంటు మతశాఖ ఉద్భవించింది

1563 లో ట్రింట్‌లో మతగురువుల సమావేశం జరిగింది మత గురువుల ఆధ్వర్యంలో జరిగే వివాహాన్ని మాత్రమే చర్చి గుర్తిస్తుందని తీర్మానించారు ఫ్రెంచి విప్లవం జరిగేవరకు వివాహం మత తంతులోనే సాగింది 1792 లో ఉదారమైన విడాకుల శాసనం వచ్చింది వ్యక్తి తన భవిష్యత్తును తనే నిర్మించుకోవాలనే భావనకు అనుగుణంగా విడాకులు పొందే పద్ధతి కావాలన్నారు చర్చికి ప్రభుత్వానికి మధ్య పోటీ వచ్చింది మత తంతు ముందుగా జరిగే ఆ పెండ్లి చెల్లదనేదాకా వచ్చింది మార్పు

క్రైస్తవ సంస్కారవాదులు వివాహంలో స్నేహానికి విలువ ఇచ్చారు బ్రహ్మచర్యం కన్నా గృహస్థాశ్రమం గొప్పదని ప్రకటించారు పౌలు భావానికి విరుద్ధంగా వీరు సంచరించారు

ప్రొటెస్టెంట్ల లో తీవ్రవాదులయిన ప్యూరిటనులు కొన్ని సంవత్సరాలు ఇంగ్లండులో బలపడ్డారు సంస్కారవాదులు భావాలను త్రోసిరాజన్నారు మత తంతుకు ప్రాధాన్యత ఇవ్వసాగారు దేవునిపట్ల విశ్వాసం ప్రథమ స్థానం అలంకరించింది సమష్టి ప్రయోజనాలకోసం వ్యక్తిత్వ వాంఛను చంపుకోవటం మంచిదని ప్రచారం జరిగింది ప్యూరిటన్ల దృష్టిలో పెండ్లి అందరికీ సంబంధించిన విషయం అందరూ ఆ సంస్కారానికి లోను కావలసిందే

12 వ శతాబ్దంలో వ్యాప్తి చెందిన అమలిన శృంగార భావన 19 వ శతాబ్దంలోని రొమాంటిక్ ఉద్యమంగా రూపొందింది 12 వ శతాబ్దంలో వివాహ బంధానికి వెలుపలి ఉన్నవ్యక్తితో లైంగిక సంబంధం నింద్యం కనుక ప్రేమ సాఫల్యత అసాధ్యంగా కన్పడింది ఉద్వేగం, విశ్వాసం ఈ రెంటిమధ్య వివాహ స్వభావము కొట్టుమిట్టాడింది [1] వివాహ బంధంలో ఉద్వేగం, విశ్వాసం నశిస్తే విడాకులు తప్పనిసరి అయిన స్థితి వచ్చింది ఇది వివాహముయొక్క విడాకులయొక్క, పరిణామచరిత్ర

పాతనిబంధన కాలంలో పురుషుడు స్త్రీకి పరిత్యాగ పత్రం రాసి యిచ్చి తనయింటనుండి ఆమెను పంపివేసేవాడు ఆమెయందు మానభంగ సూచన కన్పడితే అలా చేయవచ్చు తరువాత ఆమె మరల వేరొక పురుషుని వివాహమాడవచ్చు రెండవ పురుషుడు చనిపోయిన యెడల ఆమెను మొదటిపురుషుడు తిరిగి వివాహమాడరాదు [2] (ద్వితీయోపదేశకాండము 24 1 - 4)

పురుషుడు పరిత్యాగ పత్రము వ్రాసి యిచ్చినపుడు భార్యకు మనవర్తి విషయమై నిబంధనలు లేవు స్త్రీ పురుషునికి విడాకులివ్వ వీలు లేదు పురుషుడు మాత్రము భార్యను తేలికగా వదలించుకొనవచ్చును పురుషుడు యుద్ధములో చెరపట్టి తెచ్చిన స్త్రీని ఆమె తన తల్లిదండ్రులను గూర్చి ఒక నెలరోజులు ప్రలాపం చేసిన తదుపరి అతడు ఆమెను వివాహ మాడవచ్చును "నీవు ఆమెవలన సంతుష్టి పొందనియెడల ఆమె మనస్సు వచ్చినచోటికి సాగనంపవలెను గాని నీవు ఆమెను ఎంతమాత్రము వెండికి అమ్మకూడదు [3] (ద్వితీయోపదేశకాండము 21 10 - 14) అబ్రహాము తన భార్య అయిన శారా యొక్క దాసి హాగరుతో సంభోగించగా ఆమెకు సంతానం కలిగెను తరువాత హాగరును వెళ్ళగొట్టమని శారా కోరెను ఆమె కోరికను మన్నించి "కాబట్టి తెల్లవారినప్పుడు అబ్రహాము లేచి ఆహారమును నీళ్ళతిత్తిని తీసికొని ఆ పిల్లవానితో కూడ హాగరునకు అప్పగించి ఆమె భుజముమీద పెట్టి ఆమెను పంపివేసెను "[4] (ఆదికాండము 21 8 - 14) అన్యదేశ స్త్రీలను ఇశ్రాయేలీయులు పెండ్లి చేసుకొనగా వారిని విసర్జించమని యాజకుడైన ఎజ్రా దేవుని పేరుతో ఇశ్రాయేలీయులకు ఆదేశించెను వారు అట్లుచేసిరి [5] (ఎజ్రా 10 2 - 17) అన్యస్త్రీలను ఇశ్రాయేలీయులు వివాహమాడితే పవిత్రతను కాపాడే నిమిత్తం వారిని వదలి పెట్టమని నెహెమ్యా వారికి ఆజ్ఞయిచ్చెను [6] (నెహెమ్యా 13 23 - 30)

## క్రొత్తనిబంధన

'తన భార్యను విడనాడు వాడు ఆమెకు పరిత్యాగ పత్రిక యివ్వ వలెనని చెప్పబడియున్నది కదా! నేను మీతో చెప్పునదేమనగా — వ్యభిచార కారణమును బట్టిగాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు, విడనాడబడిన దానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు "[7] (మత్తయి 5 . 31, 32)

"తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసుకొనువాడు తాను విడనాడిన ఆమె విషయమై వ్యభిచరించిన వాడగును మరియు స్త్రీ తన పురుషుని విడనాడి మరియొకనిని వివాహం చేసుకొనిన యెడల ఆమె వ్యభిచరించునదగునని (ఏసు) వారితో చెప్పెను '[8]

పరిసయ్యులు ఏసును శోధింపవలెనని అనేక ప్రశ్నలు వేసిరి పరిత్యాగ పత్రికను వ్రాసియిచ్చి భార్యను విడినాడుమని మోషే ఎందుకు చెప్పెనని వారు ప్రశ్నించిరి "ఆయన (దేవుడు) – సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు।– ఇందు నిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏక శరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను । అందుకు వారు – అలాగైతే పరిత్యాగ పత్రికనిచ్చి ఆమెను విడనాడుమని మోషే యెందుకు ఆజ్ఞాపించెనని వారాయనను అడుగగా । ఆయన – మీ హృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని ఆదినుండి అలాగు జరుగలేదు । మరియు వ్యభిచారము నిమిత్తమె తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసికొనువాడు వ్యభిచారం చేయుచున్నాడనియు, విడనాడిన దానిని పెండ్లి చేసుకొనువాడు వ్యభిచారం చేయుచున్నాడనియు మీతో చెప్పుచున్నానని వారితో ననెను। "[9] (మత్తయి 19 5 – 9)

"వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను వేశ్యాసంగులకును, వ్యభిచారులకును, దేవుడు తీర్పు చెప్పును '[10] (హెబ్రీయులకు 13 4) దీనిని బట్టి వివాహ బంధాన్ని తేలికగా తీసిపారవేయరాదని అర్థం తెలుతున్నది

అవిశ్వాసితో విశ్వాసికి పొత్తుకుదరదు [11] కనుక అవిశ్వాస స్త్రీలను వివాహమాడవద్దని ఆనాటి క్రైస్తవ ప్రచారము పాతనిబంధనలో

చెప్పబడిన 'అన్యస్త్రీల విడనాడుము' అనే వాక్యాన్ని పొడిగించటమే ఇది కాగా అవిశ్వాసులను విడనాడుమని చెప్పిన వాక్యము కాకరాదు

విడాకులకోసం స్త్రీలు చేసిన పోరాటాల ఫలితంగా యిరోపా, అమెరికాలలో విడాకులు పూర్వంకన్న తేలికగా - అంటే వ్యభిచారం ఒక్కటే కాక ఇతర కారణాలకు కూడా లభిస్తున్నాయి మనస్సులు కలవలేదనేది కూడ కారణభూతంగా నిర్ణయించారు విడాకులివ్వటానికి

భారతదేశ పరిస్థితి వేరు బ్రిటిషువారిచే పరిపాలింపబడిన దేశం కనుక ఆలాటి బ్రిటిషు ఆచారాలను అనుసరించి విడాకుల చట్టము రూపొందించింది అది భారత విడాకుల చట్టము (Indian Divorct Act 1869 - 1869 లోని కేంద్రపు నాలుగవ శాసనం) అని పిలువబడుచున్నది అది ఎంతో పురాతనమయినది ఈలోగా బ్రిటిషువారు తమ మాతృ దేశములో తమ శాసనాలను ఎంతో సరళంగా, ఉదారంగా మార్చుకున్నారు కాని 1947 లో వారు వెళ్ళిపోయే వరకు దీనిని మార్చటానికి వారు పూనుకోలేదు 1950 లో భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చింది మౌలికహక్కులు అందులో పొందుపరచబడినాయి 1869 శాసనపు నిబంధనలు మౌలికహక్కులకు వ్యతిరేకంగా ఉన్నాయి అయినా ఇంతవరకు ఆ శాసనం మార్చుకాలేదు అల్పసంఖ్యాకుల మత ధర్మ శాసనాలను వారి సమ్మతి లేకుండా మార్చరాదనే పొరపాటు అభిప్రాయంతో స్వదేశ ప్రభుత్వాలు కూడా దీని సవరణ విషయమై పట్టించుకోవటం లేదు వివాహం లౌకిక ధర్మమయినపుడు దానిని మతధర్మ శాసనాలకు ఎందుకు బలిచేయాలో అర్థం కావడంలేదు ఇటీవల భారతదేశపు సుప్రీంకోర్టు ఈ శాసనం పాతదని, బూజుపట్టినదని, కాలం చెల్లినదని అభిప్రాయ ప్రకటన చేసింది 'ప్రగతిశీలమైన ప్రభుత్వం మాది' అని చెప్పుకునే వారు ఇలా ఉపేక్షించటం క్షంతవ్యం కాదు

## 1869 విడాకుల శాసనంలో లోపాలు

(1) ఇరుపార్టీలలో ఎవరో ఒకరు క్రైస్తవమతానికి చెంది ఉండాలి ఈ క్లాజు విషయంలో ఇంకా స్పష్టత ఉండాలి ప్రత్యేక వివాహ శాసనం క్రింద వివాహితులు కాని వారికి చెల్లుతుంది అని వ్రాయాలి

(2) స్త్రీ పురుష వివక్ష ఉంది భార్య వ్యభిచరించినదనే కారణాన భర్త విడాకులు కోరవచ్చును. కాని భార్యకు ఇబ్బందులు అధికం ఆమెకు విడాకులు కావాలంటే ఆమె రెండు కారణాలను సూచించి రుజువు చేయాలి,

(I) భర్త మతం మార్చుకొని మరొక స్త్రీని వివాహమాడుట

(II) వ్యభిచారమే కాక దగ్గర బంధువులతో వ్యభిచారం,

(III) వ్యభిచారము + ద్వితీయ వివాహము,

(IV) మరొక స్త్రీతో వివాహము + వ్యభిచారము,

(V) స్త్రీని చెరచుట, ఏకలింగ సంపర్కము, లేక జంతువుతో లైంగిక సంపర్కం,

(VI) వ్యభిచారము + భార్యయెడ క్రూరమైన నడవడి,

(VII) వ్యభిచారము + సహేతుకమైన కారణము లేకుండా రెండు సంవత్సరాలు భార్యను విడనాడుట

(3) విడాకులకోసం దరఖాస్తు జిల్లా జడ్జీ కోర్టులో పెట్టుకోవలెను సబ్ కోర్టులో అయితే మంచిది

(4) జిల్లా జడ్జీ ఉత్తరవును హైకోర్టు ధృవపరిస్తేనే అది చెల్లుతుంది ఇది ఆలస్యానికి కారణ భూతమవుతుంది

(5) హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు ధర్మాసనంలో కూర్చొని తీర్పు చెప్పాలి ఇది అంత త్వరగా జరుగదు

(6) కాపురమునకు రమ్మనమనే ఉత్తరువును పొంది, ఆ ఉత్తరువును ఆమోదించి లోబడని వ్యక్తిపై ఆస్తి జప్తుచేయుటద్వారా అమలు జరుపుటకు హక్కు ఉన్నది ఈ బలవంతం ఆధునిక న్యాయ సూత్రాలకు విరుద్ధము

(7) భార్యతో వ్యభిచరించిన వానినుండి భర్త నష్టపరిహారం పొంద వచ్చును భార్య దేహం భర్తది అనే ఆటవిక సూత్రఫలితమది ఇలా ఎన్నో ఇతర లోపాలు కూడా ఉన్నాయి ఈ శాసనంలో [12]

## పునర్వివాహము

ఈనాడు విడాకులు పొందిన క్రైస్తవ స్త్రీ పురుషులు మరల వివాహ మాడవచ్చును

భర్త చనిపోయినపుడు స్త్రీ మరల వివాహమాడవచ్చును పాత నిబంధన రూతు కథలో ఇది ద్యోతక మవుతుంది అంతేగాక క్రొత్త నిబంధనలో ఇలా ఉంది "మనుష్యుడు బ్రతికినంతకాలమే ధర్మశాస్త్ర మతనిమీద ప్రభుత్వము చేయుచున్నదని మీకు తెలియదా? ధర్మశాస్త్రము ఎరిగిన మీతో మాటలాడుచున్నాను। భర్త గల స్త్రీ బ్రతికి యున్నంత వరకే ధర్మశాస్త్రం వలన అతనికి బద్ధురాలుగాని భర్త చనిపోయినయెడల భర్తవిషయమైన ధర్మశాస్త్రమునుండి ఆమె విడుదల పొందును। కాబట్టి భర్త బ్రదికియుండగా వేరొక పురుషుని చేరినయెడల వ్యభిచారిణి యనబడును గాని, భర్త చనిపోయినయెడల ఆమె ధర్మశాస్త్రమునుండి విడుదల పొందెను గనుక వేరొక పురుషుని వివాహం చేసికొనినను వ్యభిచారిణి కాకపోవును।"[13] ఈ సందర్భంగా విధవా వివాహానికి సమ్మతించిన క్రైస్తవం హిందూమతం కన్న మెరుగు బ్రిటిషువారి ధర్మమా యుని హిందూ విధవల పునర్వివాహ శాసనం (1856) వచ్చి వరకు హిందూ విధవలకు పునర్వివాహపు హక్కు లేదు నిండు జీవితాన్ని వైధవ్యంలో గడపవలసిందే

విడాకుల విషయంలో క్రైస్తవ సంఘం చాల వెనుకబడి వున్నది ప్రత్యేక వివాహ శాసనం (Special Marriage Act 1954), పార్సీ వివాహము మరియు విడాకులచట్టం (The parsi Marriage and divorce Act 1936), హిందూ వివాహ శాసనం (Hindu Marriage Act 1955) చాల ముందడుగు వేసినయి ఆ మాటకువసే ముసల్మానుల శాసనం (The dissolotion of Muslim Marriage Act VII of 1939) కూడ క్రైస్తవులకు వర్తించే భారత విడాకుల చట్టం (1869) కన్న ఎంతో మెరుగగా ఉంది

## 7 వ అధ్యాయం : రిఫరెన్సులు

1 'న్యూవెడ్డింగు' ఖోరెన్ అరిసయిన్ (Khoren Arisain)

| | | |
|---|---|---|
| 2 | ద్వితీయోపదేశకాండము | 24 1 - 4 |
| 3 | ,, ,, | 21 10 - 14 |
| 4 | ఆదికాండము | 21 8 - 14 |
| 5 | ఎజ్రా | 10 2 - 17 |
| 6 | నెహెమ్యా | 13 23 - 30 |
| 7 | మత్తయి | 5 31, 32 |
| 8 | మార్కు | 10 1', 12 |
| 9 | మత్తయి | 19 5 - 9 |
| 10 | హెబ్రీయులకు | 13 4 |
| 11 | II కొరింధీ | 6 14 |
| 12. | Indian Divorce Act | 1869 |
| 13 | రోమా | 7 1 - 4 |

# 8 హింస

క్రైస్తవమతం స్త్రీలయెడ చాలహింసాత్మకంగా వ్యవహరించింది హింస పలురకాలుగా ఉంటుంది శారీరక హింస మానసిక హింస, న్యూనత పరిచే హింస ఇలా ఎన్నో విధాలుగా మనిషిని హింసించ వచ్చును బలవంతంగా అణచివేత కూడా హింసక్రిందికే వస్తుంది. ఆమెను వస్తువుగా చూడటం కూడా హింసయే

పాతనిబంధన కాలంలో స్త్రీని చెరచిన వారికి - ఆమె ప్రధానం కాని కన్య అయితే - ఆమెను ఇచ్చి పెడ్లి చేస్తారు ప్రధానము చేయ బడిన స్త్రీతో మగనాలితో సంగమించిన పురుషునకు మరణదండన విధిస్తుంది మత శాసనం అంటే స్త్రీ ఒకరి ఆస్తి అయినపుడు దానిని తాకరాదు అలాకాక ప్రధానంకాని కన్య అయినపుడు ఆమె అందరిసొత్తూ అనే భావం గోచరమవుతున్నది ఆమెను వ్యక్తిగా చూడలేని గుడ్డితనం ఇది

భార్య భర్త కోరికను ఏనాడు పాన్పుపై తీర్చకపోతే ఆనాడు ఆమెను అతడు జైలులో పెట్టించగలిగేవాడు అంతేకాక ఆమె ఏ తప్పిదం అతని దృష్టిలో - చేసినా ఆమెను దండించే అధికారం ఉంది కాగా ఆమెను దెబ్బలు కొట్టటానికి వాడే కర్ర మందము వ్రేలి మందాన్ని

ఉపదేశాలట ఎంతటి ఔదార్యం! ఆమె దెబ్బలుతింటూ ఆమెను బాధిస్తున్న బెత్తాన్ని ముద్దు పెట్టుకోవాలట చర్చిలలో ఇలాంటి బోధలు చేశారు 14 7 లో బెర్నార్డిన్ అనే మతాధికారి స్త్రీలపై దయపూని ప్రతి చిన్న కారణానికి ఆమెను కొట్టరాదన్నాడు మధ్యయుగంలో స్త్రీలపై జరిగిన హింసాకాండ ఇంతింత కాదు

స్త్రీలను అచ్చంగా మంత్రగత్తెలనే కారణం మీదనే తగలవెయ్యలేదు ఇతర కారణాలు కూడా ఉన్నాయి మతగురువుకు ఎదురు చెప్పడం, దొంగతనం చేయటం, వ్యభిచారం లేక పడుపువృత్తి సాగించటం, తన దేహాన్ని తను మర్దన చేసుకొని సుఖం పొందటం, తిట్టటం, ససపెట్టటం, వెలిచవి వల్ల సంతానాన్ని కనడం ఇవన్నీ స్త్రీలను మంటలో కాల్చడానికి సాకులు పురుషులు మత సిద్ధాంతాన్ని నమ్మకపోతే వారిని గొంతులు నులిమి చంపేవారు ఆదే అట్టివారు స్త్రీలయితే తగలేశావారు 'మత రక్షణార్థం' జరిపిన హింసాకాండ (Inquisition) లో స్త్రీలు 10 వేలమంది చనిపోతే పురుషుడు ఒక్కడు చనిపోయాడు ఈ దామాషా గమనింప తగినది అనాడు లౌకిక శాసనాలు లేవని, అన్ని మతధర్మ శాసనాలేనని గుర్తుంచుకోవాలి

స్త్రీని పశువులాగ మెడుముకు త్రాడుకట్టి బజారుకు తెచ్చి అమ్మేవారు అలాంటి సంఘటన చివరిసారిగా 1883 లో ఇంగ్లండులో జరిగినట్లు చరిత్ర చెపుతున్నది [1] మంత్రగత్తెలని అనుమానించిన స్త్రీ పురుషులను ఆనాడు అధికసంఖ్యలో చంపారు అందులో ఎక్కువగా మతగురువుల ఆగ్రహానికి గురియైనది స్త్రీలే "శకునము చెప్పుదానిని బ్రదుకనియ్యకూడదు"[2] అసౌకర్యమైన శీతోష్ణ స్థితిని కల్పించినందుకు మంత్రకత్తెలను శిక్షించమని క్రీశ 1437, 1445 లలో పోప్ యూజెని IV ఆజ్ఞలను జారీ చేశాడు క్రీశ 1484 లో పోప్ ఇన్నొసెంట్ VIII మంత్రగాండ్లను, మంత్రకత్తెలను ఎలా హింసించాలో వివరిస్తూ ఆదేశాలు ఇచ్చాడు ఆ హింసలో వేల సంఖ్యలో స్త్రీ పురుషులు ప్రాణాలు కోల్పోయారు జూలియస్ II,

ఏడ్రియన్ VI అనే మతాధిపతులు అలాంటి ఉత్తరువులను జారీ చేశారు ఎన్ని వేలమంది లక్షలమంది చనిపోయినారనే విషయంపై అంటే లెక్కలను గురించి భిన్నాభిప్రాయాలున్నాయి ఇంగ్లండు, జర్మనీ ఫ్రాన్సులలోనే మంత్రగాండ్రను పేరుపెట్టి లక్షలమందిని చంపారు క్రీశ 1484 నుండి క్రీశ 1800 వరకు గల కాలంలో 90 లక్షల 'మంత్రగాండ్ర' ప్రాణాలు తీశారు అందులో ఎక్కువమంది స్త్రీలు క్రీశ 1515 నుండి క్రీశ 1547 లోగా ఒక్క ఫ్రాన్సు దేశంలోనే లక్షమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు ఇతరత్రా బాధపడిన వారి లెక్క కోట్లలో ఉంటుంది మార్టిన్ లూథర్ అన్నాడు "నాకు మంత్రగత్తెలపై జాలిలేదు నేను వారినందరిని మంటలలో హతమారుస్తాను" స్కాట్లండులో సంస్కర్తయైన జాన్‌నాక్స్ తలుచుకుంటే మంత్రకత్తె దహనాన్ని ఆపగలిగేవాడు, కాని ఆయన కిమిన్నాస్తి అని ఊరకున్నాడు అమెరికాలో జరిగిన 'మంత్రకత్తెల' దహనాలన్నీ ప్రొటెస్టెంటుల ఆధ్వర్యంలోనే జరిగాయి మెసాచ్యూట్స్, మేరీలాండ్, న్యూజర్సీ, వర్జీనియా రాష్ట్రాలలో 'మంత్రకత్తె' గా ఉండటం నేరం న్యూ యార్క్, వర్జీనియా, డెలావేర్ రాష్ట్రాలలో వాళ్ళకు శిక్ష మరణదండన,[3]

మరికొన్ని పాతనిబంధన వాక్యాలను చూద్దాము "పురుషుని యందేమి స్త్రీ యందేమి కర్ణపిశాచియైనను, సోదెయైనను ఉండినయెడల వారికి మరణశిక్ష విధింపవలెను, వారిని రాళ్ళతో కొట్టవలెను తమ శిక్షకు తామే కారకులు[4] (లేవీయ కాండము 20 27)

"సమూయేలు మృతి బొందగా ఇశ్రాయేలీయులు అతని గురించి విలాపము చేసి రామా అను అతని పట్టణములో అతని పాతిపెట్టి యుండిరి మరియు సౌలు కర్ణపిశాచము గలవారిని, చిల్లంగివారిని దేశములోనుండి వెళ్ళగొట్టి యుండెను"[5] పరిశుద్ధ గ్రంథమైన బైబిలు పాతనిబంధనలో ఇలా వ్రాసియున్నపుడు దానిని తుచ తప్పకుండా పాటించే క్రైస్తవమత

ఆవేశపరులు స్త్రీలను, మంత్రికత్తెలను మంటలలో కాల్చి చంపటం ఆశ్చర్య పడితగిన విషయం కాదు

యుద్ధంలో పట్టుబడిన గర్భవతులైన స్త్రీలను ఎలా చూచారు దైవజనుడు ఎలీషా చెప్పినమాటలు "ఇశ్రాయేలు వారిగట్టి స్థలములను నీవు కాల్చివేయుదువు వారి పిల్లలను నేలకు వేసికొట్టి చంపుదువు వారి గర్భిణుల కడుపులను చంపివేయుదువు "[6]

"యూదారాజైన ఉజ్జియా యేలుబడిలో ముప్పదితొమ్మిదవ సంవత్సర మందు యాబేషు కుమారుడైన షల్లూము ఏల నారంభించి షోమ్రోనులో నెలదినములు ఏలెను షల్లూము చేసిన ఇతర కార్యములు తిప్సహు పట్టణము వారు తమ గుమ్మములు తీయలేదు గనుక దాని చేరువ గ్రామము లన్నిటిని కొల్లపెట్టి అచ్చట గర్భిణులందరి గర్భములను చించెను"[7] (వక్కాణింపు రచయితది)

యెహోవా ఇట్లు చెప్పెను "ఎఫ్రాయిము దోషము నావద్ద ఉంచబడి ఉన్నది షోమ్రోను తన దేవునిమీద తిరుగుబాటు చేసెను గనుక అది శిక్షనొందును, జనులు కత్తిపాలగుదురు, వారిపిల్లలు రాళ్ళకు వేసి కొట్ట బడుదురు గర్భిణీ స్త్రీల కడుపులు చీల్చబడును "[8] (వక్కాణింపు రచయితది)

ఇది ఇశ్రాయేలు వారుకాని మరొక తెగవారు కాని చేసినపనికాదు దేవుడు యిచ్చిన శాపము దేవుడు ఇలాంటి శాపం ఇచ్చాడంటే ఇలాంటి ఆచారం అమలులో ఉండి ఉండాలి తమ రూపాననే దేవుళ్ళను సృష్టి చెస్తారు ప్రజలు కనుక యథాప్రజాతథా రాజా అన్నట్లు ప్రజల ఆచారాలనే దేవుడు తన శాపాలుగా మారుస్తున్నాడు

అమ్మోనీయులు "తమ సరిహద్దులను మరి విశాలము చేయదలచి గిలాదులోని గర్భిణీస్త్రీల కడుపులను చీల్చిరి" యెహోవా వారిని శిక్షింతుననెను [9]

దావీదు రబ్బాకువచ్చి వారి రాజు తలమీద ఉన్న కిరీటమును తీసివేసెను దానియందున్న జనులను అతడు వెలుపలికి కొనిపోయి, వారిలో కొందరిని రంపముతో కోయించెను, కొందరిని ఇనుపదంతెలతో చీరించెను కొందరిని గొడ్డళ్ళతో నరికించెను[10] ఈ జనులలో స్త్రీలు ఉండకపోరు లేకపోతే పట్టణములోని పురుషులని స్పష్టంగా చెప్పి యుండేవారు

యెహోవా మోషేకు చెప్పినమాటలను మోషే ప్రజలకు చెప్పెను "మీరు మిద్యానీయులమీదికి పోయి మిద్యానీయులకు యెహోవా విధించిన ప్రతిదండన చేయునట్లు చంపిరి అప్పుడు ఇశ్రాయేలీయులు మిద్యాను స్త్రీలను వారి చిన్నపిల్లలను చెరపట్టుకొని మిద్యానీయుల ఆస్తియావత్తును తీసికొనిరి"[11] మోషే సేనా నాయకులతో యిట్లనెను "కాబట్టి మీరు పిల్లలలో ప్రతి మగవానిని పురుష సంయోగము ఎరిగిన ప్రతిస్త్రీని చంపుడి!"[12] ఇది పవిత్రయుద్ధంలో చేయబడిన పవిత్ర విధ్వంసం!

స్త్రీలపట్ల దేవుడైన యెహోవాకు ఎలాంటి అభిప్రాయం ఉన్నదో ఆయన శాపవచనములద్వారా తెలుస్తుంది యెహోవాకు ఏ పురుషుని మీదనైనను ఆగ్రహం వస్తే ఆయన ఆ పురుషుని భార్యలకు అసహ్యకరమైన నిందాభూయిష్టమైన స్థితిని సంకల్పిస్తూ శపించాడు

యెహోవా దావీదును శపించిన వైనము "నీ యింటివారి మూలమునే నేను నీకు అపాయము పుట్టింతును, నీవు చూచుచుండగా నేను నీ భార్యలను తీసి నీ చేరువ వానికప్పగించెదను పగటియందు వాడు వారితో శయనించును నీవు ఈ కార్యము రహస్యముగా చేసితివి గాని, ఇశ్రాయేలీయులందరు చూచుచుండగా పగటియందే నేను చెప్పిన దానిని చేయింతును అనెను"[13]

"నేను నేడు నీ కాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడులను నీవు అనుసరించి నడుచుకొనవలెనని నీ దేవుడైన యెహోవా సెలవిచ్చిన మాట విననియెడల ఈ శాపములన్నియు నీకు సంభవించును" శాపములు వరుసగా పెక్కింటిని పేర్కొనడం జరిగింది అందులో ఒకటి "స్త్రీని ప్రధానము చేసుకొందువు కాని వేరొకడు ఆమెను కూడును "[14]

"సైన్యముల కధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు ఏమియు మిగులకుండ, వారి యిండ్లును, వారి పొలములును వారి భార్యలును ఇతరులను అప్పగింపబడుదురు,[15] యెహోవా శాపము "వారు యెహోవా వాక్యమును నిరాకరించినవారు, వారికి ఏపాటి జ్ఞానము కలదు? గనుక వారి భార్యలను అన్యులకు అప్పగింతును, వారిని జయించు వారికి వారి పొలములను అప్పగించును "[16] (వక్కాణింపు రచయితది)

"ఆమోజు కుమారుడైన యెషయాకు బబులోను గూర్చి ప్రత్యక్షమైన దేవోక్తి యెహోవాయును, ఆయన క్రోధము తీర్చు ఆయుధములు వచ్చుచున్నారు యెహోవా దినము వచ్చుచున్నది ఘోషించుడి వారి యిండ్లు దోచుకొనబడును, వారి భార్యలు చెరుపబడుదురు [17] (వక్కాణింపు రచయితది)

యెహోవావాక్కు జెకర్యాకు సెలవిచ్చినది "ఇదిగో యెహోవా దినము వచ్చుచున్నది అందు మీ యొద్ద దోచబడిన సొమ్ము పట్టణములోనే విభాగింపబడను । ఏలయనగా యెరూషలేము మీద యుద్ధం చేయుటకు నేను అన్యజనులందరిని సమాకూర్చ బోవుచున్నాను, పట్టణము పట్టబడును । ఇండ్లు కొల్లపెట్టబడును స్త్రీలు చెరుపబడుదురు "[18] (వక్కాణింపు రచయితది)

జెకర్యా తరువాత యెహోవా వాక్కు మలాకీ ద్వారా పలుకబడినది తరువాత క్రొత్తనిబంధన వస్తుంది అంటే జెకర్యా నాటికి ఇంచుమించుగా

ఏసు పుట్టిరోజులు వస్తున్నాయన్నమాట  సుమారు 15 వందల సంవత్స రాలు దేవునిగా చలామణీ అయిన యెహోవా సంస్కారం ఇది అదంతా ఆయన తప్పుకాదు  ఆయన జనుల ఖావనమ బట్టియే ఆయన రూపు రేఖలు, గుణగణాలు, స్వఖావాదులు ఉంటాయి  ఆనాడు యూదాజాతి ఈనాటి కన్న తక్కువస్థాయి నాగరికత, సంస్కృతి కలిగి ఉన్నది కనుకనే వారికాఖావాలు ఇండ్లను, పొలములను, స్త్రీలను ఒకే వరుసలో చెప్పుకొని వచ్చేవారు  అంటే ఆ మూడూ పురుషుల ఆస్తులు కనుకనే కోపము వచ్చినపుడు ఎదుటివాని ఆస్తిని ధ్వంసం చేసే శైశవఖావం యెహోవాకు కల్గింది  అందువలననే 'నీ స్త్రీలను చెరుస్తారు, నీ ఎదుటనే నీ స్త్రీలతో ఇతరులు శయునిస్తారు, నీ స్త్రీలను చంపుతారు  అనే వాక్యాలు ఆయన నోట దొర్లుతాయి  యెహోవా పాతనిబంధన కాలపు దేవుడు, ఈ కాలపు వారి దేవుడు కాదంటే తగవులేదు  అలా కాక పాత నిబంధనను 'పరిశుద్దగ్రంధం' అని యెహోవాను ఈ నాటికీ ఏ నాటికీ దేవుడంటే చిక్కు వస్తున్నది  ఇవన్నీ ఒకరి మనస్సు నొప్పించాలని వ్రాసే మాటలు కావు క్రైస్తవ సోదరులను ఆలోచింప చేయుటానికి లిఖించబడిన మాటలు

యోబు ఇలా ఒట్టు పెట్టుకుంటాడు  "నేను పరస్త్రీని మోహించిన యెడల నా ఖార్య వేరొకని తిరుగలిని విసరును గాక ఇతరులు ఆమెను కూడుదురు గాక "[19](వక్కాణింపు రచయితది) దేవుడైన యెహోవా యోబూ, తదితర ప్రజలూ అందరూ ఒకే సంస్కృతీస్థాయికి చెందిన వారు

# 8 వ అధ్యాయం : రిఫరెన్సులు

| | | | |
|---|---|---|---|
| 1 | 'వుమెన్ అండ్ ఎథియిజం' | పుటలు | 1?, 14 |
| 2 | నిర్గమ కాండము | | 22 18 |
| 3 | 'వుమెన్ అండ్ ఎథియిజం' | పుట | 14 |
| 4 | లేవీయ కాండము | | 20 27 |
| 5 | I సమూయేలు | | 28 3 |
| 6 | II రాజులు | | 8 '2 |
| 7 | II రాజులు | | 15 13 - 16 |
| 8 | హోషేయ | | 13 12 16 |
| 9 | ఆమోసు | | 1 13 |
| 10 | I దినవృత్తాంతములు | | 20 2, 3 |
| 11 | సంఖ్యాకాండము | | 31 1 - 12 |
| 12 | ,, | | 31 17 |
| 13 | II సమూయేలు | | 12 11, 12 |
| 14 | ద్వితీయోపదేశకాండం | | 28 15, 30 |
| 15 | యిర్మియా | | 6 9, 12 |
| 16 | యిర్మియా | | 8 9, 10 |
| 17 | యెషయా | | 13 1, 5, 16 |
| 18 | జెకర్యా | | 14 1, 2 |
| 19 | యోబు | | 31 9, 10 |

# 9 పడుపువృత్తి

పడుపువృత్తి విషయమై క్రైస్తవంలో ద్వంద్వ వైఖరి కనపడు తున్నది ప్రవచనాలలో వేశ్యావృత్తి ఖండన, ఆచారంలో ఆమోదం రెండూ దర్శన మిస్తాయి

## పాతనిబంధన

అబ్రహాము తన భార్య శారాను తన చెల్లెలని ఐగుప్తురాజు ఫరోకు అప్పగించుట అతనివద్ద బహుమతులు పొందుట [1] అలాగే అబ్రహాము శారాను గెరా రాజుకు ఇదే విధముగా చెల్లెలని చెప్పి అప్పగించెను [2] స్త్రీలు పురుషుడికి లోబడి యుండవలెననే సూక్తిని జ్ఞాపకముంచుకుంటే భార్య విధేయతను అవకాశముగా తీసికొని అబ్రహాము ఆమెను వేశ్యా స్థాయికి తెచ్చెనని తెలుతున్నది

"ఇశ్రాయేలు కుమార్తెలలో ఎవరూ వేశ్యగా ఉండరాదు."[3]

వేశ్యలను నిరసించినా తమ మనుష్యులను దాచిపెట్టిన వేశ్యను రక్షించటం జరిగింది ఆమెను చంపలెదు ఆమెపేరు రోహాబు [4]

ఏసు వేశ్యల పట్ల సానుభూతి చూపించినట్లు నిదర్శనాలు కలవు ఇద్దరు కుమారులు తండ్రి చెప్పిన పని చేయకపోయిరి అంత "సుంకరులును, వేశ్యలును మీకంటె ముందుగా దేవుని రాజ్యములో ప్రవేశించుదురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను "[5]

ఏసు సుంకరులతోను పాపులతోను, కూర్చుండెను [6]

ఏసు పాదములను పాపాత్మురాలైన ఒక స్త్రీ కడిగెను [7]

సమరయ స్త్రీతో (పెనిమిటి లేనిది) మాటలాడెను [8]

పడుపు వృత్తిని మతాధికారులు పోషించారు మతగురువులు వేశ్యలను ఉంచుకొనేవారు ఫ్రాన్సులో వారి పతిత జీవితాన్ని బొకాసియో కథలలో చిత్రించాడు పితృస్వామ్య సమాజంలో పడుపువృత్తి విధిగా ఉంటుంది భారతదేశంలో హిందూజాతి దానికొరకు ఒక కులాన్నే సృష్టించింది స్త్రీ పురుషుల మధ్య అసమానత వల్ల ఇది ఏర్పడుతుంది ప్రాచీన నాగరికతలలో స్త్రీ ఒక వస్తువు ఆమె ఆస్తి కాగా వేశ్య సమాజపు ఉమ్మడి ఆస్తి కనుక ఆమెను పొందగోరువారు ప్రతిఒక్కరూ పైకం చెల్లించాలి ఆమె పొందుకోసం క్రైస్తవ మతం పడుపు వృత్తిని గుర్తించింది అగస్టీన్ దృష్టిలో అది "శాసన సమ్మతమైన అవినీతి" అవసరమైన చెడు క్రీ॥శ 589 లో టోలెడోలో జరిగిన మతగురువుల సమావేశంలో ఈ క్రింది నియమాన్ని ఏర్పరిచారు "ఏ మతగురువైనా స్త్రీతో సంబంధం పెట్టుకుంటే ఆ స్త్రీని న్యాయాధికారి అమ్మివేసి వచ్చిన ధనాన్ని బీదలకు పంచాలి "[9]

క్రీ॥శ 1022 పెన్‌పియాలో జరిగిన సమావేశంలో బెనిడిట్ చెప్పిన మాట ఇది "మతగురువుకు పుట్టిన పిల్లలను బానిసలుగా అమ్మివేయాలి వారిని మతగురువు పిల్లలుగా గుర్తించరాదు "[9]

చర్చి కాంపౌండ్‌లో చెరువును జోవ్‌గ్రెగరి తవ్వి్వస్తే 6 వేల శిశువుల శిరస్సులు దొరికాయి అవన్నీ మతగురువుల సంతానపు అస్థిపంజరాల భాగాలు [9]

మతగురువు జారత్వం చేస్తే స్త్రీకి, పిల్లలకు శిక్ష ఎందుకో?

నైతికంగా వడుపువృత్తి సంపూర్ణంగా చెడ్డదే (1) వేశ్య తన వ్యక్తిత్వాన్ని కోలుపోతుంది (2) ఆమె దోపిడీ చేయుబడుతుంది (3) ఆమె బాధ్యతాయుత జీవితం గడపలేదు (4) ఆమె క్లయింట్లు ఆమెకు పైకం చెల్లించి తమ బాధ్యత తీరిందని భావిస్తున్నారు ఆమె పతనానికి వారే కారకులు "ఎక్కువ చెడును లేకుండా నివారించడానికి కొన్ని చెడులను భగవంతుడు ఉండనిచ్చాడు అదే సూత్రం మానవ సమాజానికి వర్తిస్తుంది'' అన్నాడు అక్వినాస్ (Aquinos) 'స్త్రీని వస్తువుగా చూచి ఆమెను బానిసగా చేయుడమో లేక తనను వస్తువుగా భావించుకొని తను బానిసత్వంలోకి పోవడమో పురుషుడు చేస్తున్నాడు' అనేది సార్త్ర్ అభిప్రాయం మనిషిని వస్తువుగా భావించినపుడు వ్యభిచార స్వభావం ఆ సంబంధంలో ఏర్పడుతుంది ఇది ప్రేమపై ఆధారపడే సంబంధానికి వ్యతిరేకం సమానులమధ నే ప్రేమసాధ్యం వేశ్యాజీవితంలో ప్రేమకు తావులేదు ఎట్టి పరిస్థితిలోనూ వడుపువృత్తిని ప్రోత్సహించరాదు క్రైస్తవం దానిని పెంచి పోషించింది ఇతర మతాలూ అలాగే చేస్తున్నాయి పురుషాధిక్య సమాజం అంతరిస్తే తప్ప వడుపువృత్తి పోదు 'స్త్రీ భర్తకు విధేయురాలిగా ఉండవలెను, పురుషుడు కుటుంబానికి యజమాని' అని ప్రస్ఫుటంగా చెప్పే క్రైస్తవం వడుపువృత్తి నాశనానికి దోహదం చేయజాలదు

# 9 వ అధ్యాయం . రిఫరెన్సులు

| | | | |
|---|---|---|---|
| 1 | ఆదికాండము | 12 | 11 - 16 |
| 2 | ,, | 20 | 1 - 2 |
| 3 | ద్వితీయోపదేశకాండము | ౨౪ | '7 |
| 4 | యెహోషువా | 6 | 17, 25 |
| 5 | మత్తయి | 21 | 31, 32 |
| 6 | మార్కు | 2 | 15, 16 |
| 7 | లూకా | 7 | 37, 39 47 |
| 8 | యోహాను | 4 | 18 |

9 వుమెన్స్ ఈరా' లో 'క్రైస్తవం స్త్రీలు'
అనే వ్యాసం తే 27 - 7 - 82

# 10 కుటుంబ నియంత్రణ : గర్భస్రావం

నిన్న మొన్నటి వరకు క్రైస్తవం కుటుంబ నియంత్రణకు వ్యతిరేకం యూదాజాతి సాంస్కృతిక వారసత్వ ఫలితం అది జనాభాను పెంచుకోవలసినదని ఆ కాలంలో ఇచ్చిన ఆదేశాన్ని ఈనాటికీ అనుసరించవూనటం అవివేకం సంతానాన్ని కనే ప్రయత్నంలో స్త్రీ బలహీనురాలయినా సరే, చనిపోయినాసరే పరవాలేదన్నారు మతగురువులు వివాహంయొక్క లక్ష్యం సంతానసాధన అయినప్పుడు అలాంటి వైఖరిని కలిగి ఉండటం అబ్బురం కాదు వివాహం స్త్రీ పురుషుల ప్రేమమయ జీవితానికి, మేధోయుత సన్నిహితత్వానికి, రెండు వ్యక్తిత్వాల సమ్మిశ్రమానికి, శారీరకానందానుభూతికి ఉద్దేశింప బడిందని భావిస్తే మరో రకపు ఆలోచనలు ఉద్భవిస్తాయి అలాకాక దైవపూజకు సానుకూలపడటానికి, వంశాన్ని నిలవడానికి మాత్రమేనని భావించిన నాడు ఇలాంటి పొరపాటు అభిప్రాయాలు చోటుచేసుకొనక తప్పదు

జన్మనిగ్రహ సాధనాలను గురించి ఛార్లెస్ బ్రాడ్‌లా, అనీబిసెంటులు పుస్తకం అచ్చువేయించి ప్రచారం చేస్తే వారి ప్రయత్నాలకు అడ్డు తగిలారు మతగురువులు వారిని ప్రభుత్వం చేత బాధింపచేసారు

కాలం మారింది ప్రొటెస్టెంటు శాఖ పూర్తిగా జన్మనిగ్రహ సాధనాల వాడుకకు అనుకూలంగా తయారయ్యింది రోమన్ కాథలిక్ శాఖవారు కూడా టటుంబనియంత్రణానికి సుముఖులైనారు కాని జన్మనిగ్రహ సాధనాల వాడకానికి వారు వ్యతిరేకులు జన్మనిగ్రహానికి సహజమైన పద్ధతులను అవలంబించాలని వారి వాదన ఈ మధ్య ఈ విషయాన్ని పరిశీలించటానికి పోప్ ఒక కమిటీని నియమించారు కాని ఆశలు నిరాశలయినాయి పాతపాటనే తిరిగి పాడారు రోమను కాథలిక్కులు ఇపుడు పోప్ అను యాయులకు పచ్చివెలగకాయ గొంతున పడ్డట్లయింది ఒకవైపున పోప్ ఆదేశం మరియొకవైపున వివేచనాయుక్తమైన తమస్వంత ఆలోచన ఇపుడు చాలమంది ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నారు మానసిక సంఘర్షణకు లోనవుతున్నారు

## గర్భస్రావం

దీనివిషయంలో రోమన్ కాథలిక్ శాఖవారు మరీ బలవత్తరంగా వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారు గర్భంలో నెలకొన్న పిండానికి తల్లికి గర్భిణీ అయిన నెలరోజులనుండి ప్రాణం ఉంటుందని, గర్భస్రావం చేస్తే అది జీవహత్యగా, భ్రూణహత్యగా పరిగణింపబడాలని వారి వాదం అంతటితో ఆగరు వారు పిండానికి ఆత్మ ఉందట గర్భస్రావం జరిగితే ఆ ఆత్మ గతేమిటని ప్రశ్నిస్తున్నారు! వీరిది ద్వందనీతి ఎన్నోయుద్ధాలను, ప్రపంచయుద్ధాలను బలపరిచారు సైనికులుగా చేరి పోరాడమని చర్చీలలో ఉపన్యాసాలిచ్చారు మరి ఆనాడు వీరికి ప్రజల ఆత్మల విషయం పట్టలేదు యుద్ధంలో చంపడాన్ని, చావడాన్ని సనాతన క్రైస్తవం నిషేధించలేదు జీవంయెడ గౌరవము' నే సూత్రాన్ని పిండానికి, పిండాలకు మాత్రమే వర్తింప చేస్తున్నారు మతస్థులు బీదరికం, వ్యాధి వీటివల్ల చనిపోయే శిశువులు జీవాలకు గౌరవంలేదు వారి దృష్టిలో తల్లి శోచనీయ స్థితితో వారికి సంబంధం లేదు. వారిది పురుష ప్రాధాన్య తను పెంపొందించె మతం కదా!

# గర్భస్రావం ఎందుకు?

1 ఆమె విషయం ఏ మాత్రం పట్టించుకోనని పురుషుని సాంగత్యం వల్ల కలిగే గర్భాన్ని వదిలించుకోవటానికి,

2 త్రాగిన మైకంలో పొందిన సాంగత్యం వల్ల కలిగె సంతానాన్ని ఆమె కోరడానికి ఆమె గర్వం అడ్డువస్తుంది

3 తను తెలివితక్కువగా ప్రేమించిన పురుషుని సంపర్కం వల్ల గర్భం వస్తే ఆ శిశువును వదిలించుకోవటం,

4 తనపై అత్యాచారము జరిగితే గర్భం వస్తే ఆ సంతానాన్ని కనడం ఇష్టంలేక,

5 మరో పిల్లనో, పిల్లవానినో ప్రసవించటానికి ఆమె శారిరక మానసిక పరిస్థితి అనుమతించకపోవుట,

6 దోషభావం, ఆదుర్దా, భయం వీటిబరువును నవమాసాలు మోయ లేక పోవడ , ఇంకా యిలాంటి పరిస్థితిలో స్త్రీ గర్భస్రావాన్ని ఆశిస్తుంది

సానుభూతితో ఈ పరిస్థితిని అర్థం చేసుకోరు సనాతన క్రైస్తవులు

ఏసుక్రీస్తు తల్లి మేరిమాతను గౌరవిస్తారు ఆమెకు అనాదిపాపం (original sin) బాధించదట మరో స్త్రీ కన్యగా అంటే అవివాహితగా ఉండి మాత అయితే ఈ సనాతన సంప్రదాయ క్రైస్తవులు నిరసిస్తారు

గర్భస్రావం ఇటీవల జనాదరణ పొందడానికి వృత్తిచేసే స్త్రీలు, శాసనాలయెడ భయం, భక్తి లేని యువతరం, ఈనాటి ఫిల్ములు కారణాలట అలా చెప్పి దుయ్యబట్టడం పరిపాటి అయింది మతపరమైన పిడివాదం, మూఢవిశ్వాసం వీటికన్న కరుణకు స్థానమిస్తారు మతస్థులు న్యాయదృష్టి ఎగిరిపోయింది

కుటుంబనియంత్రణ గర్భస్రావం

సుందరయ్య గ్రంథాలయ
A C No
హైదరాబాద్ 500 044

గర్భస్థ శిశువును నవమాసాలు మోసేది స్త్రీ, అది ఆమె సొత్తు ప్రసవమయి తల్లి దేహంనుండి బయలు వెడలేవరకు పిండంపై హక్కు తల్లిదే అది ఆమె శరీరంలో భాగం అశేషంగా సంతానం కనమని, సమాజాన్ని, ప్రపంచాన్ని దుఃఖభూయిష్ఠం చెయ్యమని, తన జీవితాన్ని దుఃఖభాజనం చేసుకోమని స్త్రీని బలవంతం చేయటానికి ఎవరికీ - ఆ మాటకువస్తే భర్తకుకూడా - హక్కులేదు

సనాతన క్రైస్తవుల దృష్టిలో నీతి అంటే లైంగిక నీతిమాత్రమే సంతానానికీ, దేవునికీ, మాత్రమే ప్రాముఖ్యత అసలు మనుషులు అంటే తల్లిదండ్రుల విషయం వారికి పట్టదు సమాజంలో వనరులు లేకపోవటం లేక తగ్గిపోవటం వారికి ఆసక్తిలేని అంశం తల్లిదండ్రుల ఆర్థిక స్థితి, మానసిక పరిస్థితి వారికనవసరం ఇలా అర్థరహితమైన తప్పుడు అవగాహనతో అనుయాయుల జీవితాలను బాధాకరం చేస్తున్నది సనాతన క్రైస్తవం

భారత దేశంలో గర్భస్రావాన్ని కొన్ని సందర్భాలలో చట్టబద్ధం చేసారు ఈనాడు అది తేలిక అయింది అయినా సనాతన క్రైస్తవులు తమ వైఖరిని మార్చుకోవటం లేదు ఇది చాల శోచనీయం

# 11 ఆస్తిహక్కు : వారసత్వం

భార్యాభర్తలు ఏక శరీరులు అదియును గాక భార్య భర్తకు లోబడి యుండవలెను భార్య భర్త ఆస్తి కనుక భార్య ఆస్తికూడా భర్తదే ఇది క్రైస్తవుల ఆలోచనా సరళి 1870 లో ఇంగ్లండులో వివాహ స్త్రీల ఆస్తిహక్కు చట్టము వచ్చేవరకు వివాహం కాగానే స్త్రీ యొక్క ఆస్తి భర్తకు చెందేది భారతదేశంలో ఇలాంటి శాసనం 1874 లో వచ్చింది

క్రైస్తవ వివాహిత స్త్రీ ఆస్తిపైన, దానివల్ల వచ్చే ఆదాయంమీద, ఆమె సంపాదనమీద భర్తదే హక్కు ఫ్రాన్సులో రెండుదశాబ్దాల క్రితం వరకు భార్య ఫ్యాక్టరీలో పనిచేస్తుంటే ఆమె జీతాన్ని భర్తకు ఇచ్చేవారు, అతడు వసూలు చేసుకునేవాడు ఈ పద్ధతిని మార్పించడానికి మహిళలు ఎన్నో పోరాటాలు చేశారు చివరకు విజయం పొందారు

## వారసత్వం

ఒక పురుషుడు చనిపోతే అతని ఆస్తి కుమారులకు చెందేది ఒకడు కుమారులు లేకుండా చనిపోయెను అంత కుమార్తెలు తమకు వారసత్వం

రావలెనని మోషేయెదుట చెప్పిరి మోషే వారికనుకూలముగా యెహోవాకు మనవిచేసెను అంత యెహోవా [illegible] కుమారుడు [illegible] లేక మృతిపొందినయెడల మీరు వాని భూస్వాస్థ్యమును వాని కుమార్తెలకు అందజేయవలెను వానికి కుమార్తెలు లేనియెడల వాని అన్నదమ్ములకు వాని స్వాస్థ్యము ఇయ్యవలెను వానికి అన్నదమ్ములు లేనియెడల వాని భూస్వాస్థ్యమును వాని తండ్రి అన్నదమ్ములకు ఇయ్యవలెను వాని తండ్రికి అన్నదమ్ములు లేనియెడల వానికి సమీపమైన జ్ఞాతికి వాని స్వాస్థ్యము ఇయ్యవలెను," (సంఖ్యాకాండము 27 5 - 11)

యెహోవా తరువాత ఇలా సవరణ చేసెను

"వారు (కుమార్తెలు) తమకు ఇష్టులైనవారిని పెండ్లి చేసికొనవలెను ఇశ్రాయేలీయుల స్వాస్థ్యము ఒక గోత్రములోనుండి వేరొక గోత్రములోనికి పోకూడదు ఇశ్రాయేలీయుల గోత్రములలో స్వాస్థ్యము గల ప్రతి కుమార్తెయు తన తండ్రి గోత్రవంశములోనే పెండ్లి చేసికొనవలెను అట్లు సెలోపెహాదు కుమార్తెలు తమ తండ్రి సహోదరుల కుమారులను పెండ్లి చేసికొనిరి వారి స్వాస్థ్యము వారి తండ్రి గోత్రములోనే నిలిచెను." (సంఖ్యాకాండము 36 6 - 12)

దీనిని బట్టి పురుషాధిక్యత తేటతెల్లమవుతున్నది భార్యకు వాటా లేదు కుమార్తెలకు ఇచ్చిన వాటా షరతులతో కూడియున్నది భారత వారసత్వ చట్టము (1925) భారత క్రైస్తవులకు వర్తిస్తుంది వాటి నిబంధనలు ఇలా ఉన్నాయి ఒక పురుషుడు తన విధవను, కుమారులను కుమార్తెలను వదలి చనిపోతే విధవకు మూడవవంతు వస్తుంది అతని సంతానానికి మూడింట రెండువంతులు వారసత్వంగా వస్తుంది నిస్సంతుగాను విధవను తతిమ్మా సమీపబంధువులను వదలి వెళ్ళితే సగము ఆస్తి

భార్యకు వస్తుంది మిగతాది సమీపబంధువులకు పోతుంది సమీప బంధువులు లేకపోతే మొత్తం ఆస్తి చనిపోయిన అతని భార్యకు వస్తుంది (సె 33) చనిపోయిన అతని ఆస్తి మొత్తం 5 వేల రూపాయలకు మించకపోతే, అతని సంతానం లేకపోతే మొత్తం ఆమెకే వస్తుంది ఆస్తి విలువ 5 వేలకు మించితే ఆమెకు 5 వేల వరకు యిచ్చి మిగతాదానిని ఆమెయు సమీపబందుగులు చెరిసగము తీసికొనవలెను (సె 33 ఎ) ఈ చివరి రెండు నిబంధనలు పూర్తి ఆస్తికి వీలు రాయకుండా చనిపోతే తప్ప భారత క్రైస్తవులకు వర్తించవు కుమారులకు కుమార్తెలకు మధ్య వివక్షలేదు కాగా భార్యయెడ చిన్నచూపు ప్రస్ఫుటంగా కన్పడుతోంది ఈ 1925 శాసనంలో కూడ ఏమయినను క్రైస్తవమత ప్రభావము పోదు కదా!

రావలెనని మోషేయెదుట చెప్పిరి మోషే వారికనుకూలముగా యెహోవాకు మనవిచేసెను అంత యెహోవా అనుగ్రహించెను "ఒకడు కుమారుడు లేక మృతి నొందినయెడల మీరు వాని భూస్వాస్థ్యమును వాని కుమార్తెలకు అందజేయవలెను వానికి కుమార్తెలు లేనియెడల వాని అన్నదమ్ములకు వాని స్వాస్థ్యము ఇయ్యవలెను వానికి అన్నదమ్ములు లేనియెడల వాని భూస్వాస్థ్యమును వాని తండ్రి అన్నదమ్ములకు ఇయ్యవలెను వాని తండ్రికి అన్నదమ్ములు లేనియెడల వానికి సమీపమైన జ్ఞాతికి వాని స్వాస్థ్యము ఇయ్యవలెను." (సంఖ్యాకాండము 27 5 - 11)

యెహోవా తరువాత ఇలా సవరణ చేసెను

"వారు (కుమార్తెలు) తమకు ఇష్టులైనవారిని పెండ్లి చేసికొనవలెను ఇశ్రాయేలీయుల స్వాస్థ్యము ఒక గోత్రములోనుండి వేరొక గోత్రములోనికి పోకూడదు ఇశ్రాయేలీయుల గోత్రములలో స్వాస్థ్యము గల ప్రతి కుమార్తెయు తన తండ్రి గోత్రవంశములోనే పెండ్లి చేసికొనవలెను అట్లు సెలోపెహాదు కుమార్తెలు తమ తండ్రి సహోదరుల కుమారులను పెండ్లి చేసికొనిరి వారి స్వాస్థ్యము వారి తండ్రి గోత్రములోనే నిలిచెను." (సంఖ్యాకాండము 36 6 - 12)

దీనిని బట్టి పురుషాధిక్యత తేటతెల్లమవుతున్నది భార్యకు వాటా లేదు కుమార్తెలకు ఇచ్చిన వాటా షరతులతో కూడియున్నది భారత వారసత్వ చట్టము (1925) భారత క్రైస్తవులకు వర్తిస్తుంది వాటి నిబంధనలు ఇలా ఉన్నాయి ఒక పురుషుడు తన విధవను, కుమారులను కుమార్తెలను వదలి చనిపోతే విధవకు మూడవవంతు వస్తుంది అతని సంతానానికి మూడింట రెండువంతులు వారసత్వంగా వస్తుంది నిస్సంతుగాను విధవను తతిమ్మా సమీపబంధువులను వదలి వెళ్ళితే సగము ఆస్తి

భార్యకు వస్తుంది మిగతాది సమీపబంధువులకు పోతుంది సమీప బంధువులు లేకపోతే మొత్తం ఆస్తి చనిపోయిన అతని భార్యకు వస్తుంది (సె 33) చనిపోయిన అతని ఆస్తి మొత్తం 5 వేల రూపాయిలకు మించకపోతే, అతని సంతానం లేకపోతే మొత్తం ఆమెకే వస్తుంది ఆస్తి విలువ 5 వేలకు మించితే ఆమెకు 5 వేల వరకు యిచ్చి మిగతాదానిని ఆమెయు సమీపబందుగులు చెరిసగము తీసికొనవలెను (సె 33 ఎ) ఈ చివరి రెండు నిబంధనలు పూర్తి ఆస్తికి వీలు రాయకుండా చనిపోతే తప్ప భారత క్రైస్తవులకు వర్తించవు కుమారులకు కుమార్తెలకు మధ్య వివక్షలేదు కాగా భార్యయెడ చిన్నచూపు ప్రస్ఫుటంగా కన్పడుతోంది ఈ 1925 శాసనంలో కూడ ఏమయినను క్రైస్తవమత ప్రభావము పోదు కదా!

# 12 విద్య, రాజకీయాలు

ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవమతం బలంగా ఉన్న చోట స్త్రీలను విద్యకు దూరంగా ఉంచారు ఉదాహరణకు క్రీ శ 16, 17 శతాబ్దాలలో ఆమెకు కుట్టు, సంగీతం, చిత్రలేఖనం నేర్పేవారు ధనవంతులయితే ఒక ప్రత్యేక సంగీత వాయిద్యంపై పాడటంలో శిక్షణ యిచ్చేవారు శ్రామిక కుటుంబాలస్త్రీలు ఇంట్లోను, పొలాల్లోను బండచాకిరీ చేసేవారు ఇంగ్లండులో ప్రప్రథమ లేడీ డాక్టరు 1849 లో వైద్య వృత్తిలో ప్రవేశించింది

ప్రప్రథమంగా స్త్రీలకు వోటుహక్కు న్యూజిలాండులో 1893 లో వచ్చింది ఇంగ్లండులో స్త్రీలందరికి వోటుహక్కు 1928 లో వచ్చింది 1791 లో మెరీ ఒలింపీడ గాజెస్ అనే ఆమె 'స్త్రీల హక్కుల ప్రకటన వ్రాసింది ఇంగ్లండులో మేరీ వూల్‌స్టన్ క్రాఫ్ట్ 1792 లో స్త్రీల హక్కులను సమర్ధిస్తూ వ్రాసింది 1800 లో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో స్త్రీల హక్కులను సమర్ధిస్తూ మొదటి సభ జరిగింది

మొదట్లో స్త్రీలు వోటుచేయడానికి లేదు పౌరహక్కులు లేవు ఎవడైనా ఏ స్త్రీ నయినా చెరిచినా ఆమె అతనిపై వ్యాజ్యం జరుపుటకు లేదు ఆ హక్కు ఆమె తండ్రికే స్త్రీలు వీలునామా వ్రాయడానికి అవకాశం

లేదు న్యాయస్థానాలలో సాక్ష్యం చెప్పటానికి హక్కులేదు విడాకులు వీలులేదు పిల్లలు ఆమె భర్త సంతానం క్రింద లెక్క అతని పేరు వారికి సంక్రమిస్తుంది ఆమెకూడా ఫలానివారి భార్య అని పిలవబడేది ఆమెకు బ్యాంకులో ఖాతాపెట్టుకోవటానికి సౌకర్యంలేదు కంట్రాక్టులపై ఆమె దస్కతు చేయరాదు శిశువుకన్నా ఆమెస్థోదా కనాకష్టంగా ఉండేది

వివాహిత స్త్రీకి తన ఆస్తిపై హక్కు మిసిసిపీ రాష్ట్రంలో 1839 లో వస్తే న్యూయార్కు వగైరా రాష్ట్రాలలో 1848 లో వచ్చింది ఇంగ్లండులో 1870 లో ఆ హక్కును ఆమెకు ప్రసాదించారు భర్త ఆస్తిలో, అమెరికాలో మూడవవంతు మాత్రం భార్యకు వచ్చేది

అమెరికాలో జరిగిన మొదటి ఎన్నికలలో ఒక్క స్త్రీ కూడ వోటు చేయలేదు రాజ్యాన్ని నిర్మించిన రాజ్యాంగ సభలో ఒక్క స్త్రీ కూడ లేదు

ఇప్పటికీ ప్రపంచ జనాభాలోని నిరక్షరాస్యులలో మూడింట రెండు వంతుల మంది స్త్రీలు ప్రసవకాలంలో స్త్రీ 100 కి 50 మంది స్త్రీలకు శిక్షితులైన వైద్యుల, నర్సుల సహాయం లేదు ఇప్పటికీ పురుషునికి చెల్లించే వేతనంలో స్త్రీకి సగం లేక నాలుగువంతులలో 3 వంతులు మాత్రమే ముట్టుతున్నది స్త్రీలు ప్రపంచ జనాభాలో సగం ఉన్నారు పనిగంటలలో వారివంతు మూడింట రెండు వంతులు వారి ఆదాయము ప్రపంచ ఆదాయంలో పదింట ఒకవంతు ఇవన్నీ 1980 నాటిలెక్కలు అభివృద్ధి చెందిన అమెరికా, రష్యాలలో కూడ స్త్రీలు రాజకీయార్థిక రంగాలలో కీలక స్థానాలలో లేరు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నది కనుక ఈ పరిస్థితులకు క్రైస్తవమతం చాలవరకు బాధ్యత వహించాల్సి ఉంటుంది

# 13 క్రైస్తవం స్త్రీలకం మేలు చేసిందా ?

అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని సెయింట్ పాల్(మిన్నిసోట) లో 1973 లో లూథరన్ మతగురువులు సమావేశం జరిగింది అందులో ఒక మత శాస్త్రజ్ఞురాలు డాక్టర్ రోజమరి రూథర్ అనే ఆమె ఉపన్యసించడం తటస్థించింది ఆమె బహు మర్యాదగా, అయితే నిశ్చయంగా తన అభిప్రాయాలను ఇలా వ్యక్తం చేసింది

"క్రైస్తవంయొక్క తొలిరోజులల్లో మతగురువుల కాలంనుండి స్త్రీలను కేవలం శరీరంగాను అందులోనూ మెదడులేని శరీరంగాను చూచారు " "పాపానికి ప్రతీకలుగా" స్త్రీని చిత్రించారు అధ్యాత్మికంగా అధికుడైన పురుషుడు స్త్రీపై పెత్తనం సాగించడానికి పూనుకున్నాడు ఆమెను సంతానోత్పత్తి సాధనంగానో లేక కామదాహ నివారణకు ఔషధం గానో వాడారు

తొలి క్రైస్తవపు మతగురువులు, మధ్యయుగపు మతశాస్త్రజ్ఞులూ, ఇరుతెగలవారూ "పురుషునికి ఆధ్యాత్మిక సహవాసం కావాలంటే మరియొక పురుషుని వలననే కలుగుతుందని" తలపోశారు

"19 వ శతాబ్దంలో కాని, ఈనాడు కాని స్త్రీ విమోచన ఉద్యమాన్ని ప్రతిఘటించేవారు క్రైస్తవమత గురువులే అలా ఉద్యమంపై దెబ్బ తీయడానికి, స్త్రీని సంప్రదాయం శాసించే స్థానానికి నెట్టడానికి, బైబిలు వాక్యాలను, పౌలు బోధనలను సాధనాలుగా వాడు తున్నారు "

జాతుల మధ్య వైషమ్యం ఎలా వచ్చిందనే సమస్యను చర్చిస్తూ-

"లింగభేదం వల్ల వచ్చిన వేర్పాటు, వివక్ష అన్నింటికన్న పురాతన మైనది ఆధిపత్యం యొక్క ప్రతిరూపము లైంగిక వివక్షపై ఆధారపడి ఏర్పడింది అణచివేయబడిన ప్రజానీకం - శ్రామికులు, రైతులు, గోధుమ వర్ణపుచర్మం కలవారు, అందరూ చైతన్యం లేనివారట ఇంద్రియాలకు అధీనులుగా జీవితాలు గడుపుతున్నారట వివేచనలేని జనమట కేవలం దేహంగా బ్రతుకుతున్నారట అంటే 'స్త్రీత్వ లక్షణాలని' మనము వేటినైతే సేర్కొంటున్నామో వాటిని అన్నింటిని కలిగి యున్నారట పెత్తనం సాగించే వర్గం, హేతుబద్ధంగా ఆలోచిస్తుందట, చైతన్యంతో తొణికసలాడుతుందట స్వతంత్రంగా ఆలోచించి నిర్ణయాలు చేయగల సత్తా కలిగి యుందట అంటే పురుష లక్షణాలని మనము వేటినైతే పిలుస్తామో వాటి నన్నింటిని పొంది యుంటుందట "

"స్త్రీకి అండము ఉన్నదని, దానికి జీవోత్పత్తి కార్యక్రమంలో ప్రధానపాత్ర ఉన్నదని తెలియని రోజుల్లో అరిస్టాటిల్ స్త్రీలు సంతానోత్పత్తి ప్రక్రియలో చైతన్య రహితమైన పాత్ర నిర్వహిస్తున్నారని, కేవలం పురుష సృజనాత్మక శక్తికి ధారావాహకలుగా ఉన్నారని చెప్పాడు ఆ భావాన్ని నిన్న మొన్నటి వరకు ఆమోదించారు ''

రోమన్ కాథలిక్ చర్చిని గురించి, ఇంకా తన స్నేహితులు కొంత మందిని గురించి ఆమె ప్రసంగిస్తూ ఇలా చెప్పింది,

"పురుష వాసన కల పదాలను మార్చి మనం ఎంతో మేలు చేకూర్చాము 'రాణులకు రాణి, స్త్రీలలో ఉన్నత స్త్రీ' అని పాటలు

పాడితే ఎలా ఉంటుందో ఊహించండి పురుషాధిపత్యాన్ని సూచించే పాత పదాలతో కూడినది ఎంత మధ్యయుగపు భాషయో ప్రజలు ఒక్క సారిగా గ్రహించారు ”

అదే వారంలో బోస్టన్ కాలేజీలో మతశాస్త్ర ఆచార్యులుగా ఉన్న డా॥ మేరీ డేలీ 1973 నోబెల్ మహా సభలో పాల్గొని ఆమె ప్రసంగించింది స్త్రీ విమోచన విషయంలో క్రైస్తవ రూపం సామాన్యంగా భావించేది కాదని వాదించింది

“క్రైస్తవంలో స్త్రీల స్థితిని, కెట్టజాతిలోని స్త్రీల స్థితిని పోల్చి తరచి చూడండి క్రైస్తవం పితృసామ్యమతం పితృస్వామ్యాన్ని నిలబెట్ట టానికి కృషి చేసింది పురుష దేవుడు, పురుష ఏసులో దైవంయొక్క అవతారం, దుష్టత్వానికి ప్రతిరూపంగా స్త్రీని చిత్రించడం, పురుషాధి పత్యాన్ని పొగిడే మత ప్రామాణిక గ్రంథాలు, స్త్రీ యొక్క అనుభవాన్ని తృణీకరించటం, వీటిద్వారా క్రైస్తవంలో స్త్రీ యొక్క స్థానాన్ని దిగజార్చారు స్త్రీ పురుష వివక్ష సక్రమమని వాదించే సమాజం అలాంటి మతాన్ని సృజించింది ఆ మతం అలాంటి సమాజాన్ని తిరిగి సృజిస్తున్నది ”

వీరిరువురు హార్వర్డు మతధర్మ కళాశాలలో అధ్యాపకులు కాబోతున్న వారు వీరు ఇంత స్పష్టంగా, నిర్ద్వంద్వంగా కుండ బ్రద్దలుకొట్టినట్లు ఈ విషయాలను చెప్పడం ముదావహం తమాషా ఏ మంటే ఈ వాస్త వాలను ఇంత సునిశిత పరిశీలనను రోమన్ కాథలిక్ స్త్రీ చేయడం “స్త్రీలను మానవవ్యక్తుల స్థానాన్నుండి దిగజార్చిన ఘనత క్రైస్తవ మతానిది ’ అని డా॥ డేలీ చెప్పారు కాని ఆ మత ధర్మశాస్త్రంలోనే తను కనుగొన్న వ్యాధికి విరుగుడు ఉందని ఆమె విశ్వసించటం విడ్డూరం క్రైస్తవ మతసార లైంగిక విభజనా సిద్ధాంతానికి వ్యతిరేకం, జీవచైతన్య స్రవంతికి వ్యతిరేకం, స్త్రీలపట్ల శత్రుత్వం కలది దానిని మార్చాలంటే ఆ దృక్పథాన్ని పాంత్రోలాలి పురుషులకన్నా స్త్రీలు ఈ విషయంలో శ్రద్ధవహించాలని మాడలీన్ ఓ హెయిర్ (U S A) అభిప్రాయం వెలిబుచ్చింది [1]

క్రైస్తవం స్త్రీలకు ఏమి ఒనగూర్చించి? అనేప్రశ్న వేసుకొని 'పురుషుడికి స్త్రీని బానిసను చేసింది' అని సమాధానం చెప్పుకున్నాడు అగస్టు బెబేల్ [2]

స్త్రీకి ఆత్మ ఉన్నదా లేదా అని విచారణ చేసేదాకా వెళ్ళారు క్రైస్తవ మతగురువులు చివరకు మతసంబంధమైన 1895 మెథాడిస్టు మహాసభలో స్త్రీలను పాల్గొననివ్వలేదు [3]

'స్త్రీత్వం కొనసాగించబడిన శైశవం' అనేదాకా ఆగస్టు కామ్టీ వెళ్ళాడు [4]

"నేను పెళ్ళి చేసుకోదలిస్తే రాతిలోనుంచి విధేయుత కల స్త్రీని సృష్టిస్తాను ఎందుకంటే స్త్రీలలో విధేయత ఉంటుందనే ఆశ నాకులేదు" అని ప్రొటెస్టెండు మతశాఖక స్థాపకుడయిన లూథర్ అన్నాడు [5]

"ప్రపంచంలో నైతికాభివృద్ధికి క్రైస్తవమతం, క్రైస్తవ చర్చి ప్రధాన శత్రువులు" అని సుప్రసిద్ధ తత్వవేత్త బెర్ట్రాండ్ రసెల్ అభిప్రాయ ప్రకటన చేశారు [6]

"ప్రపంచంలోని బాధలన్నీ భార్యలు, తల్లులు, కుమార్తెలు భరించారు "[7]

"తమ హక్కుల పత్రంగా స్త్రీ బైబిలును పరిగణించినంత కాలం ఆమె పురుషునికి బానిసగా ఉంటుంది బైబిలును స్త్రీ రాయలేదు. దాంట్లో ఆమెను అవమానించడం, సిగ్గుపరచటం తప్ప మరేమీలేదు ఆమె పురుషుని ఆస్తిగా పరిగణింపబడింది" అని సుప్రసిద్ధ స్వేచ్ఛా భావుకుడు రాబర్ట్ ఇంగర్ సాల్ (అమెరికా) చెప్పాడు [8]

"క్రీ శ మొదటి శతాబ్దంలో క్రైస్తవ సాహిత్యంలో స్త్రీ పట్ల చూపినంత నీచభావన మరే ప్రపంచ సాహిత్యంలోనూ కన్పడదు తొలి శతాబ్దాల్లో బీజాలు వేసి పెంచిన స్త్రీలపట్ల చులకన భావం ఇంత అభివృది

జరిగినా క్రైస్తవుల మనస్సులలోనుండి తొలగిపోలేదు ''[9] అని ఛాప్‌మాన్ కోహెన్ వ్రాశాడు

"హిట్లర్ కాలంవరకు లూథరన్ చర్చిలు సామాజిక న్యాయంకోసం పోరాడలేదు చర్చి పూజావిధానంలో హిట్లర్ జోక్యం కలుగజేసుకున్నపుడే లూథరన్ చర్చిలు ఎదురు తిరిగాయి "[10] అని హెక్టర్ హాటన్ అభిప్రాయం వెలిబుచ్చాడు

'రోమను సామ్రాజ్యంలో తాము అనుభవించిన ఆస్తిహక్కును తిరిగి పొందడానికి స్త్రీలకు 2 వేల సంవత్సరాలు పట్టింది క్రైస్తవ శాసనాల వల్లనే ఆమె ఆస్తిహక్కును పోగొట్టుకున్నది ''[11] అని వాగ్వాద నిపుణత గల ప్రఖ్యాత మార్గరెట్ నైట్ అన్నారు

"యూదులు, క్రైస్తవులు ఇలా ప్రశ్నించుకోవలసి యున్నది 20 వ శతాబ్దపు చివరిలో జీవిస్తున్న మనకు బైబిలు (సెక్స్ విషయమై) చెప్పే విషయాలు ప్రాముఖ్యత కలిగి ఉన్నాయా? వాటికి ఈనాడు అర్థం ఉన్నదా? 2, 3 వేల యేండ్లనాడు జీవించిన యూదాజాతి వారికి, క్రైస్తవులకు ఈనాడు మానవ దేహంపై పరిశోధనలు చేస్తున్నవారికన్న ఎక్కువ తెలుసునని భావించడానికి ఏది నన్ను ప్రోద్బలం చేస్తున్నది?" అని బైబిలులోని సెక్స్‌పై పరిశోధన చేసిన గేరాల్డ్ లారుఎ అంటున్నారు [12]

"బైబిలు అనేక స్వభావాలు, లక్షణాలు కలిగి ఉంది అనేకులు దానిని వ్రాశారు కొంతమంది పేర్లు మనకు తెలిశాయి. మరికొంతమంది పేర్లు తెలియవు దానిలో కవిత్వం, చరిత్ర, పుక్కిటిపురాణాలు, అభూత కల్పనలు, తత్వము, నీతి, భవిష ద్దర్శనం, సామెతలు, మూఢవిశ్వాసాలు అన్నీ ఉన్నాయి మంచీ, చెడూ, సుందరమూ, అసహ్యకరమూ, బర్బరత్వమూ, మార్దవమూ, అన్నీ అద్భుతంగా దాని పుటలలో కలగా పులగం అయినాయి అది చాల పెద్దపుస్తకం అందుకని దానిని విమర్శించకుండా చదువుతారు దానికి విషయదర్పణం లేదు అందుకే

ఈ పుస్తకాన్ని తయారుచేసాము ఇది స్వేచ్ఛాభావులకే కాక సత్యాన్వేషణాసక్తి కల క్రైస్తవులకు కూడా ఉపకరిస్తుంది" అని బైబిల్ హాండ్ బుక్ 1900 ఎడిషన్' కు ఉపోద్ఘాతంలో జి డబ్ల్యూ ఫూట్ వ్రాశాడు [13]

ఈ పుస్తకం 1885 లో వ్రాయబడినది దీనిలో బైబిలులోని వ్యాఘాతాలు, అసబద్ధాలు, ఘోర అన్యాయాలు, ఫలించని జోస్యాలు, అవినీతి వాక్యాలు, అసభ్య ప్రకటనలు, అశ్లీల పదాలు అన్నీ వర్గీకరణ చేసి పేర్కొనబడ్డాయి ఈ పుస్తకం చదివితే క్రైస్తవంలో స్త్రీలస్థానం ఎంత ఘోరమో తెలుస్తుంది

'నేను ఎందుకు క్రైస్తవుడిని కాదు' అని బెర్ట్రాండ్ రసెల్ 1927 లో ఇచ్చిన ఉపన్యాసంలో ఇలా అన్నాడు "ఏసు యొక్క నైతిక శీలంలో ఒకలోపం ఉన్నది ఆయనకు నరకంలో నమ్మకమున్నది శాశ్వత శిక్షగా నరకానికి పోతారని శాపాలు పెట్టేవాడు తన బోధనలను వినని వారిని ఎంతో ద్వేషంతో కోపంతో నిందించిన సంఘటనలు ఉన్నాయి సోక్రటీసు తన వాదనను అంగీకరించని వారిని ఎంతో మర్యాదగా చూచేవాడు సువార్తలలో "ఓ సర్పాల్లారా!" అనే సంబోధన కన్పడుతుంది పరిశుద్ధాత్మకు వ్యతిరేకంగా ఎవరు ప్రసంగిస్తే వారు ఈ లోకంలో గాని పరలోకంలో గాని క్షమించబడరు అనే వాక్యం ప్రపంచంలో ఎంతో దుఃఖాన్ని, బాధను సృష్టించింది "[14]

ఆయన ఇంకా ఇలా అన్నారు

"క్రైస్తవమతాన్ని ప్రజలు పూర్తిగా నమ్మి ఆచరించిన రోజుల్లో, విశ్వాసయుగాలుగా అభివర్ణించబడిన కాలంలో సంశయాత్ములను క్రూర హింసల పాల్జేయడం జరిగింది, అనేకమంది స్త్రీలను మంత్రకత్తెలని పేరు పెట్టి తగలేశారు, అనేక వర్గాల ప్రజలపై అన్నిరకాల క్రూరత్వ హింస ప్రదర్శింపబడినాయి "[15] (వక్కాణింపు రచయితది)

"మీ చుట్టూ ప్రపంచాన్ని ఒకసారి కలయచూడండి మానవత్వ ఉద్వేగంలో మెరుగుదలను, శిక్షాస్మృతిలో అభివృద్ధిని, యుద్ధప్రమాదాన్ని తగ్గించే ప్రయత్నాన్ని, రంగుజాతులను సరిగా చూడటాన్ని, బానిసత్వ నిర్మూలనను, నైతిక ప్రగతిని వీటన్నింటిలో ఏ మాత్రం కృషి, ఏ చిన్న అడుగు వేసినా సంఘటితమైన మతాలు వ్యతిరేకిస్తూ వచ్చాయి, క్రైస్తవ మతమూ, దాని సంఘటిత చర్చిలు ప్రపంచంలో నైతికాభివృద్ధికి ప్రధాన శత్రువులని నేను ఆలోచనా పూర్వకంగా ప్రకటిస్తున్నాను "[16]

ఇది ఆషామాషీగా చెప్పినమాట కాదు ఒక పండితుడు, ఒక మేధావి, ఒక తత్వవేత్త, మానవాభ్యుదయంకోసం అహరహాలు శ్రమించిన మహావ్యక్తి, మారణాయుధాల వ్యాప్తిని అరికట్టే ప్రయత్నంలో 85 వ ఏట కారాగారానికి వెళ్ళటానికి సాహసించిన మనీష మానవవాది రసెల్ పలికిన వాక్యాలు

క్రైస్తవ మతాన్ని పొగుడుతూ తన గ్రంథంలో వ్రాసిన కెన్నెత్ బార్నెస్ ఇలా అంగీకరించక తప్పలేదు "క్రైస్తవం సెక్సును అశ్లీలం నుండి నైతిక పతనం నుండి రక్షించింది కాని ఒక విషయం ఇప్పుడే అంగీకరించక తప్పదు దేనిని గురించి క్రైస్తవ చర్చి వ్యాకులపడి పోరాడిందో దానిని గురించి చర్చి భయపడసాగింది చర్చి సభ్యులు సెక్సులో ఉన్న మౌలిక తత్వాన్ని అనుమానంతో చూచారు దానిని చూచి భయోత్పాతం చెందారు అందువల్ల సెక్సుకు వారు సక్రమ స్థానం ఇవ్వలేకపోయారు సరిగా సెక్సును వాడుకోలేకపోయారు "[17] సెక్సును చూచి భయపడే వ్యక్తులు, భయపడే మతం స్త్రీని అసహ్యించు కొని, ద్వేషించక తప్పదు కదా!

ఇటీవల మరోవాదం తలెత్తుతున్నది క్రైస్తవ మతంలో జరిగిన క్రూరహింసలూ, అన్యాయాలు నిసలైన క్రైస్తవులు అసహ్యించుకునేవి అసలైన క్రైస్తవం వేరే ఉంది వారు ఇలా అంటారు - "కొన్ని శాఖలలో, కొన్ని దశలలో క్రైస్తవ చర్చియొక్క చర్యలు క్రైస్తవ

మతానికి (సిసలైన క్రైస్తవానికి) తగినట్లుగా లేవనేది సంపూర్ణ సత్యం క్రైస్తవచర్చిలో సభ్యులముగా చిత్రించుకునే మాబోటివారము చాలమందికి వాటి విషయం తెలుసును, వాటిని తీవ్రంగా విమర్శిస్తున్నాం

తమ భయాన్ని, క్రౌర్యాన్ని, నైచ్యాన్ని పోగొట్టుకోలేక, వాటికి నివారణోపాయాలను కనుగొనలేక, మానసిక రుగ్మతతో బాధపడి దానిని వైపరీత్యంగా చేసుకొని, ద్వేషాన్ని, ఇతరులను హ్యాసించే మనస్తత్వాన్ని ప్రదర్శించి ఇతరులకు బాధ, వ్యధ కలిగించిన వారి చర్యలవల్ల మతం తీవ్రంగా దెబ్బతిన్నది వారు క్రైస్తవాన్ని తల్లకిందులు చేశారు నేను 'ఇన్‌క్విజిషన్' ను (మతశాసనాలను సందేహించిన వారిని శిక్షించుట) గురించి, కాథలిక్, ప్రొటెస్టెంటు, కాల్వినిస్ట్ ఘోర దుర్మార్గాలను గురించి మాత్రమే మాట్లాడటం లేదు సుసంపన్న జీవితాన్ని తిరస్కరించే ప్యూరిటన్ నీతి బోధకులను గురించి కూడా ఆలోచిస్తున్నాను "[18]

ఇలా క్రైస్తవ మతావలంబులమని బాహాటంగా చెప్పుకునే వారే క్రైస్తవ చర్చి చేసిన చర్యలకు సిగ్గుపడుతున్నారు కాని అసలు ప్రశ్న యేమంటే సెక్సును అసహ్యించుకున్నవారు ('మతాన్ని అపభ్రంశం చేసిన వారు') ఏ మౌలిక సూత్రం నుండి వారి సిద్ధాంతాలను వెలికి తీశారో ఆ మౌలిక సూత్రాన్ని అంటే స్త్రీ పురుషుల అసమానతను ఈనయా క్రైస్తవులు (పరిశుద్ధ క్రైస్తవులు) కాదనడంలేదు ఇక్కడే ఉంది అసలు పరీక్ష

"బానిసత్వము నుండి విమోచన, స్త్రీ స్వేచ్ఛ, ఫ్యాక్టరీలో కార్మికుల స్థితిగతుల మెరుగుదల వీటికోసం గత శతాబ్దిలో ప్రజలు పోరాటాలు సాగించారు వాటికి క్రైస్తవ చర్చి ఏ మాత్రము సాయపడలేదు "[19] అనే అభిప్రాయాన్ని మార్గరెటు నైటు వెలిబుచ్చింది

ఆమెయే ఇలాకూడ అంది

"ఏసు బ్రహ్మచారి లైంగిక ప్రేమ దేవునికి అయిష్టమని ఆయన భావించాడు పౌలులో ఈ వైఖరి మరింత తీవ్రరూపం తాల్చింది

ఈ వైఖరివల్ల క్రైస్తవంలో మానసిక వైపరీత్యాన్ని, తనను కష్టపెట్టుకునే స్వభావాన్ని ప్రవేశపెట్టింది "[20]

వాస్తవాలు ఇలా ఉన్నా బిషప్ పుష్పనాథంగారు తమ పుస్తకం 'అవతారమూర్తి' లో ఇలా వ్రాస్తున్నారు "ఓసారి ఈ గ్రంథరాజాన్ని విప్పి చదివినవారు విడువలేరు"[21] నిజమే! దాంట్లో స్త్రీకి జరిగిన అన్యాయాన్ని ఒకసారి గమనిస్తే ఇంకెన్ని ఘోరాలు జరిగాయో తెలిసికోవటానికి చదవాలి కదా!

"ఏ కుటుంబమైతే ఈ గ్రంథం నియమాలను అనుసరించునో ఆ కుటుంబం అన్నివిధాల అభివృద్ధి పొందుతుంది "[22] అవును పాత నిబంధనను అనుసరిస్తే నేరస్తుడవుతాడని క్రొత్త నిబంధన నియమాలను పాటిస్తే మానసిక వైపరీత్యాలకు లోనవుతాడని బెర్ట్రాండ్ రసెల్ చెప్పిన మాట గుర్తుకు వస్తుంది

ఇంత పట్టుదలగా విషయాన్ని అధ్యయనం చేసిన తరువాత కాస్త హాస్య సన్నివేశాలు కూడాలి లేకపోతే జీవితం దుర్భరమవుతుంది విన్నారా లేక చదివారా? "ఛార్లెస్ డార్విన్ తన అత్యదశలో బైబిలును రాజగ్రంథమని పిలిచాడు "[23] "నికిటాక్రుశ్చేవ్ 'ఏసుక్రీస్తు నా రక్షకుడు' అని చెప్పినాడు "[24] మావో తన కుమారుడు చనిపోవుట తన చర్యలకు కరిన శిక్షయని' చెప్పాడు "[25] ఇవన్నీ బిషప్ పుష్పనాథంగారి రాతలు సుమా! ఇలా పచ్చి అబద్ధాలు రాయటం మతస్తులకు అలవాటే ఇది మామూలు పద్ధతియే విశ్వాసులకు ఇది వారి ప్రచార సరళి!

స్త్రీ విమోచన కార్యకర్తలు క్రైస్తమత శాస్త్రంలో ముక్తికోసం అన్వేషించటం వృధా [26] మానవశాస్త్రాన్ని, చరిత్రనూ, మానసిక శాస్త్రాన్ని, సామాజిక శాస్త్రాన్ని, నితిశాస్త్రాన్ని అధ్యయనం చేసి వివేచన పెంచుకొని సత్యాన్వేషణాదృష్టి, తోటిమానవులయెడ సానుభూతి కరుణలు, జ్ఞానమూ వీటిని సంతరించుకొని భావవిప్లవానికి కృషి చేస్తూ స్త్రీలు పురోగమించిననాడే అంటే ఆ ప్రయత్నంలో క్రైస్తవ మతపు మౌలిక భావనయైన పురుషాధిపత్యాన్ని పితృస్వామ్యాన్ని, మహిళలు తిరస్కరించిన నాడే స్త్రీలకు విముక్తి, స్వేచ్ఛ లభిస్తాయి

# 13 వ అధ్యాయం . రిఫరెన్సులు


1 స్త్రీ విమోచన నాస్తికత్వం (వుమెన్ అండ్ ఎథియిజం) మాడలీన్ ఓ హెయిర్ పుటలు 34, 41

2 వుమెన్ ఇన్ ది పాస్ట్, ప్రెజెంట్, అండ్ ఫ్యూచర్' ఆగస్టు బెబెల్

3 క్రైస్తవం స్త్రీలు' ఛాప్మన్ కోహెన్

4 స్టేటస్ ఆఫ్ ఉమెన్' (వాట్ హ్యూమనిజం ఈజ్ ఎబౌట్ కిట్ మౌఎట

5 ,,

6 ,,

7 పుట 107 కొటేషన్సు ఫం రాబర్ట్ ఇంగర్‌సాల్ సంకలనం రోజర్ శ్రీలీ

8 పుట 108 ,,

9 పుట 11 క్రిష్టియానిటీ అండ్ ఎథిక్స్ చాప్మన్ కోహెన్

10 'చరిత్రలో క్రైస్తవం' ('కాంట్రవర్సీ' హెక్టర్ హాటన్)

11 'పొజిషన్ ఆఫ్ వుమెన్' (ఆనెస్టు టుమాన్ మార్గరెట్ నైట్)

12 పుట 12 'సెక్స్ అండ్ బైబిలు' గెరాల్డ్ లారూవి (అమెరికా)

13 పుట V ఉపోద్ఘాతం 'బైబిలు హాండ్ బుక్' సంకలనం జి డబ్ల్యూ ఫూట్ (1961)

14 వై ఐయామ్ నాట్ ఎ క్రిష్టియన్ బెర్ట్రాండ రసెల్ (అన్ విన్ బుక్స్ 1967) పుట 22

15 పుట 24 ,,

16 పుట 24, 25 ,,

17 పుటలు 102, 103 'హి అండ్ షి' కెన్నెత్ సి బార్నెస్
(పెన్‌గ్విన్ పుస్తకం 1963)

18 పుట 194 ,,

19 పుట 7 'క్రిస్టియానిటీ ది డెబిట్ అకౌంటు'
మార్గరెట్ నైట్

20 పుటలు 6, 7 ,,

21 పుట 353 'అవతారమూర్తి బిషప్'
పుష్పనాథం

22 పుట 353 ,,

23 పుట 353 ,,

24 పుట 354 ,,

25 పుట 354 ,,

26 'వుమెన్ అండ్ ఎథియిజం' పుట ८1

# పరిశీలించిన గ్రంథాలు


1 A Bill of sexual Rights & Responsibilities
2 Sex Laws in England
3 Humanism & Women Kit Mouat
4 Bringing up Children in a Humantist Home Lady Fleming
5 Status of women Chapter in What Humanism is about Kit Mouat
6 Humanist frame Love in a Humanist frame by Morton M. Hunt
7 Pioneers of Social Change by E Royston pike
8 The Humanist Revolution Hector Hawton
9 Mao s Sayings
10 The Invisible woman 14/7/80 on the eve of UN Conference
11 Bible Old Testament
12 Bible New Testament
13 Women and Christianity Chopman CoLen
14 Women & Atheism The Ultimate Liberation Madalyn Murray O Hair
15 Christianity & Debit Account Margaret Knigh
16 Sex and Bible — Gerald Larue (1983)
17 Avataramurty — Bishop Pushpanadham
18 The Christian Family Adult Bible Studies (1976) Christian Education Department of the Evangelical Fellowship of India
19 Ingersoll Immortal Infidel Edited By Roger E Greely (1977)
20 Christianity and Ethics Chapman Cohen

21 How the Bible puts women in her place by Marril Holste (American Athaist Vol 25 No 2 Feb 1983) P O Box 2117 Austin Texas (USA)

22 Sex Love & Marriage

23 The Position of women - Chapter XVI Honast to man by Margaret Knight

24 He and She — Kenneth C Barness

25 Christianity in History — in Hector Hawton Controversey

26 Humanism & S x — Chapter 9 in The Humanist Revolution by Hector Hawton

27 Women in Past Present and Futu e August Bebel

28 The new wedding Khoren Arisian

29 Why I am not a Christian Bertrend Russel (Indian Secular Society)

30 Christ and Chrishna Edamaruku (Indian Atheist Publishers)

31 Rome or Reason R G Ingersoll

32 The Bible Hand book Edited by G W Foote & W P Ball (The Pioneer press) London

33 Indi n Divorce Act 1869

34 Indien Christian Marriage Act

35 The Married Women s Property Act


A C No 7273
508 044

# రచయిత్రి ఇతర రచనలు

| | | |
|---|---|---|
| ప్రేమ + సెక్స్ = నీతి | నవల | 17–00 |
| చీకటి వెలుగులు | | 10–00 |
| ఈ దేశం నాదేనా ? | | 5–00 |
| కాంతి కిరణాలు | ,, | 12–00 |
| వెలిగిన జ్యోతి | | 12–00 |
| సామ్రాజ్ఞి రుద్రమదేవి | ,, | 10–00 |
| ఇస్లాం స్త్రీలు | విమర్శనాత్మక గ్రంథం | 15-00 |
| క్రైస్తవం స్త్రీలు | ,, | 15–00 |
| హైందవం , స్త్రీలు | ,, | 15–00 |
| ఆం ప్ర లో మహిళోద్యమం మహిళాసంఘాలు (1860-1983) | ,, | 25-00 |
| భారతనారీ ఆదర్శం | అనువాద గ్రంథం | 10 00 |
| వివాహం నేడు–రేపు | సంకలన గ్రంథం | 20–00 |
| The Status of Indian Women | | 40–00 |
| మాతృత్వానికి మరోముడి | కథాసాహిత్యం | 20–00 |
| Women Tradition & Culture | ఇంగ్లీషు గ్రంథం | 70-00 |
| Saga of Women's Struggle | , | 10–00 |
| Women's Movement & Women's Organizations in A P (1860 to 1983) | , | 80–00 |
| ఆ ధనిక స్త్రీ | వ్యాస సంకలనం | 15–00 |
| బంగారు సంకెళ్ళు | ,, | 10 00 |
| ఓ మహిళా ! ముందుకు సాగిపో | ,, | 7-00 |
| మహిళాభ్యుదయం | ,, | 15–00 |
| మహిళా దశాబ్దం | ,, | 7–50 |
| భావవాహిని | , | 5–50 |
| మారుతున్న సమాజం ! మహిళలు | ,, | 7–50 |
| స్త్రీ విమోచన | ,, | 7–50 |
| ఏది అశ్లీలం ? | అచ్చులో | 7–00 |
| వ్యభిచారం ఎవరి నేరం ? | ,, | 8–00 |
| విముక్తి ఉద్యమాలు మహనీయులు | ,, | 5–00 |
| మనం దేనికి బానిసలం | ,, | 5–00 |
| తల్లే పిల్లను చంపితే ? | ,, | 5–00 |

## రచయిత్రి రచనలపై అభిప్రాయాలు

**ప్రేమ + సెక్స్ = నీతి :** ప్రేమలేని సెక్స్‌కు పూర్ణత్వంలేదని రచయిత్రి సిద్ధాంతం. సెక్స్‌పరంగా తృప్తిచెందని స్త్రీకి తృప్తి లేదన్నది సూత్రం.... స్త్రీకి సామాజిక సమస్యలు – గృహసమస్యలు వేరుకావు. స్త్రీ స్థానాన్ని, హోదాను గుర్తించిన అనేక మౌలికమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది ఈనవల

ఆంధ్రప్రభ (దినపత్రిక) 7-10-84

**వెలిగినజ్యోతి :** ఇందులో బలవంతపు పెండ్లి, వరకట్నం, స్త్రీలపై పురుషుల అత్యాచారాలు, వర్ణాంతర వివాహాలు, కన్యల విక్రయం (సానులుగా) దుర్భరసాంసారిక జీవితంలాంటి సమస్యలెన్నియో పాత్రల, సన్నివేశాలద్వారా చిత్రింపబడ్డాయి. ప్రణయమూర్తియైన కాంచన ప్రళయమూర్తియై తిరుగుబాటు చేసిన నవల ఇది. — అలిండియా రేడియో, హైదరాబాద్ 28-3-83

**ఆధునికస్త్రీ :** 'ఫెమినిస్టు' అనే ఒకే ఒక చక్కని ఇంగ్లీషు పదంతో పరిచయంచేస్తూ 'సుబ్బమ్మగారిని పోలిన మహిళలు ఒకలక్షమందివుంటే దేశం ఆధునిక యుగంలోనికి పాదంపెడుతుంది' అన్నారు నార్లవారు శుభాకాంక్షలు వ్రాస్తూ... విజ్ఞాన సంపాదనతో భావ స్వాతంత్ర్యాన్ని సాధించనంతవరకు స్త్రీ విమోచన సాధ్యంకాదు మతం సంప్రదాయం, కట్టుబాట్ల మీద ఆవేశంతో, ఉద్వేగముతో ధ్వజమెత్తుతారు రచయిత్రి ఈ రచనలో...

జగతి (మాసపత్రిక) నవంబరు 1984

**మహిళాదశాబ్దం :** ప్రపంచంలో అభివృద్ధిచెందిన దేశాలలో సైతం స్త్రీలు వ్యక్తిగతంగా, లైంగికంగా, పురుషునికి ఎలాబానిసలై వుంటున్నారో విపులంగా వుంది. అమెరికా, రష్యా, ఫ్రాన్సు, బ్రిటన్ దేశాలలో స్త్రీల ఉద్యమాలగురించి వివరంగా రాసారు సుబ్బమ్మగారు.

వనితా జ్యోతి (మాసపత్రిక) అక్టోబరు 1984

**ఇస్లాం-స్త్రీలు :** 'మతాలన్నింటిలోనూ ఇస్లాం చిట్ట చివరిది. అయినా స్త్రీలను మహాక్రూరంగా, హీనంగా చూసేది ఇస్లాం అని చెప్పటానికి నిరూపణలు చాల వున్నాయి' అనిఅంటూ హిందూ, క్రైస్తవ మతాల సంగతి కూడా ఘాటుగానే చెప్పారు. రచన అంతటిలోనూ ఆవేదనా, దాన్ని మించిన ఆవేశం ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఇస్లాం మత చరిత్ర, స్త్రీల ప్రతిపత్తి, వివాహం, ఆచారవిధులు, విడాకులు, దత్తత, పిల్లల సంరక్షకత్వం, వారసత్వం, విద్య, ఆర్థికస్థాయి మొదలయిన విషయాలు సంగ్రహంగా చర్చించారు....

ఈనాడు – జూన్ 24, 1984